Construction
Design
Development
N.ARIF ALI
CHAIRMAN
RELIABLE INDIA CONSTRUCTIONS AND EARTH MOVERS
RELIABLE
INDIA CONSTRUCTIONS AND EARTH MOVERS
A tradition of superior quality
Home IS THE STARTING PLACE OF LOVE, HOPE & DREAMS
# Water Tank Road, Near Lic Office Kadiri - 515591, Sathyasai District. AP.
Cell : 98854 04140, 80740 10854, 85004 25111
My new home is the home of my happiest dreams

Truth of News
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మహ్మద్ షఫీ అహ్మద్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

శనివారం, 03 ఆగస్టు 2024 | విజయవాడ | సంపుటి 1 | సంచిక 56 | పేజీలు 8+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

## నీట్‌లో విస్తృతస్థాయి లోపాలు జరగలేదు

**లీక్ కేవలం బీహార్, జార్ఖండ్‌లకే పరిమితం**

**పరీక్షను రద్దుచేయాల్సిన అవసరం లేదు**

**మరోమారు కీలక వ్యాఖ్యలు చేసిన సుప్రీం**



న్యూఢిల్లీ,ఆగస్ట్2(సూర్య వాస్తవం): నీట్ యూజీ 2024 పరీక్ష ప్రశ్నపత్నం లీకేజీ వ్యవహారంలో సుప్రీంకోర్టు మరోసారి కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ పరీక్షను రద్దు చేయాల్సిన అవసరం లేదంటూ ఇటీవల కీలక తీర్పునిచ్చిన ధర్మాసనం.. అందుకుగల కారణాలను వివరిస్తూ శుక్రవారం మళ్లీ తీర్పు వెలువరించింది. ఈసందర్భంగా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ లోపాలను ధర్మాసనం ఎత్తిచూపింది. ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా తక్షణమే లోపాలను సరిదిద్దుకోవాలని సూచించింది. నీట్ పేపర్ లీకేజీలో ఎలాంటి వ్యవస్థీకృత ఉల్లంఘనలు చోటుచేసుకోలేదు. పరీక్ష పవిత్రతను దెబ్బతీసేలా విస్తృత స్థాయిలో లీక్ జరగలేదు. ప్రశ్నపత్రం లీకేజీ ఝార్ఖండ్‌లోని హజారీబాగ్, బిహార్‌లోని పట్నా వరకే పరిమితమైంది. దానిపై దర్యాప్తు జరుగుతోంది. అందుకే మేం పరీక్షను రద్దు చేయాలనుకోలేదు. అయితే, నేషనల్

మిగతా 2లో..

## వయనాడ్‌లో కొనసాగుతున్న సహాయక చర్యలు

**మృతుల సంఖ్య 300 దాటినట్లు గుర్తింపు**

**డ్రోన్‌ద్వారా గల్లంతయినవారికోసం గాలింపు**



తిరువనంతపురం,ఆగస్ట్2(సూర్య వాస్తవం): వయనాడ్‌లో కొండచరియలు సృష్టించిన విషాదం ఎన్నో కుటుంబాల్లో తీరనివేదన మిగిల్చింది. మృతుల సంఖ్య 300 దాటినట్లు స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. దాదాపు 300 మంది ఆచూకీ లభ్యం కావాల్సి ఉందని కేరళ ప్రభుత్వం వెల్లడించింది. కూలిపోయిన భవనాలు, శిథిలాల కింద చిక్కుకున్నవారిలో ప్రాణాలతో బయటపడినవారి కోసం సహాయక చర్యలను

మిగతా 2లో..



## సంపద సృష్టి కేంద్రంగా అమరావతి

**8352 చదరపు కిలోమీటర్ల పరిధిలో రాజధాని**

**తగ్గించిన సీఆర్డీయే పరిధిని మళ్లీ పెంచాలని నిర్ణయం**

- గతంలో ముందుకు వచ్చిన సంస్థలతో మళ్లీ చర్చ
- అమరావతిని కనెక్ట్ చేసేలా కృష్ణా నదిపై ఆరు బ్రిడ్జిలు
- ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చేలా పలు సంస్థలకు అవకాశం
- మొత్తం 12 అంశాలపై ప్రధానంగా చర్చ
- సిఆర్‌డిఎ అథార్టీపై చర్చించిన సిఎం చంద్రబాబు

అమరావతి,ఆగస్ట్2(సూర్య వాస్తవం): గత ప్రభుత్వం తగ్గించిన సీఆర్డీయే పరిధిని మళ్లీ పెంచాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించారు. సంపదసృష్టి కేంద్రంగా అమరావతి ప్రాంతాన్ని మార్చే వారికి భూ కేటాయింపులు జరపాలని సీఎం సూచించారు. గతంలో జరిపిన భూ కేటాయింపులపై పునఃసమీక్ష చేసి.. ఆసక్తి చూపే, పెట్టుబడులు పెట్టగలిగే సంస్థలకే అవకాశం ఇవ్వాలన్నారు. ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చేందుకు ఎలాంటి సంస్థలను ఆహ్వానించాలి, ఎవరికి భూములు కేటాయించాలనే అంశంపై చర్చించారు. సంస్థలు తమ కార్యాలయాల ఏర్పాటుకు గడువు రెండేళ్లు పొడిగిస్తూ సమావేశంలో నిర్ణయించారు. సచివాలయంలో సీఆర్డీయే అథారిటీ 36వ సమావేశం జరిగింది. గతంలో 130 సంస్థలకు

మిగతా 2లో..

### పథకాలతో అత్యుత్తమ ఫలితాలు రావాలి

**మహిళా, శిశు సంక్షేమ పథకాలపై సమీక్ష**

**మరింత పకడ్బందీగా అమలుకు సిఎం బాబు ఆదేశం**

అమరావతి,ఆగస్ట్2(సూర్య వాస్తవం): పథకాలు అందించడమే కాదు.. వాటి ద్వారా అత్యుత్తమ ఫలితాలు సాధించే విధంగా ప్రణాళికతో పనిచేయాలని మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. సచివాలయంలో

మిగతా 2లో..

### ఎక్సైజ్ శాఖ కొత్తపాలసీ రూపకల్పన

**ఆరు రాష్ట్రాల్లో నాలుగు బృందాలతో అధ్యయనం**

**అధికారులతో సమీక్షచేసిన సిఎం చంద్రబాబు**

అమరావతి,ఆగస్ట్2(సూర్య వాస్తవం): ఎక్సైజ్ శాఖ కొత్త పాలసీ రూపకల్పనపై ప్రభుత్వం కసరత్తు చేపట్టింది. పాలసీ రూపకల్పనకు వివిధ రాష్ట్రాల్లో అధ్యయనం చేయాలని నిర్ణయించింది. ఆరు రాష్ట్రాల్లో అధ్యయనం కోసం నాలుగు టీంల ఏర్పాటు చేయగా... ఒక్కో టీంలో ముగ్గురు చొప్పన అధికారులు ఉండనున్నారు. ఈ మేరకు సిఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష చేపట్టారు. మంత్రి కొల్లు రవీంద్ర పలువురు అధికారులు సమీక్షలో పాల్గొన్నారు. రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, కర్ణాటక–తెలంగాణ,

మిగతా 2లో..

### తల్లులకోసం ప్రయోగాత్మక బేబీబెర్తులు

**ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు**

**రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్ రాజ్యసభలో వెల్లడి**

న్యూఢిల్లీ,ఆగస్ట్2(సూర్య వాస్తవం): ప్రయాణికులకు సురక్షిత, సౌకర్యవంత ప్రయాణం అందించేందుకు రైల్వేశాఖ ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతోందని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. తల్లుల ప్రయాణాన్ని సౌకర్యవంతంగా మార్చేందుకు పిల్లల కోసం బేబీ బెర్తులను ప్రయోగాత్మకంగా అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ విషయాన్ని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ రాజ్యసభలో వెల్లడించారు. ట్రైన్

మిగతా 2లో..

### స్టాక్ మార్కెట్ల బేర్..

**భారీగా నష్టపోయిన సూచీలు**

**సెన్సెక్స్ 900 పాయింట్లు నష్టం**

ముంబయి,ఆగస్ట్2(సూర్య వాస్తవం): దేశీయ స్టాక్ మార్కెట్ సూచీల వరుస లాభాలకు బ్రేక్ పడింది. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలతో సూచీలు శుక్రవారం భారీగా నష్టపోయాయి. సెన్సెక్స్ దాదాపు 900 పాయింట్లు నష్టపోగా.. నష్టాల దాటికి నిఫ్టీ 24,700 స్థాయికి చేరింది. అమెరికాలో వెలువడిన ఫ్యాక్టరీ డేటా ఆ దేశ ఆర్థిక వ్యవస్థ మందగమనాన్ని సూచిస్తుండడం మదుపర్లలో భయానికి కారణమైంది. దీంతో ఆసియా పాటు మన మార్కెట్లూ నష్టపోయాయి. మదుపర్ల సంపద ఒక్క సెషన్‌లోనే దాదాపు రూ.5 లక్షల కోట్లు తుడిచిపెట్టుకుపోయింది. బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.462 లక్షల కోట్ల

మిగతా 2లో..

## అన్నప్రసాదాల్లో నాణ్యతపై ప్రత్యేకదృష్టి

- శ్రీవారి లడ్డూప్రసాదం నాణ్యత పెంచేందుకు చర్యలు
- ఆధార్ అనుసంధానంతో మోసాలకు అడ్డుకట్ట

**తితిదే ఈవో శ్యామలరావు వెల్లడి**

తిరుమల,ఆగస్ట్2(సూర్య వాస్తవం): అన్నప్రసాదాల్లో నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించామని తితిదే ఈవో శ్యామలరావు తెలిపారు. దళారీ వ్యవస్థ నిరోధకానికి ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. తిరుమల అన్నమయ్య భవనంలో నిర్వహించిన డయల్ యువర్ ఈవో కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జులైలో 22.33 లక్షల మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారని తెలిపారు. భక్తుల రద్దీ దృష్ట్యా శ్రీవాణి దర్శన టికెట్లను పరిమితం చేశామన్నారు. శ్రీవాణి దర్శన టికెట్లు రోజుకు వెయ్యి మాత్రమే జారీ చేస్తున్నట్లు చెప్పారు. గతంలో సర్వదర్శన టోకెన్లు నెలకు 1.07 లక్షలు జారీ చేసేవారని పేర్కొన్నారు. జులైలో 1.47 లక్షల సర్వదర్శన టోకెన్లు జారీ చేశామన్నారు. శ్రీవాణి ట్రస్ట్ దర్శన టికెట్ల

మిగతా 3లో..

## ఒక్కరోజులో 97-శాతం పింఛన్ల పంపిణీ

**ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులకు అభినందనలు**

**ఎక్స్ వేదికగా సంతృప్తి వ్యక్తంచేసిన సిఎం చంద్రబాబు**



అమరావతి,ఆగస్ట్2(సూర్య వాస్తవం): ఒక్కరోజులో 97 శాతం పింఛన్ల పంపిణీ సంతృప్తిని ఇచ్చిందని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా తెలిపారు. వృద్ధులు, దివ్యాంగులు, ఇతర లబ్దిదారుల ఆర్థిక భద్రత మా బాధ్యత అని చంద్రబాబు పేర్కొన్నారు. పెరిగిన పింఛను ఆ పేదల జీవితాలకు భరోసా కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగస్వాములు అయిన ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులకు అందరికి మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నామని తెలిపారు. 1వ తేదీనే ఇంటి వద్ద రూ. 2737 కోట్లతో 64 లక్షల మందికి పెంచిన పింఛన్ల పంపిణీ ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఒక్క రోజులో రికార్డు స్థాయిలో 97.54 శాతం పింఛన్లు అందించామన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు అంటే.. ప్రభుత్వంలో భాగమని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రజలకు ఏ మంచి చెయ్యాలన్నా వారే కీలకమన్నారు. అలాంటి వర్గానికి కూడా 1వ తేదీనే జీతాలు

మిగతా 3లో..

### తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడి కేసు..

**వల్లభనేని వంశీ అనుచరుడు యూసఫ్ పఠాన్‌ను అరెస్టు**

**వల్లభనేని వంశీని అరెస్ట్ చేయలేదు: స్పష్టం చేసిన పోలీసులు**

విజయవాడ,ఆగస్ట్2(సూర్య వాస్తవం): కృష్ణా జిల్లా గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ప్రధాన అనుచరుడు యూసఫ్ పఠాన్‌ను పోలీసులు అరెస్టు చేశారు. మరో అనుచరుడు రమేశ్‌ను గత రాత్రి అదుపులోకి తీసుకున్నారు. గన్నవరంలో తెదేపా కార్యాలయంపై దాడి కేసులో వంశీని 71వ ముద్దాయిగా పోలీసులు పేర్కొన్నారు. ఇప్పటికే ఈ కేసులో 18 మందిని అరెస్టు చేశారు.

మిగతా 2లో..

### నంద్యాల జిల్లాలో విషాదం

**మిద్దె ఇల్లు కూలి నలుగురు మృతి**

నంద్యాల,ఆగస్ట్2(సూర్య వాస్తవం): మట్టి మిద్దె కూలి ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి చెందారు. ఈ ఘటన నంద్యాల జిల్లా చాగలమర్రి మండలం చిన్న వంగలిలో చోటు

మిగతా 2లో..

### ప్రపంచ తెలుగు రచయితల 6వ మహాసభలు.. !

**కృష్ణాజిల్లా రచయితల సంఘం సంయుక్త నిర్వహణ..**

**విజయవాడ కాకరపర్తి భావనా రాయణ కళాశాలలో విస్తృత ఏర్పాట్లు**

సూర్యవాస్తవం, విజయవాడ, ప్రతినిధి: ఈ ఏడాది డిసెంబరు 28, 29 శని, ఆదివారాలలో విజయవాడలోని కె.బి.యన్. కళాశాలో ప్రపంచ తెలుగు రచయితల 6వ మహాసభలు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు .. మహా సభల నిర్వహక మండలి తెలిపింది..
ప్రపంచ తెలుగు మహాసభల(1975) స్వర్ణోత్సవాల సందర్భంగా వీటిని నిర్వహిస్తున్నట్లు కార్యవర్గ ప్రముఖులు పేరొన్నారు. ఉభయ రాష్టాలు, మరియు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు భాషా భిమా నులను, సాహితీ ప్రముఖు లందరూ తప్పక పాల్గొనాలని కోరారు. యువకవుల వికాసవేదికగా అవతరించిన మినీ కవితకు ఇది స్వర్ణోత్సవ సందర్భం అని పేరొన్నారు. ఈ మహాసభలలో వివిధ అంశాలపై ప్రసంగాలు, సదస్సులు, కవిస మ్మేళనాలు, ఎంపిక చేసిన 100 మంది యువకవులతో "ఆలపిస్తాం హాయిగా" ప్రత్యేక కవితావైభవ సభ, ఎన్నో ఇతర సాహితీ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.

మిగతా 2లో..



### తూమకుంటలో దారుణం..

- 8 ఏళ్ల చిన్నారిని కొట్టిచంపి.. పూడ్చిన పెదనాన్న
- ఘటన స్థలాన్ని పరిశీలన చేసిన అడిషనల్ ఎస్పి విష్ణు

హిందూపురం ఆగస్టు 2 సూర్య వాస్తవం :

శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం రూరల్ మండలం తూముకుంటలో శుక్రవారం దారుణ సంఘటన చోటు చేసుకుంది. అభం శుభం ఎరుగని అనిత అనే 8 ఏళ్ల చిన్నారిని వరసకు పెదనాన్న కావాల్సిన వ్యక్తి, అతి దారుణంగా కొట్టి, చంపి, పెన్నా నది ఇసుకమేటల్లో పూడ్చిపెట్టిన హృదయ విదాయకర సంఘటన ఆ గ్రామస్తులను కంటతడి పెట్టించింది.

5లో

## తల్లులకోసం ప్రయోగాత్మక

# బేబీబెర్తులు

మొదటిపేజీ తరువాయి..

కోచ్‌లలో బేబీబెర్త్‌లను అమర్చే అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉందా..? అని భాజపా ఎంపీ సమర్ సింగ్ సోలంకీ ప్రశ్నించారు. దానికి మంత్రి స్పందిస్తూ.. 'లఖ్‌నవూ మెయిల్‌లో రెండు బేబీ బెర్త్‌లను ప్రయోగాత్మకంగా తీసుకువచ్చాం. లఖ్‌నవూ మెయిల్‌లోని ఒక కోచ్‌లో రెండు దిగువ బెర్త్‌లకు వాటిని అమర్చాం. దీనిపై వచ్చిన ఫీడ్‌బ్యాక్‌లో ప్రశంసలు అందాయి. అయితే సామాన్లు పెట్టుకునే స్థలం తగ్గిపోవడం, సీట్ల మధ్య దూరం తగ్గడం వంటి సమస్యలు మా దృష్టి వచ్చాయి. ప్యాసింజర్ కోచ్‌లలో ఎప్పటికప్పుడు మార్పులు జరుగుతుంటాయి. అది నిరంతర ప్రక్రియ' అని మంత్రి వెల్లడించారు. బేబీ బెర్తులు.. పిల్లల కోసం ప్రత్యేకంగా రూపొందించిన చిన్నపాటి పడకలు. లోయర్ బెర్త్‌కు అటాచ్ అయి ఉంటాయి. ప్రయాణ సమయంలో తల్లులు ఈ బెర్త్‌పై తమ చిన్నారులను పడుకోబెట్టుకోవచ్చు. సాధారణంగా అయితే.. ఒకే బెర్త్‌పై తల్లీబిడ్డా సర్దుబాటు కావాల్సి ఉంటుంది. దీంతో స్థలం సరిపడక.. ఇబ్బందులు తప్పేవి కావు. ఇప్పుడు బేబీ బెర్త్ సాయంతో పిల్లల్ని తమ పక్కనే సురక్షితంగా పడుకోబెట్టొచ్చు. అవసరం లేనప్పుడు దీన్ని లోయర్ బెర్త్ కిందికి మడతపెట్టొచ్చు. శిశువును సురక్షితంగా ఉంచడానికి పట్టీలూ ఉన్నాయని గతంలో అధికారులు వెల్లడించారు.

# స్టాక్ మార్కెట్ల బేర్..

మొదటిపేజీ తరువాయి..


నుంచి రూ.457 లక్షల కోట్లకు తగ్గింది. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలతో సెన్సెక్స్ ఉదయం 81,158.99 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81,867.55) నష్టాల్లో ప్రారంభమైంది. ఆద్యంతం అదే ఒరవడి కొనసాగింది. ఇంట్రాడేలో వెయ్యి పాయింట్లకు పైగా నష్టంతో 80,868.91 వద్ద కనిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్ చివరికి 885.60 పాయింట్ల నష్టంతో 80,981.60 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 293 పాయింట్ల మేర నష్టపోయి 24,717 పాయింట్ల వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 84.60గా ఉంది. సెన్సెక్స్‌లో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, సన్‌ఫార్మా, కోటక్ మహీంద్రా బ్యాంక్, నెస్లే ఇండియా, ఏషియన్ పెయింట్స్ షేర్లు మినహా మిగిలిన అన్ని షేర్లూ నష్టాల్లో ముగిశాయి. మారుతీ సుజుకీ, టాటా మోటార్స్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, టాటా స్టీల్, ఎల్‌అండ్‌టీ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 79.62 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు తొలిసారి 2,506 డాలర్ల గరిష్ఠాల వద్ద కొనసాగుతోంది.అమెరికా నుంచి నిన్న వెలువడిన ఫ్యాక్టరీ డేటా ప్రపంచ మార్కెట్లలో ఆందోళనకు కారణమైంది. జులై నెలకు గానూ మానుఫ్యాక్చరింగ్ పీఎంఐ 46.8గా నమోదైంది. 50 కంటే దిగువ ఉండటం అంటే తయారీ రంగంలో మందగమనాన్ని సూచిస్తోంది. ఈ క్రమంలో ఆ దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధిపై ఆందోళనల నెలకొనడంతో ప్రపంచమార్కెట్లు నెగిటివ్‌గా స్పందించాయి. పశ్చిమాసియాలో ఇజ్రాయెల్- హమాస్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు కూడా మార్కెట్లపై ప్రభావం చూపాయి. దేశీయ మార్కెట్ సూచీలు ఇప్పటికే గరిష్ఠ స్థాయిలకు చేరుకున్నాయి. ఈ క్రమంలో ఆందోళనకరమైన వార్తలు రావడం కరెక్షన్‌కు గురయ్యాయని విశ్లేషకులు పేర్కొంటున్నారు. నిఫ్టీ మెటల్ , పీఎస్‌యూ బ్యాంక్ అత్యధికంగా 2శాతం పైగా పతనమయ్యాయి. నిఫ్టీ స్మాల్ క్యాప్ 100 , నిఫ్టీ మిడ్ క్యాప్ 100 ఒక్కొక్కటి 1శాతం కంటే ఎక్కువ పడిపోవడంతో అన్ని ప్రధాన రంగాల సూచీలు నష్టాలను చవిచూశాయి. యుఎస్ ఆర్థిక వ్యవస్థపై సందేహాలు లేవనెత్తిన బలహీనమైన తయారీ డేటా కారణంగా యుఎస్ స్టాక్‌లు పతనమయ్యాయి. తద్వారా భారతీయ స్టాక్ మార్కెట్ యుఎస్ మార్కెట్లలో కరెక్షన్‌ను అనుసరించింది.జపాన్‌కు చెందిన నిక్కీ నాలుగేళ్లలో అత్యంత దారుణమైన దిగువకు పడిపోయింది.

## శ్రీశైలం పదిగేట్లు ఎత్తివేత.. సాగర్‌కు నీటి విడుదల

నంద్యాల,ఆగస్ట్2(సూర్య వాస్తవం): శ్రీశైలం ప్రాజెక్టుకు వరద ఉధృతి కొనసాగుతోంది. దీంతో జలాశయం 10 గేట్లను 18 అడుగుల మేర ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. దీంతో నాగార్జునసాగర్‌కు వరదనీరు వచ్చి చేరుతోంది. శ్రీశైలం జలాశయం ఇన్ ఫ్లో : 4,65,261 క్యూసెక్కులు కాగా.. ఔట్ ఫ్లో : 4,91,602 క్యూసెక్కులుగా ఉంది. పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుతం : 883.80 అడుగులకు చేరుకుంది. పూర్తిస్థాయి నీటి నిల్వ : 215.8070 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం : 208.7210 టీఎంసీలకు చేరుకుంది. కుడి, ఎడమ జల విద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతోంది. ఇదిలా ఉండగా.. శ్రీశైలం డ్యాం దిగువన వరదనీటలో వ్యక్తి గల్లంతు అయిన ఘటన కలకలం రేపుతోంది. శ్రీశైలం జలాశయం లింగలగట్టు పెద్ద బ్రిడ్జ్ కింద స్నానానికి దిగి వరద నీటిలో అందరూ చూస్తుండగానే నీటిలో కొట్టుకుపోయి వ్యక్తి గల్లంతు అయ్యాడు. అతను నల్లగొండ జిల్లా వెంకటాపురం గ్రామానికి చెందిన చొప్పరి యాదయ్య (50)గా గుర్తించారు. శ్రీశైలం మల్లికార్జునస్వామి దర్శనార్థం స్నేహితులతో కలిసి యాదయ్య వచ్చాడు. యాదయ్య కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఇదిలావుంటే ధవలేశ్వరం కాటన్ బ్యారేజ్ వద్ద గోదావరి వరద ఉధృతి తగ్గుముఖం పట్టింది. ఒకటో ప్రమాద హెచ్చరికను ఉపసంహరించుకోవడం జరిగింది. గోదావరి నీటిమట్టం11.50.అడుగులకు తగ్గింది. 175 గేట్లను అధికారులు పూర్తిగా ఎత్తివేసి 9.52 లక్షల క్యూసెక్కుల వరద నీటిని దిగువకు విడుదల చేశారు. 14 రోజుల తర్వాత లంక గ్రామాలకు వరద ప్రవాహం తగ్గింది. పునరావాస కేంద్రాల నుంచి వరద బాధితులు ఇళ్లకు చేరుకుంటున్నారు

## సంపద సృష్టి కేంద్రంగా

# అమరావతి



మొదటిపేజీ తరువాయి..

జరిగిన భూ కేటాయింపులు, వాటి ప్రస్తుత పరిస్థితిపై చర్చించారు. గతంలో ల్యాండ్ పొందిన వాళ్లు మళ్లీ ఎన్నిరోజుల్లో నిర్మాణాలు చేపట్టాలనే అంశంపై చర్చించారు. మొత్తం 12 అంశాలపై ప్రధానంగా చర్చ జరిగింది. జరుపుతున్నామని అధికారులు సీఎంకి వివరించారు. ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణం, నాలుగు లేన్లుగా కరకట్ట నిర్మాణంపై ముందుకు వెళ్లాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. సీఆర్డీయే కోసం 32 కన్సల్టెంట్లను తీసుకోవాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో మండిపడ్డారు. ఈ విషయంలో తిరిగి సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధులతో సంప్రదింపులు జరపాలని నిర్ణయించామన్నారు. క్యాపిటల్ సిటీ ఎంత వరకు ఉంటే అంత వరకు కరకట్ట రోడ్డు నిర్మాణం ఉంటుందన్నారు. అమరావతిలోని ఈ-5,



దేశంలో టాప్ 10 కాలేజీలు, స్కూల్స్, ఆసుపత్రులు అమరావతిలో ఏర్పాటు కావాలన్నారు. 2015లో తెచ్చిన జీవో నెంబర్ 207 ప్రకారం 8352 చదరపు కిలోమీటర్ల పరిధిలో రాజధాని ఉంటుందని సీఎం వివరించారు. గతంలో గుర్తించిన విస్తీర్ణమే సీఆర్డీయే పరిధి అని సీఎం స్పష్టం చేశారు. మంగళగిరి మున్సిపాలిటీలో కలిపిన గ్రామాలను మళ్లీ వెనక్కి తేవాలని అధికారులకు సూచించారు. కుట్రపూరితంగా తెచ్చిన ఆర్ -5 జోన్ పైనా సమావేశంలో చర్చించారు. గత ప్రభుత్వం చట్టవ్యతిరేకంగా తీసుకున్న నిర్ణయాలపై లోతైన సమీక్ష పురపాలకశాఖ మంత్రి నారాయణ, సీఆర్డీయే కమిషనర్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ..హ్యాపీ నెస్ట్ ప్రాజెక్టును తిరిగి ప్రారంభించాలని నిర్ణయించామన్నారు. సీఆర్డీయేలో కొత్తగా 778 మంది ఉద్యోగులను నియమించుకుంటామన్నారు. సీఆర్డీయే కోసం 32 మంది కన్సల్టెంట్లను తీసుకోవడానికి అథారిటీ నిర్ణయించిందన్నారు. సీడ్ క్యాపిటల్ నిర్మాణం విషయంలో సింగపూర్ ప్రభుత్వంతో ఉన్న ఒప్పందాన్ని గత ప్రభుత్వం రద్దు చేసిందని 11, 13, 15 రోడ్లను ఎన్‌హెచ్‌కు కలిపేలా చర్యలు తీసుకుంటామన్నారు. అమరావతికి ఈఆర్ఆర్, ఓఆర్ఆర్‌లు ఉంటాయన్నారు. అమరావతిని కనెక్ట్ చేసేలా కృష్ణా నదిపై ఆరు బ్రిడ్జిలు వచ్చేలా చర్యలు చేపట్టామన్నారు. ఐకానిక్ బ్రిడ్జిల నిర్మాణమే చేపట్టనున్నట్లు తెలిపారు. ఆర్-5 జోన్ అంశం ప్రస్తుతం కోర్టులో ఉందన్నారు. న్యాయ పరిశీలన అనంతరం దానిపై తదుపరి కార్యాచరణ చేపడతామన్నారు. స్టార్టప్ ఏరియాపై సింగపూర్ ప్రభుత్వాన్ని తిరిగి సంప్రదించాలని అథారిటీ సమావేశంలో నిర్ణయించామని తెలిపారు. ఈ సమావేశంలో మొత్తం 12 అంశాలపై చర్చించారు. గతంలో 130 సంస్థలకు జరిగిన భూ కేటాయింపులు, ప్రస్తుత పరిస్థితిపై ముఖ్యమంత్రి మాట్లాడారు. గతంలో భూమి పొందిన వారు, మళ్లీ నిర్మాణాలు చేపట్టే అంశంపై సీఎం చర్చించారు.

ఏపీ ఎడ్యుకేషన్ హబ్‌గా కావడానికి ఎలాంటి సంస్థలను ఆహ్వానించాలి, ఎవరికి భూములు కేటాయించాలనే అంశంపై సమావేశంలో ముఖ్యమంత్రి చర్చించారు.

సంపద సృష్టికి కేంద్రాలుగా అమరావతిని మార్చేవారికి భూ కేటాయింపులు చేసినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. రైతులు ఆరోజు సీఎం మీద నమ్మకంతో ఒక్క లిటిగేషన్ లేకుండా ఇచ్చారు. ఈ రోజు వారికి ఎంత కౌలు ఉందో అదే ఐదేళ్ల పాటు కొనసాగిస్తారు. అమరావతి పెన్షన్లు కూడా ఇదేలా మరో ఐదేళ్లు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. అథారిటీలో గతంలో ఎంత ఉందో అంతే ఉండేలా చర్యలు తీసుకుంటాం. దీని వల్ల పల్నాడు, బాపట్ల అథారిటీలు కూడా ఉంటాయి వాటి ఏరియా తగ్గుతుంది క్యాపిటల్ సిటీ 217 చదరపు కిలోమీటర్లుగా నిర్ణయించాం... వీటిలో 4 గ్రామాలను మంగళగిరి మున్సిపల్ కార్పొరేషన్‌లో కలిపింది. సీఆర్డీఏ కమిషనర్ ర్యాఫ్ట్ ఫౌండేషన్ వద్ద నీటిని తోడేస్తామన్నారు చెన్నై ఐఐటీ బృందం చూశాక అ పని చేయాలని సూచించామని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

### ఎక్సైజ్ శాఖ కొత్తపాలసీ

## రూపకల్పన

మొదటిపేజీ తరువాయి..

తమిళనాడు-కేరళ రాష్ట్రాలకు నాలుగు బృందాలు వెళ్లి అధ్యయనం చేయనున్నారు. ఆయా రాష్ట్రాల్లోని ఎక్సైజ్ పాలసీ, షాపులు, బార్లు, ధరలు, మద్యం కొనుగోళ్లు, నాణ్యత, చెల్లింపుల విధానం, డిజిటల్ పేమెంట్ అంశాలపై బృందాలు అధ్యయనం చేయనున్నాయి. ట్రాక్ అండ్ ట్రేస్, డీ-ఎడిక్షన్ సెంటర్ల నిర్వహణ వంటి అంశాలపైనా అధికారులు దృష్టి సారించనున్నారు. ఆయా రాష్ట్రాల్లోని అత్యుత్తమ విధానాలపై ప్రభుత్వానికి నాలుగు బృందాల అధికారులు నివేదికను సమర్పించ నున్నారు. ఈ నెల 12వ తేదీలోగా నివేదికలు సమర్పించాలని నాలుగు అధ్యయన బృందాలకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. సెప్టెంబర్ నెలాఖరు నాటికి కొత్త ఎక్సైజ్ విధానాన్ని సిద్ధం చేసేలా ఏపీ సర్కార్ ప్రణాళికలు రూపొందిస్తోంది. అక్టోబర్ నెల నుంచి కొత్త ఎక్సైజ్ పాలసీని ఏపీ ప్రభుత్వం అమలులోకి తీసుకువచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. దీంతో ఏపీలో అమలులో ఉన్న మద్యం విధానం మారనుంది. కొత్త పాలసీని తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నహాలు చేస్తుంది. నాటి వైసీపీ ప్రభుత్వం మద్యం కొనుగోలు, విక్రయాల్లో అనేక అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని, జే బ్రాండ్‌తో నాణ్యత లేని మద్యాన్ని సరఫరా చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుకున్నారని కూటమి నేతలు ఆరోపించారు. మద్యం, ఇసుక, నేరాలపై తీవ్రస్థాయిలో ప్రచారం చేసి అధికారంలోకి వచ్చిన కూటమి రాష్ట్రంలో నూతన ఎక్సైజ్ పాలసీని తీసుకురానున్నది. నివేదికలు అందిన తరువాత సెప్టెంబర్ చివరి వారం నాటికి గాని, అక్టోబర్ మొదటి వారం నుంచి గాని నూతన ఎక్సైజ్ పాలసీని అమలులోకి తీసుకురానున్నారు.

## పథకాలతో అత్యుత్తమ ఫలితాలు రావాలి

మొదటిపేజీ తరువాయి..

మహిళా శిశు సంక్షేమ శాఖపై సచివాలయంలో శుక్రవారం సీఎం సమీక్ష చేశారు. మహిళలు, అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల కోసం అమలవుతున్న కార్యక్రమాలపై సమీక్షించారు. అంగన్వాడీ కేంద్రాలు, మహిళా సాధికారత, మాతా శిశు మరణాలు, మిషన్ వాత్సల్య కింద చేపట్టే చైల్డ్ ప్రొటెక్షన్ కార్యక్రమాలపై అధికారులతో సీఎం సమీక్షించారు. గర్భిణులు, బాలింతలకు అమలవుతున్న పథకాలు, పిల్లలకు అందించే పౌష్టికాహార పథకాలపై సమీక్ష చేశారు. 2014లో ప్రవేశపెట్టిన బాలామృతం, అమృత హస్తం, గోరుముద్ద, గిరి గోరుముద్ద, బాల సంజీవని వంటి పథకాల స్థితిగతులను తెలుసుకున్నారు. రాష్ట్రంలో మొత్తం 55,607 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయని?అందులో ప్రధాన అంగన్వాడీ కేంద్రాలు 48770 ఉండగా, మినీ అంగన్వాడీలు 6,837 ఉన్నాయని అధికారులు తెలిపారు. ఇందులో గిరిజన ప్రాంతాల్లో 8,311 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. 2014 నుంచి 2019 తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 12,496 కేంద్రాలను నిర్మించాలనే లక్ష్యంతో పనులు మొదలుపెట్టగా 2019 నాటికి అందులో 6,119 నిర్మాణాలు పూర్తి అయ్యాయిని, మరో 2800 నిర్మాణ దశలో ఉన్నాయని అధికారులు వివరించారు. అయితే గత ఐదు ఏళ్లలో అంగన్వాడీ కేంద్రాల నిర్మాణంపై దఅష్టి పెట్టలేదని అధికారులు తెలిపారు. గత ప్రభుత్వం కొత్తగా 2,048 అంగన్వాడీ కేంద్రాలను మంజూరు చేసి కేవలం 18 కేంద్రాలను మాత్రమే పూర్తి చేసిందని అధికారులు వివరించారు. అంగన్వాడీల అప్ గ్రెడేషన్లో కూడా పురోగతి లేదని వివరించారు.

రాష్ట్రంలో ఇప్పటికీ 14,597 అంగన్వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్లు లేవు అని, 8,455 సెంటర్లలో విద్యుత్తు సదుపాయం లేదని సీఎంకు అధికారులు సమీక్షలో వివరించారు. కేంద్ర నిధులు, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టాలని సీఎం అధికారులకు సూచించారు. రాష్ట్రంలో వీలైనన్ని ఉమెన్ హాస్టళ్లు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. మహిళా శిశు సంక్షేమ శాఖలో మంచి ఫలితాలు సాధించేలా సరికొత్త ఆలోచనలతో కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఏడాదిలోనే ఫలితాలు సాధించే లక్ష్యంతో ప్రణాళిక ప్రకారం పనిచేయాలని సూచించారు. పథకాలు అందించడమే కాదని?వాటి ఫలితాలు స్పష్టంగా కనిపించేలా శాఖ పనితీరు ఉండాలన్నారు.

ఈ మేరకు మహిళా శిశు సంక్షేమ శాఖలో సమగ్ర ప్రణాళిక, సమూల మార్పులు తీసుకురావాలని ముఖ్యమంత్రి అన్నారు. కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంత్రి గుమ్మడి సంధ్యారాణి, అధికారులు పాల్గొన్నారు.

# నీట్‌లో విస్తృతస్థాయి లోపాలు జరగలేదు

మొదటిపేజీ తరువాయి..

టెస్టింగ్ ఏజెన్సీలో కొన్ని లోటుపాట్లు ఉన్నాయి. విద్యార్థుల భవితకు సంబంధించిన అంశంలో ఇలాంటివి చోటుచేసుకోవడం సరికాదు. ఈ సమస్యను కేంద్రం ఈ ఏడాదే పరిష్కరించాలి. భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఎన్టీయేదేనని సీజేఐ జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈసందర్భంగా ఎన్టీయే పనితీరు, పరీక్షల్లో సంస్కరణల కోసం నియమించిన ఇస్రో మాజీ చీఫ్ కె.రాధాకృష్ణన్ నేతృత్వంలోని కమిటీకి సుప్రీంకోర్టు పలు ఆదేశాలు జారీ చేసింది. ఈ ప్యానెల్‌ను మరింత విస్తరించాలని పేర్కొంది. పరీక్షా విధానంలో లోపాలను సరిదిద్దడానికి అవసరమైన చర్యలపై కమిటీ సెప్టెంబరు 30లోగా తమ నివేదికను అందజేయాలని ఆదేశించింది. పరీక్షా వ్యవస్థను బలోపేతం చేసేందుకు అంతర్జాతీయ సాంకేతిక సంస్థల సాయం తీసుకోవాలని సూచించింది. ఈ నివేదిక అందిన తర్వాత అందులోని అంశాలను అమలుచేసే అంశంపై రెండు వారాల్లోగా నిర్ణయం తీసుకోవాలని కేంద్రం, విద్యాశాఖను ధర్మాసనం ఆదేశించింది. ఈ ఏడాది నీట్ ప్రవేశపరీక్ష మే 5న దేశవ్యాప్తంగా 4,750 కేంద్రాల్లో జరిగింది. దాదాపు 24 లక్షల మంది అభ్యర్థులు రాశారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈసారి 67 మంది విద్యార్థులు 720కి 720 మార్కులు సాధించారు. హరియాణాలోని ఒకే పరీక్షా కేంద్రానికి చెందిన ఆరుగురు విద్యార్థులకు తొలి ర్యాంక్ రావడంతో అనుమానాలు తలెత్తాయి. దీంతో పేపర్ లీకేజీ, ఇతర అక్రమాలపై సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిపై విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం నీట్ యూజీ పరీక్షను మళ్లీ నిర్వహించాల్సిన అవసరం లేదని తీర్పు వెలువరించింది. మళ్లీ పరీక్ష పెడితే 24 లక్షల మంది ఇబ్బంది పడతారని కోర్టు అభిప్రాయపడింది.



## వయనాడ్‌లో కొనసాగుతున్న సహాయక చర్యలు

ఉధృతం చేశారు. మృత్యుంజయులను గుర్తించేందుకు డ్రోన్ ఆధారిత రాడార్‌ను ఉపయోగించనున్నట్లు తెలుస్తోంది. భారత సైన్యం, నావికాదళం, ఎన్డీఆర్ఎఫ్, తీర రక్షక దళం.. ప్రభావిత ప్రాంతాల్లో కలిసికట్టుగా గాలింపుచర్యల్లో పాల్గొన్నాయి. ఒక్కో బృందంలో ముగ్గురు స్థానికులు, ఒక అటవీశాఖ ఉద్యోగి భాగం అయ్యారు. వయనాడ్‌లో విపత్తు సంభవించిన ప్రాంతాన్ని ఆరు జోన్లుగా విభజించి, 40 బృందాలు గాలింపుచర్యలు చేపడుతున్నాయి. స్థానిక పోలీసులు, ఈతలో నిష్ణాతులైన స్థానికులు ఈ సెర్చ్ ఆపరేషన్‌లో పాల్గొన్నారు. హెలికాప్టర్‌ను ఉపయోగించనున్నారు. శనివారం దిల్లీకి చెందిన డ్రోన్ ఆధారిత రాడార్ గాలింపు చర్యల్లో పాల్గొననుంది. మరోపక్క 25 అంబులెన్సులను సిద్ధంగా ఉంచారు. వయనాడ్ మాజీ ఎంపీ రాహుల్ గాంధీ అయిన ఆయన తన సోదరి, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంకాగాంధీతో కలిసి గురువారం కొండ చరియలు విరిగిపడిన చూరాల్‌మలలో పర్యటించారు. వారు ఈ రోజు కూడా అక్కడే ఉండి ఇతర ప్రభావిత ప్రాంతాలకు వెళ్లనున్నారు. ఈ దుర్ఘటనను జాతీయ విపత్తని రాహుల్ అభివర్ణించారు. వెంటనే సమగ్ర కార్యాచరణ ప్రణాళికతో పునర్నిర్మాణం చేపట్టాలని కేంద్రాన్ని డిమాండు చేశారు.



# ప్రపంచ తెలుగు రచయితల 6వ మహాసభలు.. !

మొదటిపేజీ తరువాయి..

**యువ రచయితల సమ్మేళనం...**

యువతరంలో తెలుగు జాతీయతా భావాన్ని ప్రోదిచేసే లక్ష్యంతో ఈ మహాసభలలో ప్రత్యేకంగా "యువ రచయితల సమ్మేళనం" నిర్వహిస్తున్నామన్నారు. పాత్రికేయ దిగ్గజం శ్రీ రామోజీరావు, యువతలో సాహిత్యాభి నివేశానికి కృషిచేసిన శ్రీ గుంటూరు శేషేంద్ర శర్మ, శ్రీ అద్దేపల్లి రామమోహన రావు, శ్రీ కావలి బొర్రయ్య వంటి ప్రముఖుల పేర్లతో వేదిక లుంటాయన్నారు. 40 యేళ్ళ లోపు వయసు ఉన్న యువ రచయితల కోసం వివిధ సాహిత్య ప్రక్రియలపై కార్యశాలలు (వర్క్ షాపులు) ఉంటా యన్నారు. అంశాలు ఇలా ఉంటాయని తెలిపారు. 1) పద్యరచన 2) వచన కవిత, మినీకవిత 3) కథ, నవల 4) గేయాలు, గజల్స్ 5) దృశ్య శ్రవ్య నాటకాలు 6) వ్యాస రచన, పరిశోధన, గ్రంథ పరిరక్షణ 7) బాల సాహిత్యం 8) అనువాద ప్రక్రియ 9) సాంకేతిక పర్జినం, సోషల్ మీడియా వినియోగం మొదలైన అంశాలపై ఆయా రంగాలలో ప్రసిద్ధులైన సాహితీ మూర్తులు, సాంకేతిక నిపుణులతో శిక్షణ ఉంటుంది. హాజరైన విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలు, ఉత్తీర్ణతా పత్రాలు ఉంటాయని తెలిపారు. ఈ మహా సభలలో రచయితలు, విద్యార్థులు కూడా ప్రతినిధులుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. కృష్ణాజిల్లా రచయితల సంఘం మరియు ప్రపంచ తెలుగు రచయితల సంఘం జీవిత సభ్యులుకూడా ప్రతినిధులుగా నమోదు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. నమోదైన ప్రతినిధులకు మాత్రమే ఈ మహాసభలలో ఏ అంశంలో నయినా పాల్గొనే అవకాశం ఉంటుందన్నారు.లి ప్రతినిధి రుసుము 500/- రూపాయలని, చెల్లించేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబర్ 30 అని తెలిపారు. చెల్లింపులను %ఖూ×%ద్వారా 9391238390 నంబరుకు పంపాలని పేరొన్నారు. చెక్కు/డిడి పంపే వారు ప్రపంచ తెలుగు రచయితల సంఘం- విజయవాడ పేర పంపవచ్చని తెలిపారు. విద్యాలయాల ధృవీకరణ పత్రం ఉన్న విద్యార్థులు రుసుము చెల్లించ కుండానే ప్రతినిధిగా నమోదు కావచ్చని తెలిపారు. ప్రతినిధులందరికీ రెండు రోజులు ఉదయం మధ్యాహ్నం, రాత్రి ఉపాహారం, భోజనాలు, టీ, శ్నాక్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నమోదు చేసుకున్న ప్రతినిధులు వసతి స్వంతంగా ఏర్పాటు చేసుకో వలసి ఉంటుందన్నారు. విద్యార్థులకు ఉచిత డార్మెటరీ సౌకర్యం ఉంటుందని తెలిపారు.

**మరిన్ని వివరాలకు:**

గుత్తికొండ సుబ్బారావు, 9440167697 , డా౹౹ జి. వి. పూర్ణచందు 9440172642 దామెర్ల నరసింహారావు:9885660972 తదితరులను ఆయా పేర్లకు ఎదురుగా ప్రచురితమైన మొబైల్ నెంబర్లపై సంప్ర దించాలని నిర్వాహక మండలి విజ్ఞప్తి చేసింది..

## తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడి కేసు..

మొదటిపేజీ తరువాయి..

దాడిలో వంశీ నేరుగా పాల్గొనకపోయినా.. ఎమ్మెల్యే హోదాలో ఆయన ప్రోద్బలంతోనే వైకాపా మూకలు విధ్వంసం సృష్టించాయనే ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో హైదరాబాద్, గన్నవరం తదితర ప్రాంతాల్లో వంశీ కోసం పోలీసులు గాలిస్తున్నారు. మొన్నటి వరకు వైకాపా ప్రభుత్వం అధికారంలో ఉండడం, దాదాపుగా వంశీ సొంత మనుషులుగా చెలామణి అయిన పోలీసులే కీలక స్థానాల్లో ఉండడంతో ఈ కేసులో ఎలాంటి చర్యలు తీసుకోలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వంశీ అరాచకాలపై ప్రత్యేక దృష్టి సారించింది. తెదేపా కార్యాలయంపై దాడికి కారకులపై చర్యలు చేపట్టాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. పోలీసులు గత నెల 9న బాపులపాడు ఎంపీపీ నగేష్ సహా 15 మందిని, తర్వాత మరో ముగ్గురిని అరెస్టు చేశారు. మిగతావారు పరారీలో ఉన్నారు. గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ నేత వల్లభనేని వంశీ అరెస్టయ్యారంటూ వచ్చిన వార్తలపై పోలీసులు స్పష్టత ఇచ్చారు. వంశీని అరెస్ట్ చేయలేదని, అతడి ఆచూకీ కోసం ప్రయత్నిస్తున్న పోలీసులు తెలిపారు. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో వంశీ ప్రధాన అనుచరుడు యూసఫ్ పఠాన్‌ను అరెస్ట్ చేశామని వివరించారు. యూసఫ్ పఠాన్ ఉన్న కారులోనే వంశీ ఉన్నట్లు ప్రచారం జరిగిందని, ఆయన ఇంకా దొరకలేదని పోలీసులు అన్నారు. మరో అనుచరుడు రమేశ్‌ని గురువారం రాత్రి అరెస్ట్ చేశామన్నారు. వంశీ ఆచూకీ కోసం ప్రయత్నిస్తున్నామని, హైదరాబాద్, గన్నవరం సహా పలు ప్రాంతాల్లో వంశీ కోసం గాలిస్తున్నట్టు వివరించారు. కాగా వల్లభనేని వంశీని పోలీసులు అరెస్ట్ చేశారంటూ వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. గన్నవరం దగ్గరలో పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారని, పోలీస్ స్టేషన్‌కు తరలించారంటూ వార్తలు వచ్చాయి. గన్నవరం టీడీపీ ఆఫీస్‌పై దాడి కేసులో వల్లభనేని వంశీ ఏ71గా ఉన్నారు. ఈ కేసులో ఇప్పటివరకు 21 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్ట్ చేసిన వారిలో చాలా మంది దాడికి ప్రోద్బలం ఇచ్చింది వల్లభనేని వంశీయేనని వాంగ్మూలం ఇచ్చారు. దీంతో వంశీని కూడా అరెస్ట్ చేయాలని పోలీసులు భావిస్తున్నారు.

## నంద్యాల జిల్లాలో విషాదం

మొదటిపేజీ తరువాయి..

చేసుకుంది. మృతులను గురుశేఖర్‌రెడ్డి(45), దస్తగిరమ్మ(38) దంపతులు, వారి ఇద్దరు కుమార్తెలు పవిత్ర(16), గురులక్ష్మి(10)గా గుర్తించారు. వీరంతా ఇంట్లో నిద్రిస్తుండగా గురువారం అర్ధరాత్రి మట్టి మిద్దె కూలింది. శుక్రవారం తెల్లవారు జామున గమనించిన స్థానికులు హుటాహుటిన శిథిలాలను తొలగించి మృతదేహాలను వెలికితీశారు. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. కుటుంబంలో మొత్తం ఐదుగురు ఉండగా.. రెండో కుమార్తె ప్రసన్న కడప జిల్లా ప్రొద్దుటూరు ఉషోదయ పాఠశాలలో చదువుతోంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# విశాఖ స్థానికసంస్థల ఎమ్మెల్సీ

## వైకాపా అభ్యర్థిగా బొత్స పేరు ఖరారు

గుంటూరు,ఆగస్ట్2(సూర్య వాస్తవం): విశాఖపట్నం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం.. వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా సీనియర్ నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ఖరారయ్యారు. ఈ మేరకు ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్ణయం ప్రకటించారు. తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో ఉమ్మడి విశాఖ జిల్లా నేతలతో వైఎస్ జగన్ భేటీ అయ్యారు. అభ్యర్థి ఎంపికపై నేతల నుంచి అభిప్రాయ సేకరణ చేపట్టారు. పలువురి పేర్లు పరిశీలించి.. చర్చించిన తర్వాత బొత్స పేరును ప్రకటించారాయన.మ్మడి విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానం కోసం.. ఆగస్టు 6న ఉపఎన్నిక నోటిఫికేషన్ విడుదలవుతుంది.



అదేరోజు నుంచి నామినేషన్ల స్వీకరణ మొదలవుతుంది. ఆగస్టు 13 వరకు నామినేషన్ల స్వీకరణకు గడువు ఉంది. 14న పరిశీలన.. ఆగస్టు 16న ఉపసంహరణకు గడువుగా ఈసీ నిర్ణయించింది. ఆగస్టు 30న ఉదయం 8 నుంచి సాయంత్రం 4గంటల వరకు ఉపఎన్నిక జరుగుతుంది. ఉమ్మడి విశాఖపట్నం జిల్లా పరిధిలో ఈ ఎన్నిక జరుగుతుంది. అంటే విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల పరిధిలోని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, జిల్లా ప్రజాపరిషత్, మండల ప్రజాపరిషత్ సభ్యులు కలిసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకుంటారు. సెప్టెంబరు 3వ తేదీన ఓట్లను లెక్కిస్తారు.. సెప్టెంబరు 6వ తేదీతో ఎన్నికల ప్రక్రియ ముగుస్తుంది.

Truth of News సూర్య వాస్తవం http://www.suryavastavam.in

# సంపాదకీయం

## విపత్తు నిర్వహణకు పటిష్ట వ్యవస్థ అవసరం !

వయనాడ్‌లో సహాయక చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇప్పటికే 300మందికపైగా మృత్యువాత పడ్డట్లు, మరో 300కు పైగా గల్లంతు అయినట్లు వార్తలు వస్తున్నాయి. నిజంగా ఇదో జాతీయ విపత్తు. దేశం యావత్తూ మృతుల కుటుబాలకు అండగా ఉండాల్సిన అవసరం ఉంది. జాతీయ విపత్తులు సంభవించి నప్పుడు తోణ సాయంతో పాటు పునరావాసం కూడా ముఖ్యం. సర్వస్వం కోల్పోయిన వారికి అండగా ఉండి వారు తిరిగి జీవనం సాగించేలా చూడాలి. ఇది జాతి బాధ్యతగా గుర్తించాలి. విపత్తుల సమయంలో సకాలంలో స్పందించేలా వ్యవస్థను పటిష్టం చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఏటా దేశవ్యాప్తంగా భారీ వర్షాల కారణంగా వరదలు ముంచెత్తుతున్నాయి. భారీ వర్షాల మూలంగా పెద్దయెత్తున నీరు వచ్చి చేరుతుండడంతో ప్రధానమైన డ్యాముల గేట్లను తెరవాల్సి రావడంతో దిగువన ఉన్న లోతట్టు ప్రాంతాలు జలదిగ్బంధనంలో చిక్కుకుని విలవిల్లా డుతున్నాయి. విపత్తుల సమయంలో స్వతంత్ర వ్యవస్థ రంగంలోకి దిగి ప్రజలను కాపాడడంతో పాటు, సహయాక చర్యల్లో నిమగ్నమయ్యేలా ఉంటే విమర్శలకు ఆస్కారం ఉండదు. హిమాచల్ ప్రదేశ్, మహారాష్ట్ర, కర్నాటక, కేరళ తమిళనాడు, తెలంగాణ, ఎపిల్లో ఏటా కుండపోతగా కురుస్తున్న వర్షాలతో ప్రజాజీవనం అతలాకుతలం అవుతున్నాయి. పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు, విరిగిపడుతున్న కొండ చరియలు, తెగిపోయిన రోడ్లు సాధారణ పౌర జీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. లోతట్టు ప్రాంత ప్రజలను సకాలంలో సహాయక శిబిరాలకు తరలించడం, ప్రాణనష్టాన్ని తగ్గించగలగడం అన్నది ఇలాంటి సమయాల్లో ముఖ్యం. పునరావాస శిబిరాల్లో బాధితులకు మంచినీరు, ఆహారం, మందులు వంటి కనీస సదుపాయాలు కల్పించడం, అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం కూడా ముఖ్యమే. ప్రత్యేక యంత్రాంగం ఉండివుంటే వెంటనే రంగంలోకి దిగి యుద్ధ ప్రాతిపదికపై సహాయక చర్యలు చేపట్టే వీలుంటుంది. ఎన్డీఆర్‌ఎఫ్ దళాలు ఉన్నా దానిని మరింతగా పటిష్టం చేయాలి. దీనికి ఆర్మీ తరహా వ్యవస్థ అవసరం ఉంది. దేశంలో ఏ మూల ఎలాంటి ఉపద్రవం ముంచుకుని వచ్చినా సకాలంలో చేరుకుని సేవలు అందించే విధంగా తయారు కావాల్సి ఉంది. రైలు ప్రమాదాలు కావచ్చు.. వరదలు, భూకంపాలు, అగ్నిప్రమాదాలు వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో సకాలంలో సత్వరమే సేవలు అందించే వీలు కలుగుతుంది. ఇటీవలి వరదలు, రైలు ప్రమాదాలు చూశాక సుశిక్షిత సిబ్బంది అవసరముందని తెలుస్తోంది. దానికి సాంకేతికంగా సహాయ సహకారం అందించాలి. ప్రస్తుతానికి విపత్తులను ఎదుర్కోవడంలో ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు అనుసరించిన మార్గాలే ఇప్పుడు శరణ్యంగా మారాయి. ఈ దుస్థితి పోవాలంటే ఓ అత్యున్నత వ్యవస్థ అవసరం అన్నది గుర్తించాలి. కేంద్రరాష్ట్రాలు ఇందుకు ముందుకు రావాలి. ఉమ్మడిగా వ్యవస్థను తయారు చేసుకోవాలి. దీనిని ఆర్మీలో భాగంగా చేస్తే మరీ మంచిది. అలాగే దీనికి ప్రత్యేకంగా నిధుల కేటాయింపులు కూడా జరగాలి. సాధారణ ఆర్మీ ఇలాంటి సమయాల్లో అంతగా పనిచేయకపోవచ్చు. కానీ విపత్తు నిర్వహణకు కూడా ఆర్మీలాంటి దళాన్ని ఏర్పాటు చేసి శిక్షణ ఇస్తే మంచిది. భూకంపాలు, అగ్నిప్రమాలు, వరదలు లాంటి ప్రమాదాల సమయాల్లో తక్షణం స్పందించేలా శిక్షణ ఇవ్వాల్సి ఉంటుంది. దేశంలో ఎక్కడ ఏ మూల ప్రమాదం జరిగినా సహాయక చర్యలకు దిగేలా తీర్చిదిద్దాలి. ఇలాంటి దళాలను ఏర్పాటు చేయడంతో పాటు, ఆర్థిక సంపత్తిని కూడా కట్టిబెడితే మంచిది. దీనిద్వారా విపత్తు నిర్వహణతో పాటు, నిరుద్యోగ సమస్యకూడా కొంతమేర తీరవచ్చు. ఈ దిశగా ఆలోచనలు చేసి ఆచరణకు సిద్దపడాలి. అప్పుడు ఎక్కడ ఏ ఉపద్రవం వచ్చినా రంగంలోకి దిగేలా అవకాశం ఉంటుంది. విపత్తు నిర్వహణ అన్నది ఉమ్మడి వ్యవహారంగా ఉంటనే ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు తక్షణం ఆదుకునేలా చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. దీనికి ప్రత్యేక యంత్రాంగం ఏర్పాటు చేసుకోవాలి. ప్రత్యేకంగా నిధులను సమకూర్చాలి. లేదా కేంద్ర,రాష్ట్రాలు ఉమ్మడిగా నిధులు సమకూర్చాలి. అలాగే దీనిని సైన్యంలో ఒక భాగంగా చేస్తే మంచి ఫలితాలు వస్తాయి. భారత్ లాంటి దేశానికి ఇది తక్షణావసర మని పాలకులు గుర్తించాలి. ఇప్పటివరకు జరిగిన అనేక విప్తతులను దృష్టిలో పెట్టుకుని తగిన తర్ఫీదు ఇచ్చి స్వయం శక్తిగా దీనిని రూపొదించాలి. దేశంలో ఎక్కడ ఏ మూలన ఎలాంటి ఉపద్రవం వచ్చిపడినా తక్షణం రంగంలోకి దిగేలా అన్ని రాష్ట్రాల్లో సన్నద్దంగా ఉండేలా చూడాలి. ప్రస్తుత వ్యవస్థలో ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షితంగా బయటకు తీసుకురావడంలో కేంద్ర, రాష్ట్ర విపత్తు, సహాయక బృందాలు ప్రశంస నీయమైన కృషిచేస్తున్నాయి. అయితే ఇందులో ప్రధాన భూమిక రాష్ట్రాలదిగానే ఉంటోంది. అలాగాకుండా ప్రకటిత పటిష్ట వ్యవస్థ ఉంటే సాయం కోసం కేంద్రంవైపు చూడాల్సిన ఆగత్యం రాదు. ఇప్పటికే స్వచ్ఛంద సంస్థలు, సహకార సంఘాలు, చలన చిత్ర పరిశ్రమ, ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రజలు ఉదారంగా ముందుకు వచ్చి విరాళాలందిస్తున్నారు. అయితే ఏటా ఎక్కడో ఓ చోట ఇలాంటి విపత్తులు సర్వ సాధారణం గా మారిన దశలో ప్రత్యేక,శాశ్వత ఏర్పాటు అవసరాన్ని గుర్తించాలి. అసాధారణ వరదలు కావడంతో పెద్దయెత్తున ఆస్తినష్టం కలిగించాయి. ఇటీవలి వరదల్లో వేల ఎకరాల్లో పంటలు తుడిచి పెట్టుకునిపోయాయి. రాష్ట్ర విపత్తుల నిర్వహణ, సహాయక అథారిటీని పటిష్ట పరచినప్పటికీ ఇప్పుడు సంభవించిన విపత్తు అసాధారణమైనది. దీనిని ఎదుర్కోవడం అంత తేలికేమీ కాదు. అయినా, పరిస్థితి తీవ్రతకు మించిన వేగంతో ప్రభుత్వం కదిలింది. నదికి ఇరువైపులా వున్న ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేసింది. ఇకపోతే విపత్త బృందం ఉంటే నష్టం అంచనా కూడా వెంటనే గుర్తించ వచ్చు. అలాగే వెంటనే నష్టం అంచనాలు కూడా జరిగిపోవాలి. సహాయక చర్యలతో పాటు పునరావాస చర్యల్లో కూడా ఈ బృందాలు పాల్గొనేలా చేయాలి. ఇలా చేస్తే మంచి ఫలితాలతో పాటు సకాలంలో సాయం అందగలదు. అలాగే పునరావాసం, సహాయం కూడా విపత్తుల్లో భాగం కావాల్సి ఉంది.

# 50 రోజుల్లో గ్రీవిన్స్ కు 10వేలకు కు పైగా అర్జీలు..

### మంత్రి గొట్టిపాటి రవికుమార్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు వెల్లడి - పారదర్శకంగా అర్జీల పరిష్కారానికి చర్యలు

సూర్యవాస్తవం, విశాఖపట్నం, ప్రతినిధి:- వస్తున్న అర్జీదారులకు ఇస్తున్న వినతులకు న్యాయం జరిగేలా... ప్రత్యేక చర్యలు చేపడతున్నామని.. దాన్ని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి ప్రత్యేక ప్రణాళిక రూపొందించి.. ప్రతి అర్జీని పారదర్శకంగా పరిశీలించి.. గ్రీవెన్స్ కు వచ్చిన అర్జీదారులు సంతృప్తి చెందేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి గొట్టిపాటి



రవికుమార్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం జరిగిందన్నారు.. నాయకులు అధికారులు సమన్వయంతో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఇప్పటికే 10 వేలకు పైగా అర్జీలు అందాయని.. ప్రతి అర్జీని సంబంధింత శాఖలకు, ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేలకు పంపి... వాటిని పరిష్కరించి. ఆ పరిష్కార ఫలితాన్ని మళ్లీ అర్జీదారునికి తెలియ జేసేలా కృషి చేస్తూ.. ఇది ప్రజా ప్రభుత్వమని ప్రజల మన్ననలు చూరగొనేలా నడుచుకొంటామని వారు పేర్కొన్నారు. మంగళగిరి టీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో నేడు పాల్గొన్ని ఇరువురు వినతులు స్వీకరించారు. విద్యుత్ సమస్యలతో పాటు వివిధ సమస్యలపై పెద్దఎత్తున అర్జీదారులు పోటెత్తి తమ అర్జీలను అందించారు. నామినేటెడ్ పదవులకోసం రాష్ట్ర అధ్యక్షులకు వినతులు ఇచ్చారు.

తన బిడ్డ చుండూరు కృష్ణతేజకు 90% అంగవైక్యలం ఉన్నా గత ప్రభుత్వంలో పింఛన్ ఇవ్వలేదని... కనీసం కూర్చోలేని స్థితిలో ఉన్న తన బిడ్డయందు దయ ఉంచి వికలాంగ పింఛన్ మంజూరు చేయాలని మంత్రి గొట్టిపాటి ముందు కృష్ణతేజ తండ్రి చుండూరి బాబు వాపోయారు. వెంటనే స్పందించిన మంత్రి పింఛన్ మంజూరుకు చర్యలు తీసుకున్నారు. టీడీపీ ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ేము టీడీపీకి చెందిన వాళ్లమని మా కొడుకు పూర్తి 100% అంగవైక్యలం ఉన్నా దివ్యాంగ పింఛన్ ఇవ్వడంలేదని.. మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి సంతకం పెట్టించుకు రావాలని... అదికారులు చెప్పగా.. ఆయన వద్దకు వెళితే సంతకం పెట్టలేదని.. పల్నాడు జిల్లా కారంపూడి గ్రామం వాలే వీర నాగేశ్వరరావు వాపోయారు.. తన కొడుకు ఆరోగ్యం సక్రమంగా లేదని... తన కూమారికి పూర్తి అంగవైక్యలం పింఛన్ అందించాలని విజ్ఞప్తి చేశారు.

తన బిడ్డ సునీల్ కుమార్ ను నవజీవన సంస్థకు చెందిన వ్యక్తి తీసుకెళ్లి ఎన్నారై ఆసుత్రిలో చేర్పించి ప్రాణాలు తీశారని.. ఎంతో ఆరోగ్యంగా ఉన్న ఒక్కగాని ఒక్క బిడ్డను చంపేసి అతని అవయువాలు తీసుకున్నారని... వెంటనే పోస్ట్ మార్టం చేసి నిజాలను బయట పెట్టాలని.. విజయవాడకు చెందిన తల్లి నిర్మల కుమారి నేతలముందు వాపోయింది. ఆమెకు ప్రభుత్వ పరంగా సాయం చేస్తామని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు భరోసా ఇచ్చారు.

గత ప్రభుత్వం అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేస్తామని అసలు పట్టించుకోలేదని... అగ్రిగోల్డ్ బాధితులు సమస్యలను పరిష్కరిస్తామని టీడీపీ మేనిఫెస్టోలో ప్రకటించినందున తమ పై దయ ఉంచి సీఎం చంద్రబాబు సమస్యను పరిష్కరించాలని అగ్నిగోల్డ్ బాధితులు వాపోతూ గ్రీవెన్స్ లో వినతి అందించారు.

నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం బండి ఆత్మకూరు కు చెందిన ఆకుల నారాయణ విజ్ఞప్తి చేస్తూ... వైసీపీ నేతల దౌర్జన్యాలతో తాను ధాన్యం అమ్ముకోలేక పోతున్నానని.. వడ్డీలకు తెచ్చుకుని వడ్ల వ్యాపారం చేస్తున్న తాను వైసీనేతల దుర్మార్గం వలన తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని... దయచేసి ధాన్యం అమ్ముకునేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

బాపట్ల జిల్లా ఇంకొల్లు మండలం సూదివారిపాలెం మరియు అంబటి వారిపాలెం గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తూ... ఈ రెండు గ్రామాలకు ఒకటే మంచినీటి చెరువు ఉందని... దాంట్లో చేపలు పెంచుతూ రసాయనాలు, జంతుకళేబరాలను వేస్తున్నారని.. తాగునీటిని కలుషితం చేస్తున్నారని.. నీటి కలుషితంతో చర్మవ్యాధులు, అతిసార, డెంగ్యూ లాంటి వ్యాధుల బారిన పడుతున్నామని ఆ రెండు గ్రామాల



ప్రజలు వాపోయారు. దాన్ని అరికట్టి ప్రజలకు పరిశుభ్రమైన నీటిని అందించాలని కోరారు. వాటర్ ట్యాంక్ ఫిల్టర్ బావి పునర్నిర్మాణం చేయాలని కోరారు. గ్రామంలో హిందూ స్మశాన వాటిక పల్లంలో ఉందని... దాంతో దహన సంస్కారాలకు ఇబ్బందిగా ఉందని... నీటి వసతి కూడా లేదని.. దయ ఉంచి ఈ సమస్యలను పరిష్కరించాలని వారు విజ్ఞప్తిచేశారు.

నరసాపురం మండలం %బా.దీ% చెర్ల గ్రామానికి చెందిన పసుపులేటి కనకదుర్గ అనే మహిళ ఫిర్యాదు చేస్తూ... తోట లక్ష్మణ కుమార్. అనే వ్యక్తి వలన తన భర్తకు తాను విడాకులు ఇవ్వవలసి వచ్చిందని... తరువాత తోట లక్ష్మణ్ కుమార్ తనను పెళ్లి చేసుకున్నాడని కొంత కాలాని నువ్వు ఎవరో నాకు తెలియదని తన దగ్గర నుండి వెళ్లి పోవాలని ఇబ్బంది పెడుతున్నాడని.. కనక దుర్గ వాపోయింది. తనకు ముగ్గురు పిల్లలు ఉన్నారని.. తనకు న్యాయం చేయాలని... లేదంటే తనకు ఆత్మహత్యే శరణ్యమని ఆమె కన్నీటి పర్యంతం అయ్యారు.

గతంలో తిరుపతి పార్లమెంట్ ఉప ఎన్నికల సందర్భంగా హనుమంతాపురం గ్రామం బూత్ నెంబర్ 195 లో వైసీపీ నాయకులు దొంగఓట్లు వేస్తుంటే... అడ్డుకున్నందుకు నాడు ఎస్సై చంద్రమౌళి తనను తీవ్రంగా దుర్భాషలాడి తన వయసును కూడా పట్టించుకోకుండా అవమానించాడని... టీడీపీ నాయకులు జె. వి రమణయ్య నాయుడు నేడు గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు. నాడు దొంగ ఓట్లకు సహకరించిన ఎస్సై పై చర్యలు తీసుకోవాలని కోరారు.

ఏఎన్ ఎమ్ నుండి జీఎన్ ఎమ్ శిక్షణ కోసం వచ్చిన తాము రెండు సంవత్సరాలపైనా శిక్షణ ఇచ్చి పరిక్ష నిర్వహించారని... అందులో అందులో 84 మందిని అన్ క్వాలిఫై చేశారని... వారికి మళ్లీ పరీక్ష నిర్వహించి తగు న్యాయం చేయాలని రాజమండ్రి నుండి వచ్చిన ఏఎన్ఎమ్ లు విజ్ఞప్తి చేశారు. అలాగే %గాచీవీ%2లు తమకు పనిగికి తగిన వేతం ఇవ్వడం లేదని...తమ యందు దయ ఉంచి పనికి తగిన వేతం వచ్చేలా కృషి చేయాలని గ్రీవెన్స్ లో వినతి పత్రాన్ని అందించారు.

తాను గుంటూరు జిల్లాలోని దాసరిపాలెం ఐటీసీ కంపెనీలో పనిచేస్తుండగా తన చేతి వేళ్లు తెగిపోయాయని.. చేతివేళ్లు నష్టపోయిన తనకు కంపెనీ నష్టపరిహారం చెల్లించేందుకు నిరాకరిస్తోందని.. తనకు జాబ్ ఇప్పించి ఆదుకోవాలని ప్రత్తిపాడు నియోజకవర్గం వట్టి చెరుకూరు మండలం పల్లపాడు గ్రామానికి చెందిన సాయి మహేష్ విగ్నప్తి చేశాడు.

ఏపీ ట్రాన్స్ కో నెల్లూరు సర్కిల్, 220%ఎజ% ఆత్మకూరు, 220%ఎజ% రాచర్లపాడు, 132%ఎజ% వింజమూరు సబ్ స్టేషన్ ల యందు తొలగించిన కార్మికులను తిరిగిని విదుల్లోకి చేర్చోవాలని వారు మంత్రిని కలిసి విజ్ఞప్తి చేశారు.

మాకు జీతాలు ఇప్పించి న్యాయం చేయాలని ఏపీసీఎన్ఎఫ్( ప్రకృతి వ్యవసాయం) సిబ్బంది వాపోరారు. 18 నెలలుగా తమకు జీతాలు రాలేదని నేతలకు తెలిపారు. బాపట్ల జిల్లా %ఞావీ% జీతాలు అడిగే దుర్భాషలాడుతుందని... తమకు జీతాలు ఇప్పించి న్యాయం చేయాలని వారు కోరారు.

కడప జిల్లా వేముల మండలం వేముల గ్రామానికి చెందిన బేరి దేవభూషణం విజ్ఞప్తి చేస్తూ.. తాను 2017వ సంవత్సరంలో చిన్నతోట కృపారావు నుండి ఇళ్లు కొన్నామని... దానికి సంబంధించి పూర్తి డబ్బులు చెల్లించినా కృపారావు, పార్థసారథిరెడ్డిలు కుట్ర పూరితంగా ఇంటిని రిజిస్ట్రేషన్ చేయడంలేదని%ౌ% వారిపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని గ్రీవెన్స్ లో విజ్ఞప్తి చేశారు.

పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు కు చెందిన మహిళన రూ. 20,000లకు చెందిన తన ఫోన్ ను రూ. 2000లకు తాకట్టు పెట్టానని.. ఆ డబ్బులు తిరిగి చెల్లించినా తన ఫోన్ ఇవ్వడంలేదని.. తన ఫోన్ ఇప్పించాలని గ్రీవెన్స్ లో విజ్ఞప్తి చేశారు. పార్టీకోసం పనిచేసిన నేతలు నామినేటెడ్ పదవులను ఆశిస్తూ... నేడు పెద్ద ఎత్తున్న అర్జీలు తీసుకు వచ్చి టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లాశ్రీనివాసరావుకు అందజేశారు. తామ పార్టీకోసం చేసిన పనిని గుర్తించి తగిన నామినేటెడ్ పదవిని ఇచ్చి న్యాయం చేయాలని కోరారు. వైసీపీ భూ కబ్జాల సమస్యలు, భూ ఆక్రమణ సమస్యలు... అర్హత ఉన్నా గత ప్రభుత్వంలో పింఛన్ రాని వారు... విద్యుత్ లైన్ సమస్యలు. విద్యుత్ అధికారల ఆగడాలు, కళాకారుల సమస్యలు ఇసుక పాలసీ, ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్ సమస్యలు, ట్రాన్స్ఫర్ ల కోసం ఉద్యోగులు ఇలా వందల మంది అర్జీ దారులు తమ వినతులు నేతలకు ఇచ్చి సమస్యలను పరిష్కరించాలని కోరారు.

## అన్నప్రసాదాల్లో నాణ్యతపై ప్రత్యేకదృష్టి

మొదటిపేజీ తరువాయి..

విషయంపై కీలక వ్యాఖ్యలు చేశారు. శ్రీవాణి దర్శన టికెట్ల జారికి శాశ్వతప్రాతిపాదికన కౌంటర్ ఏర్పాటు చేస్తామని వెల్లడించారు.. అన్నప్రసాదంలో నాణ్యత పెంచేందుకు చర్యలు ప్రారంభించాం.. దళారి వ్యవస్థను అరికట్టడానికి చర్యలు తీసుకుంటున్నాం.. ఆన్ లైన్ లో ఒకే ఐడీ, మొబైల్ నెంబర్ ద్వారా టికెట్లు పొందుతున్న 40 వేల ట్రాన్సాక్షన్లు రద్దు చేశామని వెల్లడించారు.. ఆధార్ తో అనుసంధానం చేస్తే దర్శన టికెట్ల జారిలో దళారి వ్యవస్థను అరికట్టే ప్రయత్నం చేస్తున్నాం అన్నారు..ఇక, శ్రీవారి లడ్డూ ప్రసాదం నాణ్యత పెంచేందుకు చర్యలు ప్రారంభించాం అన్నారు. లడ్డు ప్రసాదం దిట్టంలో ఎలాంటి మార్పులు లేవని స్పష్టం చేశారు.. అయితే, తయారీ విధానంలోనే కొన్ని మార్పులు చేయాలన్నారు.. నాణ్యమైన లడ్డూ సేకరణపై దృష్టి పెట్టామని వెల్లడించారు. మరోవైపు.. టీటీడీలో డిప్యూటీ ఈవోలను బదిలీ చేశారు.. రిసెప్షన్ 1 డిప్యూటి ఈవోగా భాస్కర్.. రిసెప్షన్ 2 ఈవోగా హరింద్రనాథ్ ను.. కళ్యాణకట్ట డిప్యూటీ ఈవోగా వెంకటయ్య ని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే తిరుమలకు వచ్చే భక్తులందరికీ మెరుగైన సేవలు అందించి దివ్యానుభూతిని కల్పించేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని టీటీడీ ఈవో శ్యామలరావు వెల్లడించారు. భక్తులకు శ్రీవారి దర్శనం, వసతి, ఇతర సౌకర్యాలు మరింత మెరుగ్గా కల్పించేందుకు, అందరి సమన్వయంతో ముందుకు వెళుతున్నామని పేర్కొన్నారు.టీటీడీ ఈవోగా బాధ్యతలు స్వీకరించడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నట్లు చెప్పారు. తిరుమలలోని హోటళ్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, పరిశుభ్రమైన, నాణ్యమైన, రుచికరమైన ఆహార పదార్థాలను అందివ్వాలని ఆదేశాలు జారీ చేశామని భక్తులు అడిగిన ప్రశ్నలకు సమాదానం ఇచ్చారు. ఇప్పటికే ఆహార పదార్థాల తయారీదారులు , హోటల్ సిబ్బందికి ఫుడ్ సేఫ్టీ విభాగం అధికారులతో శిక్షణ నిర్వహించినట్లు వివరించారు. ఈ ఏడాది అక్టోబరు 4 నుంచి 12వ తేదీ వరకు జరుగనున్న శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు చురుగ్గా ఏర్పాట్లు జరుగుతున్నాయని ఈవో ప్రకటించారు. బ్రహ్మోత్సవాల పనులను సెప్టెంబరు చివరినాటికి పూర్తి చేస్తామని వివరించారు. ఆగస్టు 15 నుంచి 17వ తేదీ వరకు శ్రీవారి ఆలయంలో పవిత్రోత్సవాలు జరుగనున్నాయని, ఆగస్టు 14న అంకురార్పణంతో ఉత్సవాలు ప్రారంభమవుతాయని ఆయన తెలిపారు. శ్రీవారి ఆలయం వద్ద గల పుష్కరిణిలో నీటిని పూర్తిగా తొలగించి పైపులైన్ల మరమ్మతులు, సివిల్ పనులు చేపట్టేందుకు ఆగస్టు 1 నుంచి పుష్కరిణిని మూసివేశామని ఈయన వెల్లడించారు. శ్రీవారి భక్తులు పుణ్యస్నానాలు చేసేందుకు వీలుగా పుష్కరిణి పైభాగంలో షవర్లు ఏర్పాటుచేశామన్నారు. సామాన్య భక్తులకు దర్శన సమయాన్ని పెంచేందుకుగాను జూలై 22వ తేదీ నుండి ఆఫ్ లైన్‌లో రోజుకు 1000 శ్రీవాణి దర్శనం టికెట్లను మాత్రమే జారీ చేయాలని నిర్ణయించామని శ్యామలారావు తెలిపారు. శ్రీవాణి దాతలకు తిరుమల గోకులం విశ్రాంతి భవనంలో 900, మిగిలిన 100 టికెట్లను విమానాశ్రయంలో కరెంట్ బుకింగ్ కౌంటర్‌లో జారీ చేస్తున్నామని వివరించారు. శ్రీవారి భక్తులకు అవసరమైన వసతి, దర్శనం, ఆర్జితసేవ టికెట్లకు సంబంధించి మోసగిస్తున్న అనేక మంది దళారులను ఎప్పటికప్పుడు కనిపెట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని ఈవో తెలిపారు. టీటీడీ ఐటి వ్యవస్థను మరింత బలోపేతం చేసి ఆర్జిత సేవలు, దర్శనం, వసతి తదితర సేవల బుకింగ్‌లో ఉన్న లోపాలను సరిదిద్దేందుకు చర్యలు చేపట్టామని అనన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జేవోలు గౌతమి, వీరబ్రహ్మం, సీఈవో, అధికారులు పాల్గొన్నారు.

## జింకా వెంకటా చలపతిపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు

అన్నమయ్య జిల్లా మదనపల్లె



మదనపల్లె సబ్ కలెక్టరేట్ ఘటనలో మదనపల్లె మునిసిపల్ వైస్ చేర్మెన్ జింకా వెంకటా చలపతిపై ఏడు సెక్షన్ల కింద పోలీసులు నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేశారు. అన్నమయ్య జిల్లా, మదనపల్లె సబ్ కలెక్టరేట్ లో ఫైళ్ల దగ్ధం కేసు కీలక మలుపు తిరుగుతోంది. ఫైళ్ల దగ్ధంకు సంబంధించి మదనపల్లె మున్సిపల్ వైస్ చైర్మన్ జింక వెంకటచలపతిపై వన్ టౌన్ పోలీసులు నాన్ బైబుల్ కేసులు నమోదు చేశారు. జింక చలపతిపై ఏడు సెక్షన్ల కింద కేసులు నమోదు చేయడమే కాకుండా అరెస్టుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ ఘటనలో ఇప్పటికే ఎనిమిది మందిపై కేసులు నమోదు కాగా మాధవ రెడ్డి, బాబ్జాన్ తదితరులు పరారీలో ఉన్నారు. కొంతమంది రెవెన్యూ అధికారులు పోలీసులు అదుపులో ఉండడం తెలిసిందే.. కాగా ఈ కేసు సిఐడి కి అప్పగించడంతో కీలక వ్యక్తులను త్వరలో అరెస్టు చేయనున్నట్లు తెలుస్తోంది

# అవయవదానం ఆవశ్యకతను గుర్తించాలి

### అవయవాలు దక్కక ఏటా ఐదులక్షల మంది మృతి
### జీవన్‌దాన్ కార్యక్రమంలో మంత్రి సత్యాకుమార్
### అవయవదానంపై సంతకం చేసిన మంత్రి

విజయవాడ,ఆగస్ట్2(సూర్య వాస్తవం): అవయవదానంపై ప్రజల్లో అవగాహన పెరగాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ అన్నారు. సాంకేతికంగా అభివృద్ధి చెందుతున్నా... ప్రజల్లో మార్పు రాలేదన్నారు. జీవన్ దాన్ పై అవగాహన కార్యక్రమంలోపాల్గొన్న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్, ఎమ్మెల్యే బోండా ఉమ పాల్గొన్నారు. ఇదే వేదిక పై అవయవదానానికి అంగీకరిస్తూ మంత్రి సత్యకుమార్ సంతకం చేశారు. అవయవదానం చేసిన వారి కుటుంబ సభ్యులను సత్యకుమార్, బోండా ఉమ సత్కరించారు. ఈ సందర్భంగా సత్యకుమార్ మాట్లాడుతూ.. మన రాష్ట్రం లో 260 మంది అవయవ దానంకోసం ముందుకు వచ్చారన్నారు. తెలంగాణలో ఎనిమిది వందల మంది ముందుకు వచ్చారన్నారు. 90 వేల మంది అవయవ దానం కోసం ఎదురు చూస్తున్నారన్నారు. యేటా ఐదు లక్షల మంది అవయవాలు చెడిపోవడం వల్ల ప్రాణాలు కోల్పోతున్నారని సత్యకుమార్ అన్నారు. జాతీయ స్థాయిలో చాలా స్వల్పంగా ఈ అవయవ దానమ రిజిస్ట్రేషన్ లు ఉన్నాయన్నారు. కొంత మందికి మతాచారాలు అడ్డుగా వస్తున్నాయని అంటున్నారన్నారు. తీసుకునేందుకు లేని అభ్యంతరం ఇచ్చేందుకు లేదన్నారు. ఈ దేవుడు అయినా పరులకు మంచి చేయమనే చెబుతారన్నారు. డయాలసిస్ సెంటర్ల కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు. కిడ్నీల మార్పిడి కోసం ప్రజలు చాలా మంది క్యూలో ఉన్నారన్నారు. అవయవ దానం వల్ల అంత్యక్రియలకు ఎటువంటి ఇబ్బందులు ఉండవన్నారు. ఈ అంశాలను సీఎం చంద్రబాబు దృష్టి కి తీసుకెళతానని సత్య కుమార్ పేర్కొన్నారు. అవయవదానం చేసిన వారి అంత్యక్రియల్లో కలెక్టర్, ఎస్పీ పాల్గొని వీరవందనం చేసేలా మార్పులు తెస్తామన్నారు. ఆర్థికంగా కూడా ఆ కుటుంబానికి ఎంతో కొంత సాయం అందించాలని సత్యకుమార్ పేర్కొన్నారు. ఈ మార్పులపై సీఎం సానుకూలంగా స్పందిస్తారని భావిస్తున్నానన్నారు. అవయవదానంలో భాగస్వామ్యం అవుతున్న వారందరికీ అభినందనలు తెలిపారు. ఈ బృహత్తర కార్యక్రమంలో ఉన్న వారికి ధన్యవాదాలు తెలిపారు. ఇంకా సమాజంలో మార్పు రావాలి, ప్రజల్లో చైతన్యం కలిగేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సత్యకుమార్ పేర్కొన్నారు. వేల మందికి పునర్జన్మ కలిగించేందుకు ప్రజలు ముందుకు రావాలన్నారు. తాను కూడా బాధ్యతగా అవయవదానానికి అంగీకరిస్తూ సంతకం చేశానన్నారు. తన కుటుంబ సభ్యులకు సైతం సమాచారం ఇచ్చానని సత్యకుమార్ తెలిపారు.



# ఒక్కరోజులో 97 శాతం పింఛన్ల పంపిణీ

మొదటిపేజీ తరువాయి..

అందజేశామన్నారు. రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ చెల్లించామన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా.... అనేక సమస్యలు ఉన్నా రూ. 5300 కోట్లు విడుదల చేసి వారికి దక్కాల్సిన జీతం 1తేదీనే చెల్లించామని చంద్రబాబు తెలిపారు. రాష్ట్ర పునర్నిర్మాణ కార్యక్రమంలో ఉద్యోగులు, అధికారుల పాత్ర ఎంతో కీలకమన్నారు. ఉద్యోగులతో పని చేయించుకోవడమే కాదు వారి సంక్షేమం చూసే, గౌరవం ఇచ్చే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని పేర్కొన్నారు. కలిసి కష్టపడదామన్నారు. రాష్ట్ర భవిష్యత్తును మార్చేందుకు అందరూ ముందుకు రావాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా పెన్షన్ల పంపిణీ ఒక్క రోజులోనే దాదాపుగా పూర్తి చేసి వైసీపీకి నోట మాట లేకుండా చేసింది ఏపీ ప్రభుత్వం. సచివాలయ ఉద్యోగులు రెండో నెలలో కూడా పింఛన్ల పంపిణీని సమర్థంగా చేపట్టి సామాజిక పెన్షన్‌దారుల మన్ననలు పొందారు. మొదటి రోజు 98 శాతం పూర్తి చేయడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. 64 లక్షల మంది పెన్షన్ లబ్ధిదారులకు రూ.2737 కోట్లు అందించారు. వలంటీర్లు పంపిణీ చేస్తే తప్ప ఈ పంపిణీ సజావుగా సాగదన్న వైసీపీ ప్రభుత్వ వ్యాఖ్యల్లో వాస్తవం లేదని సచివాలయ ఉద్యోగులు నిరూపించారు. పింఛన్ల పంపిణీపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ఎన్డీయే కూటమి పాలన ప్రారంభమయ్యాక పెంచిన సామాజిక పింఛన్లను రెండో నెలలోనూ విజయవంతంగా లబ్ధిదారులకు ఇంటి దగ్గరే పంపిణీ చేశామని అన్నారు. గురువారం ఉదయం నుంచి ఇంటింటికి వెళ్లి అందించేలా సీఎం చంద్రబాబు రూపొందించిన కార్యక్రమం ప్రజలకు చేరువైందన్నారు. అందరూ హర్షించేలా పించన్ల పంపిణీ కార్యక్రమాన్ని తీసుకువచ్చిన ముఖ్యమంత్రికి మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేశారు.



# సమైక్యతను దెబ్బతీసేలా సుప్రీం తీర్పు

## ఎస్సీ వర్గీకరణ తీర్పుపై భావోద్వేగానికి గురైన కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్

తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి

భారత దేశ సమగ్రత, సమైక్యతను దెబ్బతీసేలా సుప్రీంకోర్టు ఏడుగురు తో కూడిన ధర్మాసనం ఇచ్చిన




తీర్పు అనాలోచిత నిర్ణయమని కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎస్సీ కార్పొరేషన్కు నిధులు మంజూరు చేయాలని కోరుతూ కేంద్ర మాజీ మంత్రి చింత మోహన్ ఆధ్వర్యంలో చిత్తూరు కలెక్టరేట్ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణకు సుప్రీమ్ తీర్పుతో చింతామోహన్ భావోద్వేగానికి గురిఅయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే పది సంవత్సరాల్లో భారతదేశాన్ని బలహీనపరిచే విధంగా సుప్రీం కోర్ట్ తీర్పు ఇచ్చిందన్నారు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ఎస్సీలు ఉన్నారని తెలిపారు. సుప్రీం అనాలోచిత తీర్పుపై ఎస్సీ సామాజిక వర్గం ఆందోళనకరంగా ఉందన్నారు. 9 కోట్ల మంది తెలుగు ప్రజల ఐక్యత, ప్రతిష్ట దెబ్బతీసే విధంగా రెండు కుటుంబాలు వ్యవహరిస్తున్నాయన్నారు. తెలంగాణలో ఒక కుటుంబం పదేళ్లు పాలించి వేల కోట్లు సంపాదించి



అధికారం పోగొట్టుకున్నారన్నారు. ఇంకో కుటుంబం 10 సంవత్సరాలకు పైగా ఆంధ్రప్రదేశ్లో అధికారాన్ని అనుభవించి వేల కోట్లు సంపాదించాలని తెలిపారు. మాకు అప్పు ఇవ్వండి అంటూ ఆ రెండు కుటుంబాలు ఢిల్లీ వీధుల్లో అడుక్కునేలా చేసేయన్నారు.

భారత రాజ్యాంగం ప్రమాదంలో పడుతుందని ఏనాడో రాహుల్ గాంధీ చెప్పారని, దేశమంతా తిరిగి, సభలు పెట్టి, ప్రతి సభలో భారత రాజ్యాంగం పుస్తకాన్ని చూపించి జరగబోయే ప్రమాదాన్ని ముందే ప్రజలకు తెలియజేశారన్నారు. నేడు నరేంద్ర మోడీ, బిజెపి పాలన పరిశీలిస్తే భారత రాజ్యాంగం ప్రమాదంలో పడిందని స్పష్టంగా కనిపిస్తోందన్నారు. చంద్రబాబు పాలనలో రాష్ట్రంలో ఎస్సీలకు ప్రాధాన్యత లేదని, కనీసం సీఎం కార్యాలయంలో ఒక ఎస్సీ ఐఏఎస్ ఉన్నారని ప్రశ్నించారు. టిడిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏడు మంది ఐఏఎస్లు ఐపీఎస్ అధికారులను చంద్రబాబు ప్రభుత్వం నియమిస్తే అందులో ఒక్క ఎస్సీ కూడా లేరన్నారు. 26 జిల్లాల్లో ఎస్సీ అధికారులకు జిల్లా కలెక్టర్ పోస్టింగులు ఇవ్వకపోవడం చంద్రబాబు పరిపాలనకు ఇదొక నిదర్శనం అన్నారు.తమిళనాడులో ముఖ్యమంత్రి స్టాలిన్ ఆయన కార్యాలయంలో ఉన్నత స్థాయి అధికారులుగా ఎస్సీలను పలు కీలక శాఖలో బాధితులు అప్పగించారని తెలిపారు. ఏపీలో ఎస్సీ ఆఫీసర్ల పట్ల ఎందుకంత వివక్ష? అని ప్రశ్నించారు. ఎస్సీ అధికారులను చంద్రబాబు నాయుడు అవమానిస్తున్నారని మండిపడ్డారు.

ఆనాడు రాజ్యాంగ పరిషత్ సభలో రిజర్వేషన్లు ఇచ్చేందుకు కొంతమంది ఒప్పుకోలేదు. కానీ దూరదృష్టితో, విశాల హృదయంతో అంబేద్కర్, నెహ్రూ గాంధీలు కలిసి భారత రాజ్యాంగంలో ఎస్సీలకు రిజర్వేషన్లు ఇచ్చారు. ఆ స్ఫూర్తిని దెబ్బతీసేలా, దేశ సమగ్రత, సమైక్యతకు గొడ్డలి పెట్టుగా సుప్రీంకోర్టు తీర్పు ఉందన్నారు. రాష్ట్రంలో దళితులు 20 శాతం ఉన్నారు. వారికి రావాల్సిన ఎస్సీ కార్పొరేషన్ ఫైనాన్స్ నిధులను జగన్ ఇవ్వలేదు. అందుకే జగన్ దళిత ద్రోహిగా మారి ఓటమిపాలై అధికరణ కోల్పోయాడని విమర్శించారు. అనంతరం ఎస్సీ కార్పొరేషన్ నిధులకు విడుదల చేయాలని కోరుతూ కలెక్టర్ కార్యాలయ ఏవో కు వినతి పత్రాన్ని అందజేశారు.

# విధి నిర్వహణలో ట్రాఫిక్ ఎస్ఐ ఆకస్మిక మృతి

## కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎస్పీ

తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి

తిరుపతి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నందు ఎస్సై గా రెడ్డినాయక్ విధులు నిర్వహిస్తున్నారు. యధావిధిగా స్టేషన్లో విధులు నేర్పుతున్న సందర్భంలో



సిబ్బంది హుటాహుటున రుయా హాస్పిటల్ కి తరలించారు. చికిత్స అందుతూ ఎస్ ఐ రెడ్డి నాయక్ మృతి చెందారు. విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు వెంటనే రుయా ఆసుపత్రికి వెళ్లి ఎస్ఐ భౌతిక దేహానికి పుష్పమాలవేసి గౌరవ వందనం చేశారు. ఎస్ ఐ కుటుంబ సభ్యులను పరామర్శించి, పోలీస్ శాఖ అన్ని విధాలుగా మీకు అండగా నిలుస్తుందని ధైర్యాన్ని చెప్పారు. ఎస్ఐ రెడ్డి నాయక్ స్వస్థలం అన్నమయ్య జిల్లా, కె.వి పల్లి మండలం, జిల్లెల్లమంద పెద్ద తాండ గ్రామం. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కులశేఖర్ శాంతిభద్రతలు, డి.ఎస్.పి రామకృష్ణ చారి, ట్రాఫిక్ సీఐ చిన్న పెద్దయ్య ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

# ముగిసిన కెరీర్ కిక్ స్టార్టర్ ప్రోగ్రాం

తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి

ఇన్టర్నల్ క్వాలిటీ అష్యూరేన్స్ సెల్ స్టూడెంట్ అఫైర్స్ సంయుక్త ఆధ్వర్యంలో శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో గత నాలుగు రోజులుగా జరిగిన లింక్డ్ ఇన్ కెరీర్ కిక్ స్టార్టర్ ప్రోగ్రాం గత శుక్రవారంతో ఘనంగా ముగిసింది. ఐక్యూఏసీ డైరెక్టర్ ప్రొఫెసర్ త్రిపుర సుందరి, స్టూడెంట్ అఫైర్స్ డీన్ ప్రో.కాత్యాయని మాట్లాడుతూ విద్యార్థులందరూ లింక్డ్ ఇన్ ప్రొఫైల్స్ క్రియేట్ చేసుకోవాలన్నారు. ఈ డిజిటల్ ప్లాట్ ఫారం ద్వారా వివిధ కంపెనీల నిపుణులతో నెట్ వర్క్ ఏర్పాటు చేసుకుని, వృత్తిపరంగాఎదిగే




అవకాశాన్ని కల్పించే ఉద్దేశంతో గత నాలుగు రోజులుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. దీని ద్వారా విద్యార్థినులకు మంచి ఎక్సపోజర్ అందించిందని, ఈ సదవకాశాన్ని విద్యార్థులందరూ సద్వినియోగపరచుకొని వారి వారి నైపుణ్యాలను, అర్హతలను, ఆసక్తిని ఇండస్ట్రీస్ కి తెలియజేసి ఉద్యోగ అవకాశాలతో పాటుగా ఇంటర్న్షిప్ అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఆశాభావం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థినిలందరికీ లింక్డ్ ఇన్ వారు ఆరు నెలల కాంప్లిమెంటరీ ప్రీమియంను ఉచితంగా అందజేశారు. ఈ కార్యమానికి సహకరించిన ఫేస్ ప్రెప్, లింక్ డిన్ వారికి వర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రో.ఉమ, రిజిస్ట్రార్ ప్రో. రజనీ అభినందనలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎస్సీ వర్గీకరణ పై గత 30సంవత్సరాలనుండి మాదిగలు చేసిన పోరాటం ఫలితం

మైదుకూరు సూర్య వాస్తవం

గత 30సంవత్సరాలనుండి మాదిగలు చేసిన పోరాటం ఫలితంగా నిన్నటి రోజు సుప్రీం కోర్ట్ దర్మశానం ఎస్సి వర్గీకరణ పైన ఇచ్చిన తీర్పు ఎస్సి వర్గీకరణ కోసం అమరులయినా జాతి బిడ్డలకు అంకితం చేస్తున్నామని ఎపి



ఎమ్మార్పిస్ నాయకులు మిద్దె వెంకటరమణ మాదిగ తెలిపారు. ఈ సందర్భంగా మైదుకూరు బస్టాండ్ ఆవరణం దగ్గర ఉన్న డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ గారి విగ్రహానికి పూల మాల వేసి అనంతరం మాట్లాడుతూ గత 30సంవత్సరాలనుండి మాకు మద్దతుగా నిలబడిన యావత్తు మాదిగ ప్రజానీకానికి రాజకీయ పార్టీలకు, మేధావులకు, ఉద్యమ నాయకులకు ఉద్యమ నాయకులకు, మహిళలకు, విద్యార్థులకు, ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు పేరు పోగు వెంకటేశ్వర్ రావు మాదిగ వర్గం తరఫున పేరుపేరునా అందరికీ సామాజిక ఉద్యమ నమస్కారాలు తెలియజేస్తున్నామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి తప్పేట హరిబాబు, జిల్లా అధ్యక్షులు తప్పేట శివ, సంజీవనిల, నల్లల ఓబులేసు, ముల్లపాక నారాయణ, గోపి, నాగేశ్వరరావు, రవి, గురుమూర్తి, బ్రహ్మయ్య, మునేసు తదితరులు పాల్గొన్నారు.

# వంశీని అరెస్ట్ చేయలేదు..

## కృష్ణాజిల్లా ఎస్పీ వెల్లడి.

సూర్యవాస్తవం, గన్నవరం, ప్రతినిధి:

గన్నవరం టీడీపీ కార్యాలయం దాడి కేసులో వల్లభనేని వంశీని అరెస్ట్ చేసినట్లు వస్తున్న వార్తలు వాస్తవం కాదని కృష్ణా జిల్లా ఎస్పీ గంగాధర్ తెలిపారు. హైదరబాద్ నుండి గన్నవరంలోని తన ఇంటికి వచ్చిన వంశీని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు జరుగుతున్న ప్రచారంలో నిజం లేదన్నారు. అయితే గన్నవరం టీడీపీ కార్యాలయం దాడి కేసులో వంశీ అనుచరులను ఇద్దరిని గతంలోనే అరెస్ట్ చేయునట్లు ఎస్పీ తెలిపారు. వంశీ అనుచరులైన రమేష్ ను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచగా కోర్టు రిమాండ్ విధించిందన్నారు. ఇక మరో అనుచరుడు రౌడీ షీటర్ యూసఫ్ పఠాన్ ను కూడా పోలీసులు అరెస్ట్ చేసారన్నారు. కాగా యూసుఫ్ పఠాన్ ను శనివారం కోర్టులో హాజరు పరిచే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. కాగా ప్రస్తుతం వల్లభనేని వంశీ హైదరా బాద్ లో ఉన్నారా లేదా అనే స్పష్టమైన సమా చారం పోలీసుల వద్ద లేనట్టు తెలుస్తుంది.

# ఉన్నత విద్యకు ప్రభుత్వాలు తోడ్పాటు అందించాలి

## విట్ స్నాతకోత్సవంలో ఫౌండర్ జి.విశ్వనాథన్

తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి

దేశంలో గొప్ప మానవ వనరులు ఉన్నాయని, ఉన్నత విద్యతో మానవ వనరులు అభివృద్ధి చెందితే దేశం ప్రపంచంలో మంచి స్థానాన్ని సంపాదించడానికి వీలు కలుగుతుందని వేలూరు ఇన్స్ టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (విట్) వ్యవస్థాపక ఛాన్సలర్ డాక్టర్ జి. విశ్వనాథన్ పేర్కొన్నారు. శుక్రవారం విట్ క్రీడా ప్రాంగణంలో 39వ స్నాతకోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ 2047కి భారత్ అడ్వాన్స్డ్ కంట్రీగా ప్రపంచంలో గుర్తింపు సాధిస్తుందన్నారని, దేశంలో ఉన్న విశ్వవిద్యాలయాల్లో ఉన్నత విద్యను అభ్యసించే వారికి తగిన సహకారం అందివ్వకుండా ఎలా అడ్వాన్స్డ్ కంట్రీగా మారుతుందన్నారు. 40 ఏళ్ల విట్ ప్రస్థానంలో వేలాదిమంది విద్యార్థులు ఉన్నత విద్యను చదివి ప్రపంచ దేశాల్లో రాణిస్తున్నారన్నారు.

ఈ 39వ స్నాతకోత్సవం ద్వారా డిగ్రీలు పొందినవారు ఉద్యోగాలను సంపాదించి దేశం గర్వించదగ్గస్థాయికి వెళ్లడానికి తగిన ప్రక్షాళనలు చెయ్యాలని సూచించారు. దేశ జిడిపిలో ఉన్నత విద్య కోసం కేంద్ర ప్రభుత్వం తగినంత స్కాలర్షిప్ శాతాన్ని పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విట్ లో ప్రపంచంలోనే 71 దేశాలకు చెందినవారు, మనదేశంలోని 34 రాష్ట్రాలకు చెందిన 45వేల మంది విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారన్నారు. వీరందరికీ ప్రపంచ స్థాయి ప్రమాణాలతో విద్యాబోధన జరుగుతోందని, వారి వ్యక్తిగత లక్ష్యానికి తగిన సహకారం విట్ అందిస్తోందన్నారు. స్నాతకోత్సవానికి విశిష్ట అతిథిగా హాజరైన అసోచామ్ కర్ణాటక స్టేట్ డెవలప్మెంట్ కౌన్సిల్ చైర్మన్, టొయోటా ఇండస్ట్రీస్ ఇంజిన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ అడ్వైజర్ టి.ఆర్. పరశు రామన్ మాట్లాడుతూ ప్రస్తుతం అభివృద్ధిలో ఉన్న 15 టెక్నాలజీలను విద్యార్థులు క్రమశిక్షణతో అందిపుచ్చుకుంటే బావి భారత ఎదుగుదలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. భారతదేశంలో మానవ వనరులు అధికంగా ఉన్నా స్కిల్ డెవలప్మెంట్ కొరత ఉందన్నారు. రాబోయే దశాబ్ద కాలంలో భారతదేశం మ్యానుఫ్యాక్చరింగ్ రంగంలో తప్పకుండా




రానిస్తుందన్నారు. టీం వర్క్ ద్వారా విద్యార్థులు ఎంచుకున్న లక్ష్యాలను తప్పక చేరుకుంటారన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన నేషనల్ ఎడ్యుకేషనల్ టెక్నాలజీ ఫోరం చైర్మన్ ప్రొఫెసర్ అనిల్ డి. సహస్రబుదే భారత దేశ పూర్వీకులు అందించిన విధానాలను నేడు అభివృద్ధి చెందిన దేశాలు అవలంబిస్తున్నాయన్నారు. ఉన్నత విద్యకు తగిన ప్రాధాన్యత లభించినప్పుడు దేశం పురోగాభివృద్ధి సాధిస్తుందన్నారు. 39వ స్నాతకోత్సవంలో విట్ లో బ్యాచలర్ డిగ్రీలు, మాస్టర్ డిగ్రీలు, పీజీ, రీసెర్చ్ స్కాలర్స్ కు అతిథుల చేత డాక్టరేట్ పట్టాలను అందించారు. ఈ స్నాతకోత్సవంలో విట్ ఉపాధ్యక్షులు శంకర్ విశ్వనాథన్, డాక్టర్ శేఖర్ విశ్వనాథన్, డాక్టర్ జి.వి. సెల్వం, వైస్ ఛాన్సలర్ డాక్టర్ వి.ఎస్. కంచన భాస్కరన్, ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ పార్థసారథి మాలిక్, విట్ ప్రొఫెసర్లు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రౌడీషీటర్ కవ్వ సాయి దారుణ హత్య...

నంద్యాల (సూర్య వాస్తవం):

నంద్యాల పట్టణంలోని కర్నూలు చిత్తూరు జాతీయ రహదారి మసీద్ పురం మిట్ట వద్ద శుక్రవారం రౌడీషీటర్ దారుణ హత్యకు గురయ్యారు.సాయి అలియాస్ కవ్వను గుర్తుతెలియని వ్యక్తుల గ్యాంగ్ కత్తులతో నరికి హత్య చేశారు.కాగా హతుడు 2022లో నంద్యాల పట్టణంలో కానిస్టేబుల్ హత్య కేసులో ఏ వన్ ముద్దాయిగా ఉన్నారు. అప్పట్లో ఓ బ్యాగుల దుకాణం వద్ద తమను ప్రశ్నించాడని ఎస్ బి కానిస్టేబులును హతుడు తో పాటు మరో ముగ్గురు పట్టపగలు వెంటాడి హతమార్చారు. అప్పట్లో ఈ ఘటన నంద్యాల జిల్లాలో నే కాదు.. రాష్ట్రవ్యాప్తంగా



సంచలనగా మారింది. ప్రస్తుతం ఆ కేసులో నిందితులుగా ఉన్న అల్లూరి వెంకట సాయి అలియాస్ కవ్వ ను మరో రౌడీషీట్ గ్యాంగ్ నేడు హత్య చేసినట్లు పలు పుకార్లు వినిపిస్తున్నాయి. ఘటన స్థలం చేరుకున్న పోలీసులు.. ప్రస్తుతం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు సాగిస్తున్నారు.

# మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే కేఈ ఆర్థిక సాయం

పత్తికొండ టౌన్ (సూర్య వాస్తవం):

పత్తికొండ మండలం దూదేకొండ సమీపంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన



సురేష్, మణి కుటుంబాలకు ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు శుక్రవారం ఆర్థిక సాయం అందించారు. టిడిపి కార్యాలయంలో మృతుల కుటుంబాలను ఆయన పరామర్శించి మాట్లాడారు. ఒక్కో కుటుంబానికి రూ.50వేలు చొప్పున ఆర్థిక సాయం అందించారు. ప్రభుత్వం తరఫున ఆదుకునేందుకు ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. టిడిపి నాయకులు సాంబశివరెడ్డి, మనోహర్ చౌదరి కడవల సుధాకర్ తదితరులు ఉన్నారు.

# స్టోర్స్ లో అవినీతిపై లోతుగా విచారణ చేపట్టాలి : టీఎన్ఎస్ఎఫ్

తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి

గత వైసిపి ఐదేళ్ల పాలనలో శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఎస్వియూ స్టోర్స్, గ్యాస్ గోడౌన్ లో జరిగిన అవినీతి, అక్రమాలపై లోతుగా విచారణ జరిపించి అవినీతికి పాల్పడిన ఉన్నతాధికారులను కఠినంగా శిక్షించాలని టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ జనరల్ సెక్రెటరీ అశోక్, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ రామకృష్ణ నాయుడు డిమాండ్ చేశారు. శుక్రవారం ఎస్వీయూ రిజిస్ట్రార్ ఆచార్య మాదాల భూపతి నాయుడుకి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనివర్సిటీ స్టోర్స్ లో గత మూడు సంవత్సరములలో కొనుగోళ్లలో భారీ అవినీతి జరిగినదని ఆరోపించారు. బియ్యం, కందిపప్పు, కంప్యూటర్ స్టేషనరీ ఇంకా అనేక నిత్యావసర సరుకులు కొనుగుళ్లలో మార్కెట్ రేట్ కంటే ఎక్కువ ధరలతో కొనుగోళ్లు చేసి భారీగా కమిషన్ దండుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యూనివర్సిటీ స్టోర్స్ గ్యాస్ గోడౌన్ లో గ్యాస్ సీలిండర్లను అధిక ధరలకు బయట హెటిల్స్ కు సరఫరా చేసి కమిషన్ దండుకున్నారని ఆక్రోషించారు. గ్యాస్ గోడౌన్ లో ఎలక్షన్ కోడ్ అమలులో ఉండగా వారికి సంబంధించిన వ్యక్తులకు డైరెక్టర్ పోస్టులో నియమించడం అనైతికమన్నారు. స్టోర్స్ లో కొందరు ఉద్యోగాలను తీసేసి, వారికి కావలసిన వారిని లక్షల రూపాయలు తీసుకొని ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని ఆరోపించారు. స్టోర్స్ లో గాని గ్యాస్ గోడౌన్ లో గాని అవసరానికి ఉద్యోగులను నియమించాలంటే డైరెక్టర్, జిల్లా కోపరేటివ్ ఆఫీస్ నుంచి తప్పనిసరిగా అనుమతి తీసుకుని ఉద్యోగ నియామకాలు చేపట్టాలి. స్టోర్స్ లో, గ్యాస్ గోడౌన్ లో కొనుగోలు, అమ్మకాలకు సంబంధించి అకౌంట్స్ నిశితంగా పరిశీలిస్తే అక్కడ జరిగిన అతి పెద్ద అవినీతి,అక్రమాలు బయటికి పడే అవకాశం ఉందన్నారు. మార్కెట్ లో ఏ వస్తువు కొనాలన్నా పర్సన్ ఇంచార్జి కి అనుకూలంగా ఉన్న వ్యక్తులే మార్కెట్ కు వెళ్లి అధికారేట్లు కు బిల్లులు



తీసుకొనే లక్షలలో కమిషన్ దండుకున్నారు. స్టోర్స్ లో జరిగిన లావాదేవాలకు, గ్యాస్ గౌడౌన్ లావాదేవాలకు ఒక కమిటీని నియమించి, లోతుగా పరిశీలించినచో వారి అవినీతి అంత బయటకు వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత చంద్రగిరి ఉపాధ్యక్షుడు నాగేంద్రబాబు, నర్సోజి, భీమేష్, రవి, గణేష్, రాజా, రామాంజనేయులు పాల్గొన్నారు.

# రామాయపట్నం పోర్టు ను సందర్శించిన మంత్రులు, ఎమ్మెల్యేల బృందం

సూర్యవాస్తవం, నెల్లూరు ప్రతినిధి:

దేవాదాయ, ధర్మాదాయ శాఖమాత్యులు ఆనం రామనారాయణ రెడ్డి, రోడ్లు



మరియు భవనాల శాఖమాత్యులు బీసీ జనార్ధన్ రెడ్డి, టిడిపి జాతీయ ప్రధాన కార్య దర్శి బీద రవిచంద్ర, కందుకూరు శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వర రావు కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి లతో కలిసి రామాయపట్నం పోర్టును సందర్శించారు. ముందుగా పోర్టు స్థితిగతులు, చేపట్ట వలసిన పనులు తదితర అంశాలపై అధికారులతో సమీక్షించిన తర్వాత మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు పోర్టు ను సందర్శించారు. అనంతరం అనంతరం



మీడియా సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల కమిషనర్ సురేష్, మ్యారి టైం బోర్డు సీఈఓ ఆదిత్య, జిల్లా కలెక్టర్ ఆనంద్, డిప్యూటీ కలెక్టర్ పద్మావతి, కందుకూరు సబ్ కలెక్టర్ విద్యావతి మరియు జిల్లా, డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# బిందు సేద్యం రాయితీలు అందించండి

అమరావతి,ఆగస్ట్2 : రాష్ట్ర రైతుల కోసం వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు కీలక నిర్ణయం తీసుకున్నారు. రైతులకు తక్షణమే రాయితీపై బిందు సేద్యం అందించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. శుక్రవారం సచివాలయంలో రాయితీపై బిందు సేద్యం అమలుపై అధికారులతో మంత్రి అచ్చెన్న సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ నేపథ్యంలో తక్షణమే రిజిస్ట్రేషన్ ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేశారు. గత వైసీపీ ప్రభుత్వం రూ.1167 కోట్ల బకాయిలు పెట్టిందని తెలిపారు. జగన్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో బిందు సేద్యం నిర్వీర్యమైందన్నారు. దేశంలో ముందున్న రాష్ట్రాన్ని దేశంలోనే చివరి స్థానంలోకి జగన్ ప్రభుత్వం తీసుకెళ్లిందని విమర్శలు గుప్పించారు. కేంద్ర ప్రభుత్వం నాబార్డు ద్వారా అందించే బిందు సేద్యం ఫండ్ కూడా జగన్ ప్రభుత్వం సద్వినియోగం చేసుకోలేదన్నారు. రైతుల పట్ల వైసీపీ ప్రభుత్వం తీవ్ర కక్ష పూరిత ధోరణి అవలంభించిందన్నారు. ఎన్డీయే ప్రభుత్వం రైతులకు, రైతు శ్రేయస్సు కోసం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు.



# రాహుల్ గాంధీ కుట్టిన చెప్పులకు భారీ గిరాకీ

ఢిల్లీ (సూర్య వాస్తవం):

ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఇటీవల యూపీలోని సుల్తాన్పూర్లో ఓ చెప్పులు కుట్టే వ్యక్తిని కలిశారు. ఆయన బాధలు విని చెప్పులు కుట్టేందుకు ప్రయత్నించారు. ఇప్పుడు వాటికి డిమాండ్ పెరిగిందట.ఆ చెప్పుల కోసం రూ. 10 లక్షలు ఇచ్చేందుకు ఓ వ్యక్తి ఆఫర్ చేయగా తాను తిరస్కరించానని దుకాణ యజమాని తెలిపారు.రాహుల్ రాక తర్వాత తన జీవితం మారిపోయిందని, గౌరవం పెరిగిందని చెప్పారు.

## ఎస్సీ వర్గీకరణ పై హర్షం వ్యక్తం చేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

నార్పల సూర్య వాస్తవం:
ఎస్సీ వర్గీకరణ గురించి సుప్రీంకోర్టు అనుకూలంగా తీర్పు ఇవ్వడం పట్ల మండల ఎమ్మార్పీఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం నార్పల నాలుగు రోడ్ల కూడలి లోని అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసే ప్రదేశం నుంచి ర్యాలీగా డప్పు దరువుల మధ్య నార్పల పంచాయతీ కార్యాలయంలో ఉన్న అంబేద్కర్ విగ్రహంకు




పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ నాయకులు పుల్లప్ప, హనుమంతు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని మందకృష్ణ మాదిగ నాయకత్వంలో అలుపెరగని పోరాటం చేయడం వల్లనే నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సుప్రీంకోర్టు తీర్పును అంగీకరించి ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మాదిగ ఉపకులాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే కేఈ ఆర్థిక సాయం

పత్తికొండ టౌన్ (సూర్య వాస్తవం):
పత్తికొండ మండలం దూదేకొండ సమీపంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సురేష్, మణి కుటుంబాలకు ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు శుక్రవారం ఆర్థిక సాయం అందించారు. టిడిపి కార్యాలయంలో మృతుల కుటుంబాలను ఆయన పరామర్శించి మాట్లాడారు. ఒక్కో కుటుంబానికి రూ.50వేలు చొప్పున ఆర్థిక సాయం అందించారు. ప్రభుత్వం తరఫున



ఆదుకునేందుకు ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. టిడిపి నాయకులు సాంబశివరెడ్డి, మనోహర్ చౌదరి కడవల సుధాకర్ తదితరులు ఉన్నారు.

## అనంతపురంలో విషాదం..

### హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు గుండెపోటుతో మృతి

అనంతపురం క్రైమ్ ( సూర్య వాస్తవం):
అనంతపురంలో విషాదం నెలకొంది. ఓ హెడ్ కానిస్టేబుల్ విధులలో ఉండగా గుండెపోటుతో ప్రాణాలు కోల్పోయారు. హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు కానిస్టేబుల్‌గా తన కెరీర్‌ను ప్రారంభించి, హెడ్ కానిస్టేబుల్ దాకా ఎదిగారు. అయితే శుక్రవారం నాడు ఉదయం విధులలో ఉండగా తనకు ఛాతీలో నొప్పి వస్తుందని సహచర సిబ్బందికి తెలిపాడు. దీంతో అతన్ని హుటాహుటిన చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించగా, అప్పటికే



మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. గుండెపోటు వల్లే కానిస్టేబుల్ ప్రాణాలు కోల్పోయాడని తెలిపారు. హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు మృతి పట్ల ఎస్పీ కేవీ మురళీకృష్ణ సంతాపం ప్రకటించారు. కానిస్టేబుల్ కుటుంబానికి అండగా ఉంటామని ఎస్పీ తెలిపారు. హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు తన విధులను చిత్తశుద్ధితో నిర్వర్తించేవారని స్పష్టం చేశారు.

## పార్లమెంటరీ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలి

ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):
పార్లమెంటరీ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సుధాకర్ మాదిగ డిమాండ్ చేశారు. గురువారం ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు వెలువరించిన నేపథ్యంలో శుక్రవారం ఆయన ఆధ్వర్యంలో స్థానిక పాత బస్టాండ్ సమీపంలోని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు నిర్వహించారు. అనంతరం సుధాకర్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం గత 30 సంవత్సరాల పోరాటంలో అమరులైన వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు కల్పిస్తేనే ఎస్సీ వర్గీకరణ ఫలాలు సఫలీకృతం అయినట్లని తెలిపారు. ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని, కోర్టు ఆర్డర్లు, ఆర్డినెన్స్ లు, జీవోలు ఇవ్వడంతో ఒరిగేదేమీ లేదన్నారు. రానున్న ఎన్నికలలో ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారం కోల్పోయిన పక్షంలో వీటికి విలువ వుండదని, ఈ తరుణంలో రానున్న పార్లమెంట్ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలనే డిమాండ్ తో 9వ తేదీన తాము గతంలో ఎస్సీ వర్గీకరణ కోసం తలపెట్టిన ఛలో డిల్లిని కూడా కొనసాగిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర యువసేన నాయకులు సాకే నారాయణ స్వామి మాదిగ, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు రాజేశ్వరి, రాష్ట్ర మహిళా కార్యదర్శి మద్దిలేటమ్మ, ఎమ్మార్పీఎస్ నాయకులు రాజేష్, దాసు, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## క్షతగాత్రులను పరామర్శించిన ఎమ్మెల్యే కందికుంట

### మృతుల కుటుంబాలకు లక్ష ఆర్థిక సాయం

కదిరి ఆగస్టు 2 (సూర్య వాస్తవం)
తలుపుల మండలం బట్రేపల్లి చెందిన కూలీలు పులివెందుల సమీపంలో



నామాల గొంది వద్ద శుక్రవారం ఉదయం ఆటో లారీ ఢీకొనడంతో ఇరువురు మహిళలు మృతి చెందగా, పదిమంది కూలీలు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని కడప రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ప్రమాద ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. అనంతరం కడప రిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించి దగ్గరుండి వైద్యులతో మాట్లాడారు. మెరుగైన వైద్య సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యే వైద్యులను కోరారు. మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ లక్ష రూపాయలు ఆర్థిక సాయం ప్రకటించారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని



భరోసా కల్పించారు. అనంతరం ఎమ్మెల్యే కందికుంట మాట్లాడుతూ ఆటో ప్రమాదంలో తలుపుల మండలం బట్రేపల్లికి చెందిన ఇద్దరు కూలీలు మృతి చెందడం తో పాటు మరో పదిమంది తీవ్రంగా గాయపడటం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. తాను లక్ష రూపాయలు మృతులకుటుంబాలకు అందజేయడంతో పాటు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి బాధిత కుటుంబాలకు సహాయం చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు . ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లి రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరమన్నారు.

## ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ మండలి ఆధ్వర్యంలో ఎస్సీల వర్గీకరణకు సానుకూలంగా అత్యున్నత న్యాయస్థానం తీర్పుపై హర్షం..

### గుత్తిలో అంబేద్కర్ విగ్రహం వద్ద సంబరాలు..

గుత్తి ఆగస్ట్ 2 ( సూర్య వాస్తవం )
పట్టణం లో ఏపీఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం సంబరాలు నిర్వహించారు. పట్టణంలో పత్తికొండ రోడ్డు కూడలిలో వద్ద రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం లచ్చానుపల్లి రోడ్డులో ఉన్న బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏపీఎంఆర్పీఎస్ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అంజన ప్రసాద్ మాట్లాడుతూ ఎస్సీల వర్గీకరణకు సానుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు రావడంతో చారిత్రాత్మకం పేర్కొన్నారు. అలాగే ఎస్సీల 59 ఉపకులాలకు వర్గీకరణతో న్యాయం జరుగుతుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఏపీఎమ్మార్పీఎస్ గౌరవ అధ్యక్షుడు జి.రామదాసు, ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ మండలి జిల్లా అధ్యక్షులు రమేష్ నాయకులు కరిడికొండ రాము, కాశీరావు, కోటేశ్వరరావు జి.నాగార్జున, ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ మండలి జిల్లా అధ్యక్షులు ఎం. రమేష్, లాలెప్ప, హమాలీ రామాంజి, ముని, రాజేష్,హరి, శివ,రోహిత్, హరి,



కన్నప్ప,అంజి,చెట్నెపల్లి వీరాంజి ఉబిచర్ల ఓబులేసు రాజపురం రామాంజి ఆటో అంజి కొత్తపేట రాముడు తదితరులు పాల్గొన్నారు.

## సమయపాలన పాటిస్తూ గమ్యం చేరుకోవాలి

ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):
సమయ పాలన పాటిస్తూ గమ్యం చేరుకోవాలని ప్రముఖ ఇన్స్పిరేషనల్ స్పీకర్ నాగప్రసాద్ సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని లింగాపురం లో వున్న సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ కళాశాల నందు నూతనంగా ప్రవేశం పొందిన డిప్లొమా, ఇంజనీరింగ్ మరియు లేటరల్




ఎంట్రి విధ్యార్థులకు ఓరియెంటేషన్ ప్రోగ్రామ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగన్ రవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ ఇన్స్పిరేషనల్ స్పీకర్ నాగప్రసాద్ విచ్చేశారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ మన ఏకైక లక్ష్యం గమ్యన్ని చేరుకోవడమని, సమయపాలన పాటిస్తూ సమయాన్ని వృథా చేయకుండా పెట్టుబడిగా వినియోగించుకోవాలని జీవితంలో ప్రేరణ అనేది ప్రతి ఒక్కరికి అవసరం అని అన్నారు. సమస్యలను మరియు విజయాలను ఒకే ఉద్దేశ్యంతో ఎదుర్కుంటూ ఎల్లపుడు మరియు అన్న విధ్యాలుగా మంచి చేయడం, ముఖ్యమైన విషయాలను గుర్తుంచుకోవాలని అన్నారు.
ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తమ కళాశాల నందు 860 మంది విధ్యార్థిని, విధ్యార్థులు ప్రవేశం పొందటం ఆనందకరమన్నారు. 2009లో స్వల్ప సంఖ్యలో ప్రారంభమయిన కళాశాల 2016 నుండి నిరంతర అభివృద్ధి చెందుతూ నేడు 2000 మంది విద్యార్థులతో కొనసాగుతున్నా మని వివరించారు. కళాశాల ఛైర్మన్ బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో విద్యార్థి దశ చాలా ముఖ్యమైనదని, ఈ దశలో మనం తీసికొనే నిర్ణయాలను బట్టి భవిష్యత్ నిర్ణయించుడుతుందని అన్నారు. కరస్పాండెంట్ వీరకళ్యాణ్ రెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణ మరియు భాధ్యతలు అలవర్చుకొని జీవితంలో ముందుకు సాగాలని సూచించారు. కళాశాల వైస్ ప్రెసిడెంట్ వీర కుమార్ రెడ్డి విధ్యార్థులకు శుభాకాంక్షలు తెలయజేశారు. అనంతరం ఫ్లాష్ మాబ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర రెడ్డి, హెచ్ఓడిలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ సభ్యత్వ నమోదుపై ప్రజల నుండి విశేష స్పందన

ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం): జనసేన పార్టీ సభ్యత్వ నమోదుపై ప్రజల నుండి విశేష స్పందన లభించిందని ప్రొద్దుటూరు జనసైనికులు తెలిపారు. శుక్రవారం పట్టణంలోని విజయకుమార్ కూడలిలోని టిబి కాంప్లెక్స్ సమీపంలో ప్రజల సమక్షంలో జనసేన పార్టీ 4వ విడత సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన పార్టీ సభ్యత్వం 500 రూపాయలు చెల్లించి పొందితే 5 లక్షల భీమా తో పాటు 50,000 రూపాయల ప్రమాద భీమా సౌకర్యం లభిస్తుందని ప్రజలకు వివరించి సభ్యత్వాలు చేశారు. ప్రజలు కూడా సభ్యత్వ నమోదు కార్యక్రమంలో విరివిగా పాల్గొని జనసేన పార్టీ సభ్యత్వం పట్ల ఎంతో ఆసక్తి చూపించి సభ్యత్వం చేసుకుని విజయవంత%శీ% చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు జనసైనికులు ప్రసాద్ రామాజి, పత్తి శివా కళ్యాణ రెడ్డి, జీలన్ బాషా, సంజీవ రాయుడు, లక్షుమయ్య, షోయబ్ అహ్మద్, నరేంద్ర, రామారావు, విజయ్ కళ్యాణ్, సుధీర్, మురళి, లక్ష్మణ్ సింగ్, మరియ రంగస్వామి జనసేన కార్యకర్తలు మెగా అభిమానులు పాల్గొన్నారు.



## పాఠశాలలలో "పోషకాల తోట" కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేయాలి

### జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్

రాయచోటి సూర్య వాస్తవం:
పాఠశాలలలో పోషకాలతోట కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేయాలని జిల్లా సంయుక్త కలకల ఆదర్శ రాజేంద్రన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం రాయచోటి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు పాఠశాలలలో "పోషకాలతోట" (న్యూట్రిషన్ గార్డెనింగ్) కార్యక్రమం పై వ్యవసాయ, ఉద్యానవనం, ఐసిడిఎస్, అటవీ, ఎన్ఆర్ఈజీఏ, తదితర శాఖల అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలలో సొంతంగా ఆహారాన్ని ఉత్పత్తి చేసుకునే నైపుణ్యాన్ని పెంపొందించుకునే ఒక ప్రత్యేక కార్యక్రమం అని, పోషకాలను సొంతంగా ఉత్పత్తి చేసుకోవచ్చని పిల్లలకు తెలిపే మంచి కార్యక్రమం అన్నారు. ఈ కార్యక్రమం పై నెలవారి సమావేశాన్ని పెట్టుకొని సమీక్షరించాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా ఉన్న కృషి విజ్ఞాన కేంద్ర అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి కావలసిన విత్తనాలు, పోషకాలు, ఎరువులు, వంటివి అందజేసేటట్లుగా ప్రణాళిక రూపొందించుకోవాలని ఆదేశించారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ఉద్దేశించి మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి కావలసిన విత్తనాలు తదితర అంశాలపై సహాయాన్ని అందించాలన్నారు. వ్యవసాయ, ఉద్యానవన, ఐసిడిఎస్, అటవీశాఖ, ఎన్ఆర్ఈజీఏ, తదితర శాఖలన్నీ సమన్వయంతో పనిచేసే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి, పిడి ఐ సి డి ఎస్, అటవీ, ఎన్ఆర్ఈజీఏ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



## తూమకుంటలో దారుణం..

- 8 ఏళ్ల చిన్నారిని కొట్టిచంపి.. పూడ్చిన పెదనాన్న
- ఘటన స్థలాన్ని పరిశీలన చేసిన అడిషనల్ ఎస్పి విష్ణు

**శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం రూరల్ మండలం తూముకుంటలో శుక్రవారం దారుణ సంఘటన చోటు చేసుకుంది. అభం శుభం ఎరుగని అనిత అనే 8 ఏళ్ల చిన్నారిని వరసకు పెదనాన్న కావాల్సిన వ్యక్తి, అతి దారుణంగా కొట్టి, చంపి, పెన్నా నది ఇసుకమేటల్లో పూడ్చిపెట్టిన హృదయ విదాయకర సంఘటన ఆ గ్రామస్తులను కంటతడి పెట్టించింది.**

హిందూపురం ఆగస్టు 2 సూర్య వాస్తవం :
వివరాల మేరకు హిందూపురం రూరల్ మండలానికి చెందిన మంజుళను పరిగి మండలం బీచగానిపల్లికి చెందిన నాగేంద్రకు ఇచ్చి వివాహం చేశారు. మూడు రోజుల క్రితం కాన్పుకు కోసం అక్క ఇంటికి వచ్చింది. ఇది ఇల ఉండగా వరుసకు పెదవాన్నా అయిన గంగాధర్ శుక్రవారం మాయ మాటలు చెప్పి చిన్నారి అనితను గ్రామ సమీ సంలోని పెన్నా నదిలోకి తీసుకెళ్లాడు. అక్కడ ఏమి జరిగిందో ఏమో తెలియదు గాని అనీతను దారుణంగా హత్య చేసి పెన్నా నది. ఇసుక మేటల్లో పూడ్చి పెట్టాడు. ఇంటికి వచ్చి న గంగాధర్ ను పాప కోసం ఆరా తీశారు. సరైన సమదానం చెప్పక పోవడంతో అనుమానం వచ్చి హిందూపురం రూరల్ అప్ గ్రేడ్ స్టేషన్ లో తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు.






దీంతో తీగా లాగితే డొంక కదిలినట్లు చిన్నారిని హత్య, ఇసుక మేటల్లో పూడ్చినట్లు విచారణలో తేలింది. దీంతో వెంటనే సిఐ శ్రీనివాసులు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలన చేశారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పి వస్తున్నట్లు స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చారు. అయితే జిల్లా అడిషనల్ ఎస్పి విష్ణు వెంటనే సంఘటన స్థలానికి వెళ్లి పరి శీలన చేశారు. చిన్నారి అనితను అత్యచారం, బయటకు ఎక్కడా వస్తోందో అన్న భయంతో చిన్నారిని హత్య చేసి, శవాన్ని మాయం



చేయడానికి ఇసుక మేటల్లో శవాన్ని పూడ్చిన ట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. నిందితుడు గంగాధర్ గత పదేళ్ల కాలంలో ఇద్దరు మహిళలను ఇదే తరహాలో దారుణ హత్య చేశాడు. నాగరత్నమ్మ అనే 70 ఏళ్ల వృద్ధురాలి ని బండరాలతో కొట్టి చంపేశాడు. అది విధంగా హనుమక్క అనే మహిళను రాత్రి సమయంలో మాయమాటలు చెప్పి చెరువులోకి తీసుకెళ్లి అత్యాచారం చేసి దారుణంగా కొట్టి చంపేశాడు. ఈ రెండు కేసుల్లో గంగాధర్ ప్రధాన నింధితుడిగా ఉన్నాడు. పై కేసుల్లో ఒక కేసు కొట్టి వేశారు. మరో కేసులో ముద్దాయిగా ఉన్నాడు. నిందితుడు బెయిల్ పై వ చ్చాడు. తాజాగా వరసకు కూతురు కావలసిన అనితను దారుణంగా చంపి నదిలో పాతిపెట్టిన ఘటన పోలీసుల్లో సైతం కలవరపరుస్తుంది. సమాచారం తెలుసుకున్న పోలీసుల: 3 ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి, సైకో గంగాధర్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రెవెన్యూ అధికారుల సమక్షంలో శవాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమి. త్తం శవాన్ని హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే అనిత ను. రేప్ చేసి హత్య చేశాడా...? లేదా సైకోగా హత్య చేశాడా అనే విషయాలు పోలీసుల దర్యాప్తుల గో తేలాల్సి ఉంది. అయితే జిల్లా ఎస్పి ఈ కేసును చాల సిరియస్ గా తీసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తోంది.

## శాకంబరీ దేవిగా దర్శనమిచ్చిన చాముండేశ్వరి అమ్మవారు

ప్రొద్దుటూరు (సూర్య వాస్తవం): స్థానిక వైఎంఆర్ కాలనీలోని సత్యనారాయణ స్వామి దేవాలయంల వున్న శ్రీ చాముండేశ్వరి అమ్మవారికి ఆషాడ మాసం చివరి శుక్రవారాన్ని పురస్కరించుకుని శాఖంబరి అలంకారము నిర్వహించారు. ప్రాతఃకాలం నుండే అమ్మవారికి వివిధ రకాల కూరగాయలతో, పుష్పాలతో అలంకరించి భక్తుల సందర్శనార్థం అవకాశం కల్పించారు. అదేవిధంగా సాయంత్రం శ్రీ చాముండేశ్వరి అమ్మవారికి సామూహికంగా మహిళా భక్తుల చేత వడి బియ్యం సేవ, చీర, సారా, సామూహిక లలితా సహస్ర పారాయణ నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదము స్వీకరించారు.



## గోశాలను సందర్శించిన గజల్ శ్రీనివాస్

సిద్దవటం సూర్యవాస్తవం
సిద్దవటం మండలంలోని మోదిన్ సాహెబ్ పల్లె సమీపంలోని ఆవుల మారెమ్మ గుట్టపైన రేవూరి వెంకట నరసింహ స్వామి ఏర్పాటు చేసిన గోశాలను శుక్రవారం హిందూ భారత్ సేవ్ టెంపుల్ చైర్మన్ గజల్ శ్రీనివాస్ సందర్శించారు. అ న ం త ర ం గోశాలలో కొలువైన ఈ శ్వ ర ు ని దర్శించుకున్నారు. ఆయన మాట్లాడుతూ గోశాలలో 41 అడుగులు గోమాత విగ్రహాన్ని ఏర్పాటు చేసి భక్తులు గిరి ప్రదక్షణ చేసే విధంగా ఏర్పాటు చేస్తామని చెప్పారు. గోశాలకు నూతనంగా షెడ్డు కూడా నిర్మిస్తామన్నారు



## ఆగస్టు 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలు

### – ఐసిడిఎస్ సూపర్వైజర్లు వరలక్ష్మి, సౌజన్య

దువ్వూరు, సూర్య వాస్తవం :
ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ప్రతి సంవత్సరం ఆగస్టు ఒకటో తేదీ నుంచి 7వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని ఐసిడిఎస్ దువ్వూరు సెక్టార్ సూపర్వైజర్ వరలక్ష్మి, గుడిపాడు సెక్టార్ సూపర్వైజర్ సౌజన్య లు





తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని ఎర్రబెల్లి గ్రామం, చింతకుంట పంచాయతీలోని అరుంధతి నగర్ లోని అంగన్వాడి కేంద్రంలలో తల్లులకు తల్లిపాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.
ఐసిడిఎస్ దువ్వూరు సెక్టార్ సూపర్ వైజర్లు వరలక్ష్మి, సౌజన్య లు మాట్లాడుతూ పుట్టిన బిడ్డ నుంచి బిడ్డకు ముర్రిపాలు తాపాలని ఆ పాలు బిడ్డకు అమృతం లాంటివని వారు అన్నారు. ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే తాపించాలని వారు తల్లులకు సూచించారు. ప్రతి బిడ్డకు తల్లిపాలు తాపించడమే సంకల్పంతో అంగన్వాడి కార్యకర్తలు పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం జాస్మిన్, సచివాలయ మహిళా పోలీస్ శ్రీలేఖ, అంగన్వాడీ కార్యకర్తలు కులాయమ్మ, రమాదేవి, లక్ష్మీ నరసమ్మ, సుగుణ, ఆశా కార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు.

## సారూ కాస్త పట్టించుకోండి

### కూలిపోడానికి సిద్ధంగా విద్యుత్ స్తంభం

### ఎంతమందికి ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు

రాయచోటి సూర్య వాస్తవం:
రాయచోటి డివిజన్ ప్రాంతంలోని వీరబల్లి మండలం ఈడిగ పల్లెకు సమీపాన తూర్పు పల్లిలో విద్యుత్ సమయం గత కొంతకాలంగా కూలేందుకు సిద్ధంగా ఉందని ఎంతమంది విద్యుత్ అధికారులకు తెలిపిన ప్రయోజనం లేదని సారు కాస్త పట్టించుకోండి అంటూ ఆ పల్లె వాసులు వాపోతున్నారు వర్షం వచ్చినా ఫోను డ్యామేజ్ కావడంతో విద్యుత్ షాక్ తో పాటు ఇంటిపై కూలిపోయే ప్రమాదం ఉందని వెంటనే సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు చొరవ తీసుకొని విద్యుత్ స్తంభాన్ని మార్చాలని లేనట్లయితే తమకు ప్రమాదం ఉందని ఆ పల్లె లోని పోలు సమీపాన ఉన్న ప్రజలు వాపోతున్నారు



## తెలుగుగంగ పంటకాలువల

### ఆక్రమణలతో ప్రాజెక్టులో నీరున్న ఆయుకట్టు రైతుకు నీరుఅందని పరిస్థితి

మైదుకూరు సూర్య వాస్తవం
కడప జిల్లాలోని తెలుగు గంగ ప్రాజెక్టు ఎస్ ఆర్ వన్, ఎస్ ఆర్ టు బ్రహ్మం సాగర్ లో ఆయికట్టు పరిధిలోఉన్న పంట కాలవలు ఆక్రమణ గురై ఎక్కడికక్కడ పూడ్చి వేయడంతో గత సంవత్సరం ప్రాజెక్టులో నీరు ఉన్న ఆయకట్టు రైతు పైరు పండించుకోలేని పరిస్థితి ఏర్పడిందని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆక్రమణ గురైన పంట కాలవలను తవ్వి లైనింగ్లు వేసి ఆయకట్టు రైతులు ఆదుకోవాలని రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షుడు ఏవి.రమణ అన్నారు. మైదుకూరులో రైతు సేవా సమితి నాయకులు రైతులతో కలిసి ఆయన మాట్లాడుతూ తెలుగు గంగ ప్రాజెక్టు ద్వారా ప్రజలకు నీరు తెచ్చేందుకు కృషి చేసిన మాజీ ముఖ్యమంత్రి లు ఎన్టీ. రామారావు, వైయస్ రాజశేఖర్ రెడ్డి కృషి గత పది సంవత్సరాలుగా రాష్ట్రాన్ని పాలించిన ముఖ్యమంత్రిలు ప్రాజెక్టుపై పర్యవేక్షణ లేకపోవడంతో ఎక్కడికక్కడ పంట కాలువలు ఆక్రమణ గురై పూడ్చి వేయడంతో ప్రాజెక్టులోనీరు ఉన్న ఆయకట్టు రైతులు ప్రాజెక్టులో నీరు ఉన్న వినియోగించుకోలేక పోతున్నారని ప్రస్తుతం పాలిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తెలుగు గంగ ప్రాజెక్టుపై ప్రత్యేక దృష్టి పెట్టి ఆక్రమణ గురైన పంట కాలువలను తవ్వి లైనింగ్ లు వేసి రైతులను ఆదుకోవాలని రమణ అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు రామ్మోహన్, రాజా, సుబ్బరాయుడు, రామాంజనేయరెడ్డి, షామీర్ భాష, గుర్రప్ప, పుష్పరాజ్, చౌక్కాం సంజీవ రాయుడు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## రాజోలు నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు కృషి చేస్తా

### – కేసీ కెనాల్ కు నీరు విడుదల – ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్

దువ్వూరు, సూర్య వాస్తవం: రైతుల కల రాజోలి నిర్మాణం. రాజోలి ప్రాజెక్టును పూర్తి చేసేందుకు కృషి చేస్తామని మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం రాజోలి నుంచి కేసి కాలువకు సాగు. నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ రాజోలు ప్రాజెక్టు నిర్మాణం రైతుల కల అని అన్నారు. అలాంటి బ్రహుత్తర ప్రాజెక్టును పూర్తి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. మైదుకూరు నియోజకవర్గం లో 92 వేల ఎకరాలకు సాగునీరు అందించే ఈ ప్రాజెక్టు నిర్మాణం ఎంతో ఆవశ్యకతతో కూడి ఉందని తెలిపారు.రాజోలు నుంచినీటిపారుదలో 51 వేలకు పైగా ఎకరాలకు సాగునీరు అందుతుందని తెలిపారు. రాజోలి టెండర్ పేరు చెప్పి వైసీపీ నాయకులు ఇసుకని అమ్ము కున్నారని ఆరోపించారు. గతంలో వైఎస్. రాజశేఖర్రెడ్డి, వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి లు ముఖ్యమంత్రులుగా కేవలం శిలావలశాలకే పరిమితమైందని విమర్శించారు.పండుగ వాతావరణం మధ్య నీటిని విడుదల చేశారు. తెలిపారు. జపాన్ నుంచి నిధులు తీసుకుని వచ్చి కాలువను ఆధునీకరించిన గొప్ప పాలకుడు చంద్రబాబు నాయుడు అని పుట్టా సుధాకర్ యాదవ్ తెలిపారు. కార్యక్రమంలో నీటిపారుదల శాఖ అధికారులు, తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షులు ధనపాల జగన్ మోహన్, దువ్వూరు మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ బోరెడ్డి వెంకట రమణారెడ్డి, టిడిపి నాయకులు పాపినేని రాంబాబు, కారపురెడ్డి సంజీవరెడ్డి, తాహర్



హుస్సేన్, కమ్ము బాయ్ గారి హుస్సేన్ షా, తదితరటిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ పై గత 30సంవత్సరాలనుండి మాదిగలు చేసిన పోరాటం ఫలితం

### డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూల మాల

మైదుకూరు సూర్య వాస్తవం
గత 30సంవత్సరాలనుండి మాదిగలు చేసిన పోరాటం ఫలితంగా నిన్నటి రోజు సుప్రీం కోర్ట్ దర్మశానం ఎస్సి వర్గీకరణ పైన ఇచ్చిన తీర్పు ఎస్సి





వర్గీకరణ కోసం అమరులయినా జాతి బిడ్డలకు అంకితం చేస్తున్నామని ఎపి ఎమ్మార్పిస్ నాయకులు మిద్దె వెంకటరమణ మాదిగ తెలిపారు. ఈ సందర్భంగా మైదుకూరు బస్టాండ్ ఆవరణం దగ్గర ఉన్న డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ గారి విగ్రహానికి పూల మాల వేసి అనంతరం మాట్లాడుతూ గత 30సంవత్సరాలనుండి మాకు మద్దతుగా నిలబడిన యావత్తు మాదిగ ప్రజానీకానికి రాజకీయ పార్టీలకు, మేధావులకు, ఉద్యమ నాయకులకు ఉద్యమ నాయకులకు, మహిళలకు, విద్యార్థులకు, ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు పేరు పోగు వెంకటేశ్వర్ రావు మాదిగ వర్గం తరపున





పేరుపేరునా అందరికీ సామాజిక ఉద్యమ నమస్కారాలు తెలియజేస్తున్నామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి తప్పేట హరిబాబు, జిల్లా అధ్యక్షులు తప్పేట శివ, సంజీవనిల, నల్లల ఓబులేసు, ముల్లపాక నారాయణ, గోపి, నాగేశ్వరరావు, రవి, గురుమూర్తి, బ్రహ్మయ్య, మునేసు తదితరులు పాల్గొన్నారు.

## 13 నెలలుగా జీతాలు ఇవ్వలేదని ఉద్యోగుల కంటతడి..

### మదనపల్లె మెడికల్ కళాశాల ఎదుట జీడీఏ ల నిరసన..

మదనపల్లె క్రైమ్ సూర్య వాస్తవం న్యూస్ :
మదనపల్లె మెడికల్ కళాశాలలో జీడీఏ ( జెంద్రల్ డ్యూటీ అటెండర్స్ ) లుగా పనిచేస్తున్న ఉద్యోగులకు 13 నెలలుగా జీతాలు అందడం లేదని శుక్రవారం ఆస్పత్రి ఎదుట బాదితులు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం ఎఫ్ ఎన్ ఓ అమరావతి ఆధ్వర్యంలో జరిగింది. నిరసన అనంతరం వారు మాట్లాడుతూ... జీతాల కోసం పలుమార్లు మదనపల్లె, అన్నమయ్య జిల్లా అధికారులకు తమ గోడును చెప్పుకున్నా ఇంత వరకు పట్టించుకోవడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మల్లికార్జున అనే ఉద్యోగి భావొద్వేగానికి లోనాయ్యడు. భార్య పిల్లలతో మదనపల్లెకు వచ్చిన మాకు, అద్దె ఇంట్లో ఉంటుండడం వల్ల మాకు కుటుంబం గడవడం కష్టంగా మారి పస్తులతో కాలం వెళదీస్తున్నామని కంట తడి పెట్టాడు. అస్పత్రిలో 18 మంది జీడీఏ (జెంద్రల్ డ్యూటీ అటెండర్స్ ) బాధలపై ఇప్పటి కయినా ఉన్నతాధికారులు స్పందించి వెంటనే జీతాలు మంజూరు చేసి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయమై అస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ ఎంఎస్ రాజు మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ నుండి డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కు మారినప్పటి నుండి జీతాలు పడటం లేదని చెప్పారు. లోపం ఎక్కడుందో గుర్తించి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.



## గ్రామాల్లో అతిసారపై అవగాహన సదస్సులు

మండలంలోని రెడ్డిచెరువుపల్లి పంచాయతీ పరిధి కాలేకుంట్లపల్లి గ్రామంలో అతిసార(వాంతులు, విరేచనాలు), మలేరియా, డెంగ్యూ వ్యాధులపై శుక్రవారం వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య విస్తరణాధికారి టి.వి రమణ మాట్లాడుతూ.. ప్రతి శుక్రవారం గ్రామాల్లో డ్రై డేగా పాటించాలని సూచించారు. డ్రమ్ముల్లో, తొట్టెల్లో, బిందెలలో ఉన్న వీటి పారవేసి శుభ్రం చేయాలని సూచించారు. మంచినీటిని కాల్చి చల్లార్చి తాగాలని చేతులు తరుచూ శుభ్రం గా ఉంచుకోవాలని వరించారు. ఈగలు వాలిన ఆహార పదార్థాలు తినరాదని, వేడిగా ఉన్న ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలని చెప్పారు. వాంతులు, విరేచనాలు కాగానే ఓ. ఆర్.ఎస్ ద్రావణం తాగాలని వెల్లడించారు. పిల్లలకు రేచనాలైతే.. వెంటనే ఆరోగ్య కార్యకర్తను సంప్రదించాలని వరించారు. ఇందుకు ఆరోగ్య కార్యకర్తలు అందించే మాత్రలు మింగి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని స్పష్టం చేశారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రధానంగా నిలువ ఉంచిన ఆహార పదార్థాలను తినరాదని వెల్లడించారు. అదే విధంగా బయట శుభ్రం లేని ఆహార పదార్థాలను తినడం మానేయలని తెలిపారు.



ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది జయరాం, దివ్య, శైలజ, సరస్వతి, అక్కులమ్మ, గాయత్రి, ఈశ్వరమ్మ, మంగమ్మ, ఇంజనీరింగ్ సహాయకురాలు లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలు శిశువుకు అమృత తుల్యం

లక్కిరెడ్డిపల్లి సూర్య వాస్తవం
తల్లి పాలు శిశువుకు అమృత తుల్యంతో సమానమని అంగన్వాడి టీచర్ రేష్మ భాను పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆగస్టు 1 నుంచి 7వ తారీకు వరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్నారని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా లక్కిరెడ్డిపల్లి మండల సిడిపిఓ పద్మావతి ఆదేశాల మేరకు శుక్రవారం పెట్రోల్ బంక్ పరిధిలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ రేష్మ భాను మాట్లాడుతూ నవజాత శిశువులకు తల్లిపాలు శ్రేష్టమని, ఆరు నెలల వరకు తల్లిపాలు పట్టించాలని తెలిపారు.బిడ్డ పుట్టిన గంటలోపే తల్లి ముర్రుపాలు పట్టించడం కీలకమని పేర్కొన్నారు.ఈ పాలు బిడ్డకు దివ్య ఔషధం లాంటిదని లేకుంటే అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొనవలసి వస్తుందని తెలిపారు.ఈనెల 7 వరకు నిర్వహించే తల్లిపాల వారోత్సవాలను గర్భిణీ స్త్రీలు బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ దాధ్ భి, గర్భిణీ స్త్రీలు, పిల్లలు,తదితరులు పాల్గొన్నారు.



## ఉరి వేసుకుని మహిళ ఆత్మహత్య

మదనపల్లె క్రైమ్ సూర్య వాస్తవం న్యూస్ :
ఉరి వేసుకుని మహిళ ఆత్మ హత్య చేసుకున్న సంఘటన గురువారం మదనపల్లెలో జరిగింది. ఘటనపై ఒకటో పట్టణ సీఐ ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. సత్యసాయి జిల్లా, ఎన్ పి కుంట మండలం, వెలిచలమలకు చెందిన దంపతులు రామాంజులరెడ్డి ఉషారాణి (38) లు 15 ఏళ్ల క్రితం మదనపల్లె కు వలస వచ్చారు. రెడ్డీస్ కాలనీ లో ఉంటూ బట్టల దుకాణం నడుపుకుంటున్నారు. వీరికి కుమార్తె వివర్ణ(18), కుమారుడు రూపేష్(13) లు ఉన్నారు. కొంతకాలంగా వ్యాపారం సక్రమంగా జరగకపోవడంతో కుటుంబంలో సమస్యలు మొదలయ్యాయి. భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరిగేవి. ఈ క్రమంలో రాత్రి భర్త రామాంజుల రెడ్డి, కుమారుడు రూపేష్ లు టీవీ చూస్తుండగా తనకు చాలా తలనొప్పిగా ఉంది పడుకుంటానని చెప్పి బెడ్ రూమ్ లోకి వెళ్లి తలుపేసుకుంది. ఎంతసేపటికి రాకపోవడంతో భోంచేసుందుకు పిలిచారు. ఎంతకూ పలకకపోవడం డోర్ తట్టగా గడియ పెట్టుకుంది. దీంతో బలవంతగా డోర్ ను బద్దలకొట్టి తెరిచి చూడగా ఫ్యాన్ కు ఉరేసుకొని మృతి చెందింది. భర్త పోలీసులకు సమాచారం అందించి మృతదేహాన్ని స్థానిక సర్వజన బోధన ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు ఒకటవ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## రెడ్యం వెంకటరెడ్డి మృతికి రెడ్యం సోదరులు సంతాపం

### కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పిన రెడ్యం సోదరులు

### అంత్యక్రియల్లో పాల్గొన్న రెడ్యం సోదరులు

మైదుకూరు సూర్య వాస్తవం
మైదుకూరు నియోజకవర్గం లోని ఖాజీపేట మండలం బి. కొత్త పల్లె పంచాయతీ బి. కొత్త పల్లె గ్రామానికి చెందిన రెద్య%శీ% వెంకట రెడ్డి (66) అనారోగ్యం తో గురువారం సాయంత్రం వారి స్వగృహంలో మృతి చెందారు.వైసిపీ నేత, ఏపీ ఎస్ ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెద్య%శీ% వెంకట సుబ్బారెడ్డి, వైసిపీ నేత, కేసీ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ రెద్య%శీ% చంద్రశేఖర్ రెడ్డి లు శుక్రవారం ఉదయం వారి



స్వగృహంలో బి. కొత్త పల్లె లో రెద్య%శీ% వెంకట రెడ్డి మృత దేహ%శీ% పై పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించితీవ్ర సంతాపం వ్యక్త పరిచారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. వారికి కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వరుడు ధైర్యం, స్థైర్యం, మనో నిబ్బరాన్ని ఇవ్వాలని ప్రార్థించినట్లు రెద్య%శీ% సోదరులు తెలిపారు. అనంతరం రెద్యం సోదరులు అంత్యక్రియల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో వైసిపి జిల్లా కార్యదర్శి గంగిరెడ్డి నాగిరెడ్డి , వైసిపి నేత రెద్య%శీ% శివారెడ్డి తో పాటు పలువురు వైసిపి నేతలు వెంకటరెడ్డి బంధువులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగ సారథ్యంలో 30 ఏళ్లుగా సాగిన పోరాటం ఘనవిజయం

### డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర విజయోత్సవం తో మాదిగలందరూ కలిసి బిజెపి నాయకులతో పండుగ వాతావరణం

మైదుకూరు సూర్య వాస్తవం
మందకృష్ణ మాదిగ సారథ్యంలో 30 ఏళ్లుగా సాగిన పోరాటం నిన్నటీ సుప్రీంకోర్టు ఏడుగురు జడ్జిల ధర్మాసనం తీర్పు తో ఘన విజయాన్ని సంతరించుకున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ బిజెపి మైదుకూరు నియోజకవర్గ కన్వీనర్



మాచనూరుసుబ్బరాయుడు కు మిఠాయిలు తినిపిస్తు కైపు భాస్కర్ మాదిగస్థానిక మైదుకూరు పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహం దగ్గర విజయోత్సవం తో మాదిగలందరూ కలిసి బిజెపి నాయకులతో పండుగ వాతావరణం నెలకొల్పడం జరిగింది . ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బిపి ప్రతాప్ రెడ్డి , ఎంఎస్పీ సీనియర్ నాయకులు సంజీవ్ మాదిగ జై చంద్ర మాదిగ ఎడిసి లక్ష్మయ్య మాదిగ ఓబన్న మాదిగ,జీవన్ మాదిగ కార్యకర్తలు పాల్గొని ఘనవిజయాన్ని పురస్కరించుకోవడం జరిగింది.

## మదనపల్లె డిఎస్పీగా కొండయ్య నాయుడు

మదనపల్లె క్రైమ్ సూర్య వాస్తవం న్యూస్ :
మదనపల్లె డిఎస్పి గా కొండయ్య నాయుడు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. విజయవాడ డిజిపి కార్యాలయంలో ఉన్న ఆయన బదిలీపై మదనపల్లెకు వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న డిఎస్పి ప్రసాద్ రెడ్డి బదిలీపై విజయవాడ డిజిపి కార్యాలయంలో రిపోర్ట్ చేశారు. ఈ సందర్భంగా నూతన డిఎస్పీ కొండయ్యనాయుడు మాట్లాడుతూ డివిజన్ లోని పోలీసు అధికారులందరి సహకారంతో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు. ప్రజల మనోభావాలకు అనుగుణంగా ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తామన్నారు. పోలీసులకు ప్రజలు, ప్రజా పాలకులు సహకరించాలని కోరారు. ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇదిలా ఉండగా మదనపల్లె లో రెండు వారాల క్రితం సబ్ కలెక్టర్ కార్యాలయ దహన ఘటన కేసు డిఎస్పి కి సవాల్ గా మారనుంది.



## తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష : ఎమ్మెల్యే షాజహాన్ బాషా

మదనపల్లె సూర్య వాస్తవం న్యూస్ :
తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష అని మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాష తెలిపారు. మదనపల్లి ఐసిడిఎస్ కార్యాలయంలో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలు జరిగాయి. ఈ





కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ... బిడ్డకు తల్లిపాలు ఇవ్వడం వలన ఎన్నో రకాల ప్రయోజనాలు చేకూరుతా యన్నారు. తల్లిపాలు ఇవ్వడం వల్ల బిడ్డకు అతిసార, మధు మేహం, స్థూలకాయం వంటి జబ్బులు దరికి చేరవన్నారు. బిడ్డకు తల్లిపాలు పట్టడం వల్ల పరిపూర్ణ ఆరోగ్యం లభిస్తుందన్నారు. ఆరు నెలలు తల్లిపాలు తాగిన బిడ్డ సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని తెలియజేశారు. దీంతోపాటు తల్లి కూడా ఆరోగ్యంగా ఉంటుందన్నారు. బిడ్డకు పాలిచ్చిన తల్లికి రొమ్ము, అండాశయ, గర్భాశయ క్యాన్సర్లు రావని, బరువు పెరగరని తెలియజేశారు. కాబట్టి తల్లి అయిన ప్రతీ ఒక్కరు బిడ్డకు ఖచ్చితంగా ఎన్నో ప్రయోజనాలు సమకూరే తల్లిపాలు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాయకత్వ లక్షణాలు పెంచడం ధ్యేయం

తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి

విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు పంచడం ద్వారా దేశం, సమాజం పట్ల బాధ్యతాయుతంగా మెలుగుతారని ప్రధానోపాధ్యాయురాలు గ్లోరి దేవ ప్రియ చెప్పారు. కరకంబాడి అమరరాజా విద్యాలయంలో స్టూడెంట్ కౌన్సిల్ ఎన్నికలు 2024-25వ సంవత్సరానికి శుక్రవారం నిర్వహించారు. ఈ




సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు గ్లోరి దేవ ప్రియ మాట్లాడుతూ విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందితే దేశం, సమాజం పట్ల బాధ్యతతో మెలుగుతారన్నారు. ఇదే అంశాన్ని దృష్టిలో ఉంచుకుని అమరరాజా విద్యాలయం మొదటి నుంచి చక్కటి ప్రణాళికతో ముందుకెళ్తోందని గుర్తుచేశారు. ఎన్నికల నిర్వహణ, ఓటు హక్కు వినియోగం పట్ల విద్యార్థులకు అవగాహన వస్తే పటిష్టమైన ప్రజాస్వామ్య వ్యవస్థ ఏర్పాటౌతుందన్నారు. ఈ ఎన్నికలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జీవో నెంబర్ 77 రద్దు చేయాలి

### జిల్లా కలెక్టర్ కు ఎన్ఎస్ యుఐ విద్యార్థి సంఘం అభినందనలు

తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి

జీవో నెంబర్ 77ను రద్దు చేసి విద్యార్థుల ను ఆదుకోవాలని ఎన్ ఎస్ యు



ఐ విద్యార్థి సంఘం నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర ను ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెన్నే మల్లికార్జున ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛని అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జెన్నే మల్లికార్జున మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ హయాంలో ప్రైవేటు పీజీ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు 2019-24 వరకు జీవో నెంబర్ 77 ద్వారా ఫీజు రీఎంబర్స్మెంట్ రద్దు చేశారన్నారు. దీంతో నిరుపేద విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై ప్రత్యేక చొరవ తీసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి జీవో నెంబర్ 77ను రద్దుచేసి విద్యార్థులకు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ తిరుపతి జిల్లా కార్యదర్శి మన్సూర్, హేమాద్రి విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహిద్దాం : జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర

తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి

78వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పక్కాగా ఏర్పాట్లు చేసి ఘనంగా నిర్వహిద్దామని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ పిలుపునిచ్చారు.
శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్, జెసి శుభం బన్సల్, నగరపాలక సంస్థ కమిషనర్ నారపురెడ్డి మౌర్య, డిఆర్ఓ పెంచల కిషోర్ లతో కలిసి ఆగస్ట్ 15న నిర్వహించనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సంబంధించి అధికారులతో సమన్వయ సమావేశం






నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఈ నెల ఆగస్ట్ 15న పోలీసు పెరేడ్ గ్రౌండ్ నందు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్ల పూర్తి పర్యవేక్షణ ఆర్డీఓ చేయాలని సూచించారు. పెరేడ్ గ్రౌండ్ నందు బందోబస్తు, జెండా వందనం, వేదిక అలంకరణను, కవాతు ఏర్పాట్లను పోలీస్ శాఖ, తుడా వారు వివిధ అంశాల సమన్వయంతో ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. సీటింగ్ ఏర్పాట్లను అర్బన్ తహశీల్దార్, విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమ నిర్వహణ డిఈఓ చూడాలని, ప్రథమ చికిత్స కేంద్రం అత్యవసర వైద్య సేవల ఏర్పాట్లను డిఎంఅండ్ హెచ్ఓ, పారిశుద్ధ్యం, త్రాగునీరు వసతి ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్, గ్రామీణ నీటి సరఫరా ఎస్.ఈ ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలపై స్టాల్స్ శకటాలను వివిధ శాఖలు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలోని పలు శాఖలు సాధించిన ప్రగతి నివేదిక తయారీ, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ను సమాచార శాఖ పర్యవేక్షించాలని తెలిపారు. ఇండిపెండెన్స్ డే ఏర్పాట్ల కొరకు కేటాయించిన పనులను ఎలాంటి లోపాలు లేకుండా సంబంధిత శాఖలు సక్రమంగా నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డీఓ నిశాంత్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేద్దాం

### కూటమి శ్రేణులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగండి

### అధికారుల సమీక్షలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం దిశానిర్దేశం.

పిచ్చాటూరు, సూర్య వాస్తవం ప్రతినిధి.

సత్యవేడు నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా అధికారులు, కూటమి ప్రభుత్వానికి చెందన ప్రజాప్రతినిధులు, పార్టీల





శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే కోనేటి ఆది మూలం పిలుపునిచ్చారు.శుక్రవారం పిచ్చాటూరు ఎం.కే.టి మహల్ లో సత్యవేడు నియోజకవర్గం లోని 7 మండలాలకు చెందిన ఎంపీడీఓ లు, పంచాయితీ రాజ్,ఆర్ డ బ్ల్యూ ఎస్,ఆర్ అండ్ బి,ఇరిగేషన్ శాఖల ఇంజనీరింగ్ అధికారులు, పశువైద్య, విద్యుత్, వ్యవసాయ శాఖ అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజలకు ఉపయోగపడే టి పి కోట రోడ్డు, దాసుకుప్పం బైపాస్ రోడ్డు, అరణీయార్, కాళంగి ప్రాజెక్టుల ఆధునికీకరణ పనులు పూర్తి చేయడానికి కృషి చేస్తామన్నారు.ప్రధానంగా అధికారులు,కూటమి ప్రభుత్వ స్థానిక నేతలతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని సూచించారు.అనంతరం వరదయ్యపాలెం టీడీపీ మండల అధ్యక్షుడు యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ,లో ఓల్టేజ్, త్రాగునీరు,పారిశుద్ధ్యం,రోడ్డు మరమత్తులు తదితర విషయాలపై ప్రత్యేక ద్రుష్టి పెట్టాలని,మిగిలిన సంక్షేమ విషయాలు మండల కార్యాలయంలో కూటమి నేతల సమక్షంలో తెలియజేస్తామని అన్నారు.పిచ్చాటూరు మండల తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇన్చార్జి ఇలంగోవన్ రెడ్డి మాట్లాడుతూ వెంగలత్తూరు-పెన్నాలూరు పేట డబుల్ రోడ్డు విస్తరణ ప్రతిపాదన దశలోనే ఉందని సభదృష్టికి తెచ్చారు.అలాగే తులసికృష్ణాపురం లో నూతన విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం, జైకా నిధులతో అరణియార్ కట్టను ఆధునికీకరణ పనులు చేపట్టాలని ఇలంగోవన్ రెడ్డి కోరారు.నారాయణవనం నుండి ప్రవహించే అరుణా నది లో రంగునీళ్ళు వదలకుండా కాపాడుకోవాలని టిడిపి సీనియర్ నేత భాస్కర్ కోరారు.కేవీబి పురం మండలంలో చెరువులు మరమ్మత్తులు చేయాలని,పాడైన వంతెనలు,రోడ్లు నిర్మించాలని మండల పార్టీ అధ్యక్షులు రామాంజులు నాయుడు అధికారులకు సూచించారు.నాగలాపురం మండల టిడిపి అధ్యక్షులు టిపి కోట రోడ్డు తో పాటు వరదలకు కొట్టుకు పోయిన ద్వారకానగర్ వంతెన నిర్మాణం చేపట్టాలన్నారు.సత్యవేడు టిడిపి అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఆక్రమణకు గురైన స్మశానాల సమస్యను పరిష్కరించాలని, రోడ్లు తాగునీరు వంతు మౌలిక వసతులు కల్పించాలని సభ దృష్టికి తెచ్చారు.బుచ్చినాయుడు కండ్రిగ మండల పార్టీ అధ్యక్షులు సుధాకర్ నాయుడు మాట్లాడుతూ బి.ఎన్ కండ్రిగ నుండి సూళ్లూరుపేట వరకు రోడ్డును డబల్ రోడ్డుగా విస్తరణ పనులు చేపట్టాలని,విద్యుత్తు సమస్యలను పరిష్కరించాలని అధికారులను కోరారు.
ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈ ఈ మదన గోపాల్ తో పాటు ఎంపీడీఓ లు, పంచాయితీ రాజ్,ఆర్ డ బ్ల్యూ ఎస్,ఆర్ అండ్ బి,ఇరిగేషన్ శాఖల ఇంజనీరింగ్ అధికారులు, పశువైద్య,విద్యుత్,వ్యవసాయ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు,ఎన్ డి ఏ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డ్రై డే పాటిస్తే వ్యాదులు దూరం : కమిషనర్

తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి

ప్రతి ఫ్రైడే డ్రై డేను పాటించడం ద్వారా విష జ్వరాలు, వ్యాదులు ప్రబలకుండా ఉంటాయని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జూలై 1 నుండి జూలై 31 వరకు స్టాప్ డయేరియా కార్యక్రమన్ని నిర్వహిస్తున్న విషయం విదితమే. అందులో భాగంగా శుక్రవారం గిరిపురంలో నిర్వహిస్తున్న డ్రై కార్యక్రమాన్ని కమిషనర్ పరిశీలించారు. పరిసరాల పరిశుభ్రత, ఫ్రైడే డ్రై డే ద్వారా వ్యాదులు ఎలా అరికట్టవచ్చని ప్రజలకు కమిషనర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యతగా పరిసరాల పరిశుభ్రత, డ్రై డే వంటివి పాటించడం వలన డయేరియా, చికెన్ గున్యా, మలేరియా డెంగ్యూ వంటి విష జ్వరాలు దరిచేరవన్నారు. దోమల లార్వా వారం రోజులు పాటు ఉంటుందని, వారంలో ఒక్కరోజు డ్రై డే పాటించడం దోమల లార్వాలు చనిపోతాయన్నారు. తద్వారా విష జ్వరాలు ప్రబలకుండా ఉంటాయన్నారు. కావున ప్రజలు ప్రతి శుక్రవారం డ్రై డే పాటిస్తూ నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. అలాగే తాగిన వాటర్ బాటిల్స్, టెంకాయ చిప్పలు, వినియోగించాలని ఫ్రిజ్, వాషింగ్ మెషీన్, టైర్లు వంటివి ఇంటి పరిసరాల్లో ఉండకుండా, అందులో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి రోజూ కాచిన నీరు



తాగడం ఆరోగ్యానికి సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, శానిటరీ సూపర్ వైజర్స్ చెంచయ్య, ఆరోగ్యశాఖ సిబ్బంది, మేస్త్రిలు పాల్గొన్నారు.

## క్రికెట్ స్టేడియంను అందుబాటులోకి తీసుకురండి : కమిషనర్ ఎన్.మౌర్య

తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి

నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో గొల్లవానిగుంట వద్ద ఏర్పాటు చేస్తున్న క్రికెట్ స్టేడియంలో మౌలిక వసతులు, అన్ని పనులు పూర్తి చేసి



క్రీడాకారులకు అందుబాటులోనికి తీసుకురావాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. నగర పరిధిలోని నాలుగు ప్రాంతాల్లో పునః ప్రారంభోత్సవానికి సిద్ధం చేస్తున్న అన్నా క్యాంటీన్లలో జరుగుతున్న మరమ్మత్తులు పనులను శుక్రవారం ఇంజినీరింగ్ అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. అలాగే కచ్చపి ఆడిటోరియం, ఇండోర్ స్టేడియం, గొల్లవాని గుంట వద్ద ఏర్పాటు చేస్తున్న క్రికెట్ స్టేడియం నిర్మాణ పనులను కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ క్రీడాకారులకు అనుగుణంగా క్రికెట్ స్టేడియం, ఇండోర్ స్టేడియంలో వసతులు కల్పించాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. కచ్చపి ఆడిటోరియంను పరిశీలించి కళాకారులు తమ ప్రదర్శనలు ఇచ్చేందుకు వీలుగా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. అందరికీ అందుబాటులో ఉండేలా ధరలు నిర్ణయించి, నిర్వహణ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. నగరంలో నాలుగు చోట్ల ఏర్పాటు చేస్తున్న అన్నా క్యాంటీన్లులో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించిన నాల్గవ తేదీ సాయంత్రానికి అన్ని పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ మోహన్, స్మార్ట్ సిటి జనరల్ మేనేజర్ చంద్రమౌళి, మునిసిపల్ ఇంజినీర్ వెంకట్రామి రెడ్డి, డి.ఈ.లు మహేష్, శ్రావణి, రాజు, ఏఈకాం ప్రతినిధి బాలాజీ, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి ఉన్నారు.

## మహిళ వర్సిటీలో మత్తు పదార్థాలను నివారించాలి : విద్యార్థి సంఘాలు విసికి వినతి

తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి

శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో మత్తు పదార్థాలను నివారించి విద్యార్థులను సన్మార్గంలో నడిపేందుకు కృషి చేయాలని వైయస్సార్ విద్యార్థి విభాగం, భారతీయ దళిత విద్యార్థి సేన విద్యార్థి సంఘాల నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం మహిళా వర్సిటీ వీసీ ప్రొఫెసర్ వి. ఉమ ను మర్యాదపూర్వకంగా కలిసి వినతి అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నేతలు మాట్లాడుతూ యూనివర్సిటీలో మద్యం మత్తు




పదార్థాలు పట్ల విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహించి, కౌన్సిలింగ్ సెంటర్ల ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు.
సిగ్గీ, జొమోటో ద్వారా ఆహార పదార్థాలను అనుమతి నిరాకరించాలని, ఎవరైతే మత్తు పదార్థాలకు అలవాటై ఉన్నారో వాళ్ళందర్నీ గుర్తించి ప్రత్యేకంగా కౌన్సిలింగ్ ఇవ్వాలని కోరారు. అలాగే స్రవంతి, గాయత్రి హాస్టల్లు విద్యార్థులు మరుగుదొడ్లు సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గత కొంతకాలంగా మెస్ లో విద్యార్థులకు ఆహారం విద్యార్థులకు సరిపోక ఇబ్బందులు పడుతున్నారని, మెస్ చార్జీలు పెంచడం వంటి సమస్యలని పరిష్కరించాలని కోరారు. తక్కువ మెస్ ఛార్జీలకి నాణ్యమైన పౌష్టికాహారాన్ని విద్యార్థులకు అందించాలని, విద్యార్థులకు ఏ సమస్య లేకుండా మౌలిక సదుపాయాలు కల్పించాలని వీసీకి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ విద్యార్థి విభాగం ఎస్ వి యూనివర్సిటీ అధ్యక్షుడు మన్నం ప్రేమ్ కుమార్, భారతీయ దళిత విద్యార్థి సేన వ్యవస్థాపకుడు కొండ యుగంధర్, బీడీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెడి ప్రసాద్, జిజేఎస్ వ్యవస్థాపకుడు మహేంద్ర నాయక్, ఏపీ వీహెచ్ఎస్ జిల్లా అధ్యక్షుడు రూకేష్, విద్యార్థి నాయకులు ముని, నరేష్, సాయి, దినేష్ పాల్గొన్నారు.

# దశాబ్దాల నిరీక్షణకు తెర

### ఎస్సీ వర్గీకరణకు పచ్చ జెండా ఊపిన సుప్రీంకోర్టు

### ఎస్సీ వర్గీకరణ న్యాయబద్ధమైనదేనని తెలిపిన అత్యున్నత న్యాయస్థానం

### 30 ఏళ్ల యినా న్యాయమే గెలిచిందంటూ ఎమ్మార్పీఎస్ నేతల సంబరాలు

కుప్పం ఆగస్టు 2 (సూర్య వాస్తవం) చిత్తూరు జిల్లా

ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు అనుకూల తీర్పు ఇవ్వడం పై కుప్పంలోఎమ్మార్పీ ఎస్ నాయకులు గురువారం సంబరాలు జరుపుకున్నారు.
బాణాసంచా కాల్చి, పాలాభిషేకాలు చేస్తూ ప్రజలకు మిఠాయిలు పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఎస్సీ వర్గీకరణకు అవిరాల కృషి చేసిన ప్రధాని నరేంద్ర మోడీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.సుప్రీంకోర్టు తీర్పు మాదిగ అమరవీరులకు అంకితమని వెల్లడించారు.దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ఈరోజు ఎస్సీ వర్గీకరణ అంశాన్ని ఏడు మంది న్యాయమూర్తుల ధర్మాసనం సమర్థించడంపై ఎమ్మార్పీఎస్, ఎంఎస్ పి నియోజకవర్గ ఇన్చార్జ్ రాజ్ కుమార్ మాదిగ,ఎమ్మార్పీఎస్ చిత్తూరు జిల్లా అధ్యక్షుడు ప్రకాష్ మాదిగల, మున్సిపాలిటీ ఇంచార్జ్ డీకేపల్లి మురుగేష్ లు తమ హర్షం వ్యక్తం చేశారు అనంతరం వారు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నేతల ఆధ్వర్యంలో కుప్పం బస్టాండ్ కూడలిలో ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి గజమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. భారీ ఎత్తున బాణాసంచా పేలుస్తూ ఎస్సీ వర్గీకరణ సమర్థించిన సుప్రీంకోర్టు తీర్పుపై మిఠాయిలు పంచిపెట్టుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు దేవరాజు మాదిగ పాల్గొన్నారు.అనంతరం పాలతో భారత రాజ్యాంగ నిర్మాత విగ్రహానికి పాలాభిషేకం చేస్తూ గజ మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు, అనంతరం మహాజన నేత మందకృష్ణ మాదిగ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తూ "జై మాదిగ జై మందకృష్ణ మాదిగ" అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగబద్ధమని 2000 సంవత్సరం డిసెంబర్ 5వ తారీఖున సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ రాష్ట్రాలు చేసే అధికారం లేదని వర్గీకరణ కొట్టివేయడంతో 30 ఏళ్ల నుండి పట్టు వదలని విక్రమార్కుడి లా ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ చేసిన పోరాటం ఫలితమే ఈరోజు ఎస్సీ వర్గీకరణ సాక్షాత్కారమైందని అన్నారు. అందుకు సహకరించిన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అసలు ఎస్సీ వర్గీకరణ మొదట అమలు చేసింది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడని 2000వ సంవత్సరం నుంచి 2004 వరకు అమలు చేయడంతో దాదాపు 30 వేల ఉద్యోగాలు మాదిగలకు రావడం జరిగిందని తెలిపారు మళ్లీ ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, తెలంగాణ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి లాంటి ముఖ్యమైన నాయకులకు జాతీయావత్తు రుణపడి ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో, శాంతిపురం మండలం సీనియర్ నాయకులుపాపన్న మాదిగ,రవీంద్ర మాదిగ,మహిళా అధ్యక్షురాలు శాంతి, సోషల్ మీడియా అధ్యక్షుడు సతీష్ మాదిగ, వీణ మాదిగ, శిల్పా మాదిగ, చిన్న ఓబులు మాదిగ జయరాం మాదిగ, నాయన పల్లి రాజా మాదిగ, కృష్ణ పల్లి గంగాధరం,అత్యధిక సంఖ్యలో మహిళలు, ఎంఆర్పిఎస్, ఎంఎస్ పి నాయకులు పాల్గొన్నారు.

## హోంగార్డ్ కుటుంబానికి ఎస్పీ చేయూత

### ఉద్యోగంతో ఆ కుటుంబానికి ఆదరణ

తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి

విధి నిర్వహణలో మృతి చెందిన హోంగార్డుల సేవలను గుర్తించి వారి కుటుంబాలను ఎస్పీ భరోసా కల్పించారు. ఉన్నతాధికారులతో మాట్లాడి మృతి చెందిన హోంగార్డు కుటుంబంలో ఒకరికి కారుణ్య నియామకం ద్వారా ఉద్యోగ అవకాశం కల్పించి మానవత్వం చాటుకున్నారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో



ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఎం మోహన్ భార్య కవితకు హోంగార్డు నియమిస్తూ నియామక పత్రాన్ని జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బారాయుడు అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విధులకు సంబంధించి పోలీసు ఉద్యోగం విలువలను నేటి సమాజంలో నడుచుకోవాల్సిన తీరును వారికి వివరించారు. కుటుంబ ఆధారం కోసమో లేదా జీతం తెచ్చిపెట్టే ఒక ఉద్యోగం కోసమే కాక ప్రజలకు సేవ చేస్తున్నామనే భావంతో విధులు నిర్వహించాలని సూచించారు. ఉద్యోగంలో చేరే మొదటిరోజు ఎంతటి ఉత్సాహంతో విధులకు హాజరు అవుతారో అదే ఉత్సాహం చివరి వరకు కొనసాగాలని కోరారు. సమాజంలో పోలీసు విభాగానికి ఉన్న విలువలను కాపాడుతూ, తమ కర్తవ్యాన్ని నిబద్ధతతో నిర్వహించాలన్నారు. జిల్లా ఎస్పీ ఇచ్చిన సలహాపై వారు స్పందిస్తూ విధి నిర్వహణలో రాజీపడమని, సమాజంలో పోలీస్ విలువలను ఇనుమడింప చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ వెంకట్రావు పరిపాలన, ఆర్ఐ రమణారెడ్డి వెల్ఫేర్ పాల్గొన్నారు.

## కాలం చెల్లిన కథతో ..తిరగబడరసామీ !

గతవారం 'పురుషోత్తముడు' అంటూ పలకరించిన రాజ్‌తరుణ్ ఈ శుక్రవారం 'తిరగబడరసామీ' అంటూ ప్రేక్షకుల ముందుకు వచ్చారు. ప్రస్తుతం తెలుగు చిత్ర పరిశ్రమలో రాజ్‌తరుణ్ వ్యక్తిగత జీవితం, వివాదాలు హాట్‌టాపిక్. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో బ్యాక్ టు బ్యాక్ వచ్చిన ఈ చిత్రం ఎలా ఉందన్న ఆసక్తి కలుగుతోంది.

గిరి (రాజ్‌తరుణ్) చిన్నప్పుడే అమ్మానాన్నలకు దూరమవుతాడు. అనాథలా పెరిగి పెద్దవుతాడు. తనలా కుటుంబాలకు దూరమైన వాళ్లని వెతికిపట్టుకుని తల్లిదండ్రులకు అప్పగించడమే పనిగా పెట్టుకుంటాడు. అలా అతని పేరు అందరికీ తెలిసిపోతుంది. ఓ టీవీ ఇంటర్వ్యూలో గిరిని చూసిన శైలజ (మాల్వి మల్హోత్రా) దగ్గరవుతుంది. ఆ తర్వాత ఇద్దరూ ప్రేమలో పడతారు. పెళ్లితో ఒక్కటవుతారు. ఇంతలో కొండారెడ్డి (మకరంద్ దేశ్‌పాండే) ముఠా శైలజ కోసం వేట మొదలుపెడుతుంది. గిరి గురించి తెలుసుకుని అతన్ని కూడా పిలిపించి శైలజని వెతికి పెట్టాలని లేదంటే ప్రాణాలతో ఉండవని బెదిరిస్తాడు. తన భార్య శైలజ రూ.2 వేల కోట్ల ఆస్తికి వారసురాలని తెలిశాక గిరి ఏం చేశాడు? ఇంతకీ శైలజకీ, కొండారెడ్డికీ సంబంధ మేమిటి? తన భార్యని కాపాడుకోవడం కోసం గిరి ఏం చేశాడు? తదితర విషయాలతో కథ సాగుతుంది. ఒకవైపు వెబ్‌సిరీస్‌లు కట్టి పడేస్తున్నాయి. మరోవైపు లార్జర్ దేన్ లైఫ్ తరహా భారీ సినిమాలు థియేటర్లలో వారానికొకటి సందడి చేస్తున్నాయి. వీటి మధ్య పరిమిత వ్యయంతో కూడిన సినిమా




చూడాలంటే అందులో ఏదో ప్రత్యేకత ఉండి తీరాల్సిందే. కథ, కథనాల్లో కొత్తదనం.. హాస్యం.. హృద్యమైన భావోద్వేగాలో ఇలా ప్రేక్షకుడిని కట్టిపడేయాల్సిన అంశం ఉండాలి. మూసధోరణిలో సాగే సినిమాలకైతే ఎప్పుడో మంగళం పాడేశాడు నవతరం ప్రేక్షకుడు. అది ప్రతిసారీ రుజువవుతున్నా ఇంకా ఆ తరహా ప్రయత్నాలు కొనసాగుతూనే ఉన్నాయి. 'తిరగబడర సామీ' కూడా ఆ తాను ముక్కే. ఊహకు అందే కథ, కథనాలతో ఏ దశలోనూ ఆసక్తిని రేకెత్తించదు ఈ సినిమా. ప్రేక్షకుడి మనసును తాకే భావోద్వేగాలు, కాసేపు కాలక్షేపాన్నిచ్చే హాస్యం కానీ మచ్చుకైనా కనిపించవు. యువ జంట నటించిన సినిమా కదా, సరదా సన్నివేశాలు, ప్రేమ నేపథ్యమేదైనా ఉంటుందేమో అని ఆశిస్తే అదీ భంగపాటే. కొండారెడ్డి ముఠా వేట, హీరో హీరోయిన్ల పరిచయ సన్నివేశాలు, ఆ తర్వాత ప్రేమ, పెళ్లి... ఇలా సాదాసీదాగా సాగుతుంది చిత్రం. విరామం ఎపిసోడ్ కూడా ప్రేక్షకుడు ఊహించిందే. విరామం తర్వాత శైలజని కొండారెడ్డి ముఠా నుంచి కాపాడుకోవడం కోసం హీరో వేసే ఎత్తుగడలు, ఆమె నేపథ్యంతో సాగే కొన్ని సన్నివేశాలు పర్వాలేదనిపించినా, ఆ తర్వాత మళ్లీ మామూలే. కొండారెడ్డి ముందుకెళ్లి హీరో ఎలా తిరగబడ్డాడనేది పతాక సన్నివేశాల్లో చూపించారు. రెండు గంటల నిడివి కూడా లేని ఈ సినిమా, కాలం చెల్లిన కథ, పాత్రలు, సన్నివేశాలతో ప్రేక్షకుల సహనానికి పరీక్షలా అనిపిస్తుంది.



## అక్షయ్ ఖేల్‌ఖేల్‌మే ట్రైలర్ విడుదల

బాలీవుడ్ నటుడు అక్షయ్ కుమార్, తాప్సీ పన్ను ప్రధాన పాత్రల్లో వస్తున్న తాజా చిత్రం 'ఖేల్ ఖేల్ మే'. ఈ సినిమాకు ముదస్సర్ అజీజ్ దర్శకత్వం వహిస్తున్నాడు. కామెడీ , ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా వస్తున్న ఈ చిత్రంలో వాణి కపూర్, అమ్మీ విర్క్, ఆదిత్య సీల్, ప్రగ్యా జైస్వాల్, ఫర్దీన్ ఖాన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాను ఇండిపెండెన్స్ కానుకగా విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. విడుదల తేదీ దగ్గర పడటంతో మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ ట్రైలర్ చూస్తే.. తమిళంలో హిట్ అయిన లవ్ టూడే సినిమా స్టోరీ కాన్సెప్ట్‌తో ఈ మూవీ రాబోతున్నట్లు తెలుస్తుంది. అక్షయ్ కుమార్, తాప్సీ, వాణి కపూర్ అంతా




ఫ్రెండ్స్. ఒక పార్టీలో వీళ్లందరు కలుసుకోని ఒక గేమ్ ఆడదాం అనుకుంటారు. ఇంతకీ ఆ గేమ్ ఏంటి అంటే.. అందరు తమ ఫోన్స్ అన్ లాక్ చేసి చూపించాలి. అయితే ఆ ఫోన్స్‌లో ఏం ఉంది అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే. ప్రస్తుతం జనరేషన్‌లో మొబైల్స్‌కి అలవాటు పడిన జనాలు ఏం చేస్తున్నారు. ఏం చూస్తున్నారు అనే స్టోరీతో కామెడీ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్నట్లు తెలుస్తుంది. ఇక ఈ చిత్రం 2016 ఇటాలియన్ కామెడీ థ్రిల్లర్ 'పర్ఫెక్ట్ స్టేం÷-రజర్స్ కి రీమేక్.

## ఉలఝ్‌తో ముందుకొచ్చిన జాన్వీ

బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ శుక్రవారం ఉలఝ్ చిత్రంతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఆమె వరుస ఇంటర్వ్యూలతో బిజీగా ఉన్నారు. తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్, కథల ఎంపికపై ఆసక్తికర వ్యాఖ్యాలు చేశారు. 'కెరీర్‌ను మార్చే అవకాశమైనా.. జుట్టు లేకుండా కనిపించే పాత్రను అంగీకరించను అన్నారు. 'ఎలాంటి పాత్రలో నటించకూడదని నిర్ణయించుకున్నారు?' అని యాంకర్ అడగ్గా జాన్వీ స్పందించారు. హెయిర్ లేకుండా నటించాల్సి వస్తే నేనెప్పుడూ సున్నితంగా తిరస్కరిస్తా. ఎంత కష్టమైన పాత్రైనా చేస్తాను కానీ జుట్టు లేకుండా కనిపించేందుకు ఇష్టపడను. 'ఉలఝ్'లోని పాత్ర కోసం దర్శకుడు నా హెయిర్‌ను కొంత కట్ చేయాలని సూచించారు. అందుకు నేను ఆయనతో గొడవపడ్డా నా తొలి సినిమా 'ధడక్' కోసం జుట్టు కత్తిరించుకున్నా. 'ఎందుకిలా చేశావ్?' అంటూ మా అమ్మ అరిచింది. ఏ రోల్ కోసమైనా హెయిర్ కట్ చేసుకోవద్దని చెప్పింది. నా జుట్టంటే ఆమెకు అంత ఇష్టం. మూడ్రోజులకోసారి ఆయిల్ రాసి మసాజ్ చేస్తది. అమ్మ కారణంగానే హెయిర్ కట్ చేసుకోను' అని అంది జాన్వీకపూర్. గుల్షన్ , జాన్వీకపూర్, రోషన్ మాథ్యు కలిసి నటించిన చిత్రమిది. దేశభక్తి కథాంశంతో ఇండియన్ ఫారిన్ సర్వీసెస్ నేపథ్యంలో సాగే థ్రిల్లర్‌గా రూపొందింది. జాతీయ అవార్డు గ్రహీత సుధాన్షు సరియా దర్శకత్వం వహించారు. ప్రస్తుతం ఆమె తెలుగులో దేవర చిత్రంలో నటిస్తోంది. రెండు పార్టులుగా ఈ చిత్రం తెరకెక్కనుంది. తదుపరి రామ్‌చరణ్, సానా బుచ్చిబాబు కాంబోలో తెరకెక్కే చిత్రంలో ఆమె అవకాశం అందుకుంది.

## విజయ్ దేవరకొండ చిత్రం వచ్చే ఏడాదికి విడుదల

విజయ్ దేవరకొండ హీరోగా గౌతమ్ తిన్ననూరి తెరకెక్కిస్తున్న చిత్రం 'వీడీ 12' నుంచి పోస్టర్ వచ్చి నెలలు గడిచిపోవడంతో అప్‌డేట్ కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. తాజాగా దీనికి సంబంధించిన అప్‌డేట్‌ను చిత్రబృందం పంచుకుంది. మూవీ విడుదల తేదీని ప్రకటిస్తూ నిర్మాత ఓ పోస్టర్ షేర్ చేశారు. ప్రపంచవ్యాప్తంగా వచ్చే ఏడాది మార్చి 28న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానున్నట్లు తెలిపారు. 7 ఏళ్లుగా గౌతమ్ తిన్ననూరితో కలిసి వర్క్ చేయడం ఎంతో ఆనందంగా ఉంది. ఆయనపై నమ్మకంతో చెబుతున్నాను.. ఈసారి మళ్లీ రౌడీ హీరో విజయ్ దేవరకొండను పవర్‌ఫుల్ పాత్రలో చూడబోతున్నారు. ఆగస్టులోనే దీని టైటిల్‌ను ప్రకటిస్తాం అని పేర్కొన్నారు. 'విధి పిలిచింది.. రక్తపాతం ఎదురుచూస్తోంది.. కొత్త రాజు ఉద్భవిస్తాడు' అనే క్యాప్షన్‌ను పంచుకున్నారు. పస్తుతం దీని షూటింగ్ శ్రీలంకలో శరవేగంగా జరుగుతోంది. ఇటీవల ఈ చిత్రీకరణకు సంబంధించిన కొన్ని ఫొటోలు లీక్ కాగా.. నిర్మాణసంస్థ స్పందించింది. డియర్ రౌడీ ఫ్యాన్స్.. మీకు మంచి థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ అందించేందుకు టీమ్ ఎంతో కష్టపడుతోంది. 60 శాతం చిత్రీకరణ పూర్తయింది. లీక్ అయిన ఫొటోను షేర్ చేయొద్దని విజ్ఞప్తి చేసింది. ఇందులో విజయ్‌దేవరకొండ పోలీస్ అధికారి పాత్రలో కనిపించనున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై రానున్న ఈ చిత్రానికి అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు.





## స్వప్నిల్‌కు రైల్వే గిఫ్ట్..




పారిస్ ఒలింపిక్స్‌లో గురువారం జరిగిన పురుషుల 50 మీటర్ల 3-పొజిషన్ ఈవెంట్‌లో భారత షూటర్ స్వప్నిల్ కుసాలే కాంస్య పతకాన్ని సాధించి చరిత్ర సృష్టించాడు. అతను సాధించిన ఈ ప్రత్యేక విజయానికి సెంట్రల్ రైల్వే బహుమతి ఇచ్చింది. ఈ ఈవెంట్‌లో భారత్‌కు పతకం సాధించిన తొలి అథ్లెట్‌గా నిలిచాడు. క్వాలిఫికేషన్ రౌండ్‌లో కుసాలే ఏడో స్థానంలో నిలిచాడు. పారిస్ ఒలింపిక్స్ 2024లో కాంస్య పతకాన్ని గెలుచుకున్నందుకు గాను.. భారత షూటర్ స్వప్నిల్ కుసాలే సెంట్రల్ రైల్వే స్పోర్ట్స్ సెల్‌లో ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీగా పదోన్నతి పొందారు. ఇంతకు ముందు కుసాలే టిక్కెట్ కలెక్టర్‌గా పనిచేస్తుండే వాడు. మరోవైపు.. మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే కుసాలేకు కోటి రూపాయల రివార్డును ప్రకటించారు. కుసాలేకు మహారాష్ట్ర ప్రభుత్వం కోటి రూపాయల రివార్డును ప్రకటిస్తోందని, ఒలింపిక్స్ నుంచి తిరిగి రాగానే అతడికి ఘనంగా స్వాగతం పలుకుతామని షిండే తెలిపారు. మరోవైపు.. ఈరోజు పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు భాగంగా.. స్పీకర్ ఓం బిర్లా స్వప్నిల్ కుసలేను అభినందించారు. పారిస్ ఒలింపిక్స్‌లో పురుషుల 50 మీటర్ల రైఫిల్ ఈవెంట్‌లో కాంస్య పతకం సాధించిన స్వప్నిల్ కుసాలేను లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అభినందించారు. క్వాలిఫికేషన్ రౌండ్‌లో ఏడో స్థానంలో నిలిచాడు. ఫైనల్‌లో కూడా, స్వప్నిల్ మోకాలి మరియు ప్రోన్ రౌండ్ల తర్వాత ఆరో స్థానంలో ఉన్నాడు. అతను స్టాండింగ్ పొజిషన్‌లో అద్భుతంగా పునరాగమనం చేసాడు. తన మొదటి ఒలింపిక్స్‌లో భారతదేశానికి పతకాన్ని సాధించాడు. క్వాలిఫికేషన్ రౌండ్‌లో కుసాలే అద్భుతమైన ప్రదర్శన కనబరిచాడు. 60 షాట్‌లలో 590 పాయింట్లతో మొదటి ఎనిమిది షూటర్‌లలో నిలిచాడు. ఇందులో 38 ఇన్నర్ 10లు ఉన్నాయి.

## 'నేను మీ కెప్టెన్ రోహిత్‌ని'..

### అభిమానులకు హిట్ మ్యాన్ సందేశం

భారత క్రికెట్‌లో కొత్త శకం మొదలైంది. రాహుల్ ద్రవిడ్ నిష్క్రమణ, ప్రధాన కోచ్‌గా గౌతమ్ గంభీర్ నియామకం తర్వాత శ్రీలంకతో టీ20 సిరీస్‌లో టీమిండియా ప్రదర్శన కొత్త ఆశలను రేకెత్తించింది. సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీలో భారత్ అద్భుత ప్రదర్శన చూపి 3-0తో సిరీస్‌ని కైవసం చేసుకుంది. టీ20 ఫార్మాట్ తర్వాత ఇప్పుడు వన్డే ఫార్మాట్ వంతు వచ్చింది. రోహిత్ శర్మ నేతృత్వంలోని భారత జట్టు 50 ఓవర్ల ఫార్మాట్‌లో శ్రీలంకను క్లీన్ స్వీప్ చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. అయితే టీ20తో పోలిస్తే వన్డేల్లో భారత జట్టులో చాలా తేడా ఉంది. చాలా మంది అనుభవజ్ఞులు టీమిండియాకు తిరిగి వచ్చారు. భారత క్రికెట్‌లోని ఇద్దరు దిగ్గజాలు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఎనిమిది నెలల తర్వాత వన్డేల్లో పునరాగమనం చేస్తున్నారు. దశాబ్ద కాలంగా 50 ఓవర్ల ఫార్మాట్‌లో ఆధిపత్యం చెలాయించిన ఈ జోడీ.. గుర్తిండిపోయేలా పునరాగమనం చేయాలనే లక్ష్యంతో ఉంది. వీరిద్దరూ టీ20 ప్రపంచకప్ తర్వాత టీ20 ఇంటర్నేషనల్ నుంచి రిటైర్ అయ్యారు. ఇప్పుడు ఇద్దరూ వన్డేలు, టెస్టులపైనే పూర్తిగా దృష్టి సారించారు. గతేడాది వన్డే ప్రపంచకప్‌లో ఫైనల్‌లో ఎదురైన ఓటమిని మరిచిపోయి కొత్త శుభారంభం చేయాలని వీరిద్దరూ భావిస్తున్నారు. వీరిద్దరితో పాటు కేఎల్ రాహుల్, శ్రేయాస్ అయ్యర్ కూడా వన్డే జట్టులోకి తిరిగి వచ్చారు. సిరీస్ ప్రారంభానికి



ముందు.. రోహిత్ భారత క్రికెట్ అభిమానులందరికీ ప్రత్యేకమైన, భావోద్వేగ సందేశాన్ని ఇచ్చాడు. బీసీసీఐ (%దీజజ×%) షేర్ చేసిన వీడియో కొన్ని వారాల క్రితం అభిమానులు.. ఆటగాళ్లు పంచుకున్న అన్ని చిరస్మరణీయ క్షణాలను సంగ్రహించింది. బార్బడోస్‌లో రోహిత్ కెప్టెన్సీ షూట్ నుండి మెరైన్ డ్రైవ్ దగ్గర విజయ పరేడ్.. వాంఖడే స్టేడియంలో ప్రతిష్టాత్మకమైన సన్మాన కార్యక్రమం వరకు ఈ వీడియోలో చూపిస్తుంది. భారత్‌కు పొట్టి ఫార్మాట్‌లో ఆడాలనే కోరిక తనకు ఇంకా ఉందని రోహిత్ వీడియోలో చెప్పాడు. అభిమానులను ఉద్దేశించి కెప్టెన్ మాట్లాడుతూ, గత నెల రోజులు తనకు చాలా ప్రత్యేకమైనవని.. జ్ఞాపకాలతో నిండిపోయాయని అన్నాడు. గత నెల జ్ఞాపకాలతో నిండిన నెల.. చరిత్రలో నిలిచిపోయింది.. అది ఎప్పటికీ తనతో నిలిచిపోయే క్షణం అని తెలిపాడు. ఈ సిరీస్ కొత్త, పాత ప్రతిభతో కొత్త శకానికి నాంది పలుకుతుందని రోహిత్ చెప్పాడు. 'కొత్త శకానికి నాంది పలికి మళ్లీ మైదానంలోకి రావాల్సిన సమయం ఆసన్నమైంది. కొత్త కోచ్‌తో కొత్త ప్రారంభం.. భారత క్రికెట్‌కు అత్యంత ప్రాధాన్యతనిచ్చే భాగస్వామ్యం.. రీసెట్ బటన్‌ను నొక్కడానికి ఇది మంచి సమయం.. నేను మళ్లీ మైదానంలోకి రావాల్సిన సమయం వచ్చింది. అదే శక్తి, ఉత్సాహంతో టీమ్ ఇండియా కొంత మంది కొత్త, మరికొంత పాత ముఖాలతో మైదానంలోకి దిగనుంది. ఇది టీమ్ ఇండియా, ఇది మీ కెప్టెన్ రోహిత్ శర్మ.' అని అన్నాడు. ఆగస్టు 2 నుంచి మూడు వన్డేల సిరీస్‌లో శ్రీలంకతో భారత్ ఆడనుంది. సిరీస్‌లో చివరి మ్యాచ్ ఆగస్టు 7న జరగనుంది.

## అర్హత లేని బాక్సర్ ను బరిలోకి దింపి మోసం..

పారిస్‌లో జరుగుతున్న ఒలింపిక్ క్రీడల్లో మోసం జరిగిందని ఆరోపణలున్నాయి. ఆగస్టు 1న జరిగిన మహిళల 66 కేజీల వెయిట్ కేటగిరీ బౌట్‌పై వివాదం మొదలైంది. ఇటలీకి చెందిన ఏంజెలా కారినీ, అల్జీరియాకు చెందిన ఇమాన్ ఖలీఫ్‌లు ముఖాముఖి తలపడగా, ఏంజెలా కేవలం 46 సెకన్ల వ్యవధిలో మ్యాచ్ నుంచి వైదొలిగింది. దీంతో అల్జీరియా బాక్సర్ ఇమాన్ ఖలీఫ్ విజేతగా నిలిచింది. ఈ వివాదమంతా ఇమాన్ ఖలీఫ్ 'జెండర్ చెక్'కి సంబంధించినది. నిజానికి, ఇమాన్ ఖలీఫ్ శరీరంలో టెస్టోస్టెరాన్ హార్మోన్ మొత్తం అసాధారణంగా ఉంది. ఈ కారణంగా, ఆమె 'లింగ పరీక్ష'లో విఫలమవడంతో 2023 ప్రపంచ ఛాంపియన్‌షిప్‌కు అర్హత సాధించలేదు. ఆ తర్వాత ఆమెకు పారిస్ ఒలింపిక్స్‌లో చోటు దక్కడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. తాజాగా ఇంటర్నేషనల్ బాక్సింగ్ అసోసియేషన్ నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా లేని వారిని ఒలింపిక్స్‌లో ఆడించడంపై విమర్శలు వస్తున్నాయి. జెండర్ టెస్టులో ఫెయిల్ అయిన బాక్సర్లు మహిళా బాక్సర్లతో పోటీ పడేందుకు ఇంటర్నేషనల్ ఒలింపిక్ కమిటీ అనుమతిచ్చింది. ఇది పెద్ద వివాదంగా మరుతోంది. కొన్ని పంచుల తర్వాత కారిని పోరాటాన్ని వదులుకుంది. ఇది ఒలింపిక్ బాక్సింగ్‌లో అత్యంత అసాధారణమైన సంఘటన. కారిని



ఖలీఫ్ కరచాలనం చేయడానికి కూడా నిరాకరించింది. బయలుదేరే ముందు రింగ్‌లో ఏడ్చింది. ఖలీఫ్ అంతర్జాతీయ బాక్సింగ్ అసోసియేషన్ యొక్క 2022 ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో రజత పతకాన్ని గెలుచుకున్న ఔత్సాహిక బాక్సర్. గత సంవత్సరం ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో, ఆమెలో టెస్టోస్టెరాన్ స్థాయిలు పెరిగినట్లు పరీక్షలు పేర్కొన్న తర్వాత గోల్డ్ మెడల్ మ్యాచ్‌కు ముందు వైదొలగాల్సి వచ్చింది. ఇప్పుడు ఒలంపిక్స్‌లో ఇమాన్ ఖలీఫ్ తొలి మ్యాచ్ గెలిచిన తర్వాత.. ఓ మహిళ ముందు పురుషుడిని ఎందుకు బరిలోకి దింపారనే ప్రశ్నలు సోషల్ మీడియాలో తలెత్తుతున్నాయి. ఐబీఏ అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (ఐఓసీ)పై కూడా ప్రశ్నలు సంధించింది. ఐఓసీ నిబంధనలను ఉల్లంఘిస్తోందని ఐబీఏ పేర్కొంది. ఇటలీ ప్రధాని జార్జియా మెలోని మాట్లాడుతూ, 'పురుషుల జన్యు లక్షణాలు ఉన్న అథ్లెట్లను మహిళల పోటీల్లోకి అనుమతించకూడదని నేను భావిస్తున్నాను. మీరు ఎవరిపైనా వివక్ష చూపాలని కోరుకోవడం వల్ల కాదు, మహిళా అథ్లెట్ల సమాన నిబంధనలతో పోటీ పడే హక్కును కాపాడాలి.' అని జార్జియా మెలో పేర్కొన్నారు.

## ప్రిసిషన్ రౌండ్‌లో అదరగొట్టిన మనూ భాకర్

షూటర్ మనూ భాకర్ .. పారిస్ ఒలింపిక్స్‌లో మరో మెడల్‌పై కన్నేసింది. ఇవాళ జరుగుతున్న 25 మీటర్ల పిస్తోల్ ఈవెంట్‌లోని.. ప్రిసిషన్ రౌండ్‌లో ఆమె సంయుక్తంగా మూడవ స్థానంలో నిలుచున్నది. క్వాలిఫికేషన్ రౌండ్‌లో ఆమె 294 పాయింట్లు సాధించింది. ఇక ఇదే ఈవెంట్‌లో మరో షూటర్ ఈషా కూడా మెరుగైన ప్రదర్శన ఇచ్చింది. 291 పాయింట్లతో ఆమె 10వ స్థానంలో నిలుచున్నది. ప్రిసిషన్ రౌండ్ తర్వాత ర్యాపిడ్ రౌండ్‌లో తమ అదృష్టాన్ని పరీక్షించనున్నారు. అయితే రెండు రౌండ్లలో కలిపి టాప్ 8 స్థానాల్లో ఉన్నవారే ఫైనల్‌కు అర్హత సాధిస్తారు.



PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG,ON BEHALF OF IRS PUBLICATIONS.13-2-819-2 RAMBOW RESIDENCE,RTC BUS STAND ROAD. SRINIVASA NAGAR ANANTAPUR,ANDHRA PRADESH-515001. GSTIN:37AAJF15233N1ZY.TEL:7672042522.VIJ ADDRESS:SHEETAL APARTMENT,TF2 DR NO:39-2-15/IE VIJAYAWADA-10.CHIEF EDITOR MD. SHAFEE AHAMED, MOB NO:9948461699.-EDITOR-M.IRSHAD BAIG.CELL: 918500425222 (FOUNDER- N.ARIF ALI).

Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in



# సూర్య వాస్తవం ఎఫెక్ట్ ....
# సూర్య వాస్తవం కథనానికి సత్వర స్పందన

**- స్పందించిన సర్వజన ఆసుపత్రి సూపరిండెంట్ కె. ఎస్. ఎస్ వేంకటేశ్వర రావు**

**- విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని హామీ**




శవాలతో కాసుల వేట..
అనంత మార్చురీ లో ప్యాకింగ్ సామాన్ల దందా...
ఏపీ ప్రభుత్వం అన్ని సదుపాయాలు కల్పించిన ఆగని వసూళ్లు.

**అనంతపురం వైద్యం (సూర్య వాస్తవం):** సూర్య వాస్తవం కథనానికి సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ కె. ఎస్. ఎస్ వెంకటేశ్వర రావు స్పందించారు. జులై 30వ తేదీన సూర్య వాస్తవం పత్రికలో వెలువడిన.. శవాలతో కాసుల వేట.... అను కథనం వెలువడిన సంగతి విధితమే... ఈ క్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ కె. ఎస్. ఎస్ వెంకటేశ్వర రావు విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. మార్చురీ సిబ్బంది ఎవరైనా డబ్బులు అడిగితే మా దృష్టికి తీసుకురావాలని వారు ఎంతటి వారైనా విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇదిలా ఉండగా... సర్వజన ఆసుపత్రి లో పలు సమస్యలపై సూర్య వాస్తవం బుధవారం నాడు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఆయన కూడా పూర్తిస్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీంతో వక్రమార్కుల గుండెల్లో గుబులు మొదలైంది.

## కేశేపల్లి అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేసిన పిడి



**నార్పల సూర్య వాస్తవం:** స్త్రీ శిశు సంక్షేమ శాఖ ద్వారా అందించే సేవలు తల్లి పిల్లలకు సక్రమంగా అందజేయాలని ఐసిడిఎస్ పిడి డాక్టర్ శ్రీదేవి అంగన్వాడి కార్యకర్తలకు సూచించారు. శుక్రవారం మండలంలోని కేసేపల్లి గ్రామం అంగన్వాడి కేంద్రాలని పిడి బిఎన్ శ్రీదేవి సిడిపిఓ భారతి సూపర్వైజర్ సునాలిని, కోఆర్డినేటర్ లావణ్య ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈనెల 01 నుంచి 07 వరకు జరిగే తల్లిపాల వారోత్సవాల పనితీరును పరిశీలించడానికి ఆమె ప్రత్యేకంగా వచ్చారు. తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా తల్లులందరినీ హాజరు పరిచి గర్భిణీ , పాలిచ్చే స్త్రీలతో ప్రత్యేక సమావేశంలో తల్లిపాల యొక్క ప్రాముఖ్యతను గురించి జీవితంలో పిల్లలపై దాని పాత్ర గురించి తల్లులకి తెలియజేసారు. గృహ సందర్శనల ద్వారా తల్లిపాలు ఇవ్వడాన్ని మెరుగుపరచడంలో తల్లులు, భర్తలు, కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా ఆరు నెలల వరకు కేవలం తల్లి పాలు ఇవ్వడంతో పాటు అనుబంధ పోషకాహారం ఇస్తూ రెండు సంవత్సరాల వరకు తల్లిపాలు కొనసాగించాలన్నారు. తల్లి ముర్రుపాల వలన తల్లిపాల వలన తల్లికి బిడ్డకు కలుగు ప్రయోజనాలను బాలింతలకు, సూలింతలకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ భారతి అంగన్వాడి కార్యకర్తలు మీసాల రామాంజనమ్మ ,నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## 63 ఎర్రచందనం దుంగలు స్వాధీనం



**మైదుకూరు సూర్య వాస్తవం :** మైదుకూరులోని వనిపెంట అటవీ రేంజ్ పరిధిలో అక్రమంగా తరలిస్తున్న 63 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నామని అటవీ అధికారి ప్రణీత్ రావు తెలిపారు. డీఎస్ఓ ఆదేశాల మేరకు అటవీ ప్రాంతంలో ఈ దాడులు నిర్వహించమని చెప్పారు. అక్రమంగా తరలించేందుకు ఎర్రచందనం సిద్ధం చేస్తున్న ముగ్గురు కూలీలను అరెస్టు చేశామని చెప్పారు. ఈ దాడిలో డీఆర్వో అన్వర్ హుస్సేన్, అటవీ బీట్ అధికారులు ఈశ్వరమ్మ, సురేంద్ర, గంగాధర్ పాల్గొన్నారు.

## మట్టి మిద్దె కూలి.. - ఒకే కుటుంబంలో నలుగురు మృతి

**- చాగలమర్రి మండలం చిన్నవంగలిలో ఘటన**



**నంద్యాల (సూర్య వాస్తవం):** మట్టి మిద్దె కూలి ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి చెందిన ఘటన నంద్యాల జిల్లా చాగలమర్రి మండలం, చిన్నవంగలి గ్రామంలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు ఇంట్లో నిద్రిస్తుండగా ఈ రోజు వేకువ జామున మట్టి మిద్దె ఒక్క సారిగా కూలింది.మట్టి శకలాలు వారిపై పడటంతో నిద్రలోనే వారు ప్రాణాలు కోల్పోయారు.శిథిలాల కింద చిక్కుకున్న వారి మృతదేహాలను గ్రామస్థులు వెలికి తీశారు.మృతుల్లో గురుశేఖర్ రెడ్డి, దస్తగిరమ్మ దంపతులు, వారి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఒకే కుటుంబంలో నలుగురు దుర్మరణం చెందటంతో గ్రామంలో విషాద చాయలు అలముకున్నాయి.చాగలమర్రి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలిస్తున్నారు..

## టిడిపి లో చేరే వారందరినీ ఆహ్వానిస్తాం

**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** టిడిపి లో చేరే వారందరినీ ఆహ్వానిస్తామని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి కొనియాడారు. శుక్రవారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని టిడిపి కార్యాలయంలో ఆయన సమక్షంలో వైసిపి నుండి 8వ వార్డు కౌన్సిలర్ రాగుల శాంతి, 24వ వార్డు కౌన్సిలర్ షేక్ కమాల్ బాషా, 29వవార్డు కౌన్సిలర్ మోతుకూరి జయలక్ష్మి, 40వవార్డు కౌన్సిలర్ రావులకొల్లు అరుణ తెలుగుదేశం పార్టీలో చేరారు. మున్సిపల్ కౌన్సిలర్లను అందరిని తెలుగుదేశంపార్టీ కండువ వేసిన ఎమ్మెల్యే, రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి లో భాగస్వామ్యం కావాలనే కౌన్సిలర్ల నిర్ణయం హర్షణీయమని తెలిపారు. తెలుగుదేశం పార్టీ తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ప్రజలు విశ్వసించే కూటమికి 164 సీట్లతో అధికారం అందించారని గుర్తు చేశారు. అందరి సహకారంతో ప్రొద్దుటూరు అభివృద్ధికి కృషి చేస్తానని వివరించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బచ్చల పుల్లయ్య, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సియం సురేష్ నాయుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ముక్తియార్, తెదేపా పట్టణ అధ్యక్షుడు ఇవి సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## ఆర్టీసీ బస్సు బస్టాండ్ లోకి వచ్చేటట్లు చర్యలు తీసుకోవాలి

**లక్కిరెడ్డిపల్లి సూర్య వాస్తవం :** లక్కిరెడ్డిపల్లి ఆర్టీసీ బస్టాండ్ ఏర్పాటు చేసి 30 సంవత్సరాలు కావస్తున్న ఆర్టీసీ బస్సులు బస్టాండ్ లోనికి రాకుండా అలాగే వెళ్ళిపోతున్నాయని బస్సులను బస్టాండ్ లోకి మళ్లించాలని బిజెపి సీనియర్ నేత కృష్ణ శుక్రవారం రాష్ట్ర రవాణా, క్రీడల యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో ఆర్టీసీ బస్టాండ్ మరమ్మత్తులు చేయించారని, అందులో మరుగుదొడ్లు చుట్టూ ప్రహరీ, ప్రయాణికులకు వసతులు కల్పించి బస్సులను బస్టాండ్ లోపలికి వచ్చేటట్లు చూడాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. లక్కిరెడ్డిపల్లి మూడు రోడ్ల కూడలిలో ఎండకు,వర్షానికి తడుస్తూ బస్సుల కోసం ప్రయాణికులు వేచి ఉండాల్సిన పరిస్థితి ఉందని ఆర్టీసీ బస్టాండ్ లో వసతులు ఏర్పాటు చేసి బస్సులను బస్టాండ్ కు మళ్ళించాలని మంత్రిని కోరారు. అంతేకాకుండా ప్రొద్దుటూరు నుంచి లక్కిరెడ్డిపల్లి మీదుగా బెంగళూరుకు బస్సు సర్వీసును ఏర్పాటు చేయాలని కోరామని ఆయన తెలిపారు. సానుకూలంగా స్పందించిన మంత్రి తప్పకుండా సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జయ చంద్ర నాయుడు పాల్గొన్నారు

## దువ్వూరు నూతన తహసీల్దార్ గా జి.వి. మధురవాణి బాధ్యతలు

**దువ్వూరు, సూర్య వాస్తవం :** దువ్వూరు మండల నూతన తహసిల్దార్‌గా జి.వి. మధురవాణి బాధ్యతలు చేపట్టారు. దువ్వూరు తహసీల్దార్‌గా పనిచేస్తున్న ఉమారాణి నంద్యాల జిల్లా కు బదిలీపై వెళ్లారు. శుక్రవారం దువ్వూరు తహసీల్దార్ గా జీ.వి. మధురవాణి బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తానని, రెవెన్యూ పనులను పెండింగ్ లేకుండా పూర్తి చేస్తానని ఆమె తెలిపారు. ఇక్కడ రెవెన్యూ సిబ్బందితో కలిసి పనిచేస్తానని తాహసిల్దార్ తెలిపారు. తహసిల్దార్ మధురవాణి ని డిప్యూటీ తాసిల్దార్ అలీ ఖాన్, ఆర్ ఐ జాన్సన్, రెవెన్యూ సిబ్బంది, విఆర్వోలు, విఆర్ ఏలు కలిసి అభినందనలు తెలిపారు.

## బాలికపై లైంగిక దాడి చేసిన కరస్పాండెంట్ పై ఫోక్సో కేసు నమోదు చేయాలి

**-ప్రగతిశీల విద్యార్థి సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి చంద్ర**

**అనంతపురం, సూర్య వాస్తవం:** అనంతపురం నగరంలోని లిటిల్ ఫ్లవర్ స్కూల్ కరస్పాండెంట్ ఆంజనేయులు గౌడ్ నాలుగో తరగతి విద్యార్థిని పై లైంగిక దాడి చేయడం చాలా హేయమైన చర్య అని అతనిపై వెంటనే ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఇటువంటి ఘటనలు మరలా పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆంధ్ర ప్రదేశ్ విద్యార్థి, యువజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి చంద్ర డిమాండ్ చేశారు. ఇటువంటి ఘటనల వల్ల విద్యార్థులను స్కూలుకు పంపాలంటేనే తల్లిదండ్రులు భయపడిపోతున్నారు. చాలామంది విద్యార్థుల తల్లిదండ్రులు ఎక్కడో దూరాన ఉద్యోగాలు చేసుకుంటుంటే ఇటువంటి ఘటనలు జరిగినప్పుడు ఎవరికి చెప్పుకోలేక మిన్నకుండి పోతున్నారు ఇటువంటి వారిపై బహిరంగంగా కఠిన శిక్షలు అమలు చేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారన్నారు.

## తహసిల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన జీవన్ చంద్రశేఖర్

**చెన్నూరు, సూర్య వాస్తవం :** మండల తాసిల్దారుగా జీవన్ చంద్రశేఖర్ శుక్రవారం తాసిల్దార్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు, ఈయన నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలంలో తాసిల్దార్ నిర్వహిస్తూ అక్కడినుండి బదిలీపై చెన్నూరు తాసిల్దార్ గా రావడం జరిగింది, ఈ సందర్భంగా తాసిల్దార్ జీవన్ చంద్రశేఖర్ మాట్లాడుతూ, ఎన్నో సమస్యలతో తమ అర్జీలతో తహసిల్దార్ కార్యాలయానికి వచ్చే, రైతులు ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వారి సమస్యలను సత్వరమే పరిష్కరించే దిశగా ప్రయత్నం చేస్తామని ఆయన తెలియజేశారు,

## ఆసుపత్రికి వెళ్లి పింఛను అందించిన సర్వేయర్ భాస్కర్



**వరదయ్యపాలెం,సూర్య వాస్తవం:** తిరుపతిలోని ఓ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న వరదయ్యపాలెం మండలం, ఇందిరానగర్ పంచాయతీ, గోవర్ధనపురం కు చెందిన అద్దంకి మునిరాజా యాదవ్ కు,సచివాలయం సర్వేయర్ భాస్కర్ తిరుపతికి వెళ్లి పింఛను అందజేశారు.సచివాలయం సిబ్బంది సేవలను పలువురు ప్రజలు,పింఛను లబ్ధిదారులు ప్రశంసించారు.

## అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో విశేష పూజలు



**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** పట్టణ నడిబొడ్డున వెలసిన శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో శుక్రవారం మాస శివరాత్రి సందర్భంగా ఆలయ ఈవో అండ్ సహాయ కమీషనర్ శంకర బాలాజీ, ఆలయ చైర్మన్ కొత్త మిద్దె రఘురామి రెడ్డి, పాలక మండలి సభ్యుల ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించారు. ఉదయం రుద్ర హోమం, సాయంత్రం శివ పార్వతుల కళ్యాణం, ఆరుద్ర నక్షత్రం రోజున మృత్యుంజయ హోమం మరియు ఆషాఢ మాస చివరి శుక్రవారం ఒకేసారి రావడంతో ప్రాతః కాలం నుండే స్వామివారికి రుద్రాభిషేకాలు, అమ్మవారికి కుంకుమార్చనలు, అమ్మవారికి విశేష అలంకారము, గోపూజ, గణపతి, నవగ్రహ, మృత్యుంజయ, రుద్ర మహా హోమములు నిర్వహించారు. సాయంత్రం లోక కళ్యాణార్థం గంగా గౌరీ సమేత అగస్త్యేశ్వర స్వామి కళ్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే కందికుంట



**కడప జిల్లా, సూర్య వాస్తవం:** కడప - కదిరి మార్గంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి కడప రిమ్స్ లో కోలుకుంటున్న శ్రీ సత్యసాయి జిల్లా తలుపుల మండలం బత్రేపల్లి చెందిన కూలీలను కదిరి ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్ పరామర్శించారు. కదిరి - పులివెందుల రోడ్డు మార్గంలో ఆటోను లారీ ఢీకొనడంతో ఇద్దరు మృత్యువాత పడగా, మరి కొందరు గాయపడ్డారు. మృతదేహాలను సందర్శించిన అనంతరం కడప రిమ్స్ లో చేరిన బాధితులను పరామర్శించారు. అండగా ఉంటానని వారికి ధైర్యామిచ్చారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు.

## తల్లి పాల వారోత్సవాలు ప్రారంభం



**హిందూపురం రూరల్ (సూర్య వాస్తవం)** ప్రపంచ తల్లిపల వారోత్సవాలు భాగంగా చౌళూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వై ధ్యాధికారిని డా. శాంత కుమారి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం జరిగినది ఈ ర్యాలీ నందు పీహెచ్ఎన్ కె .శ్రీభారతి హెల్త్ సూపరవైజర్ జి.కృష్ణప్ప .యెస్ రామసుబ్బమ్మ ఫార్మాసి ఆఫీసర్ శ్రీనివాసనాయక్ లాబిటెక్నిషన్ మాలతి మరియు ఏం ఎల్ హెచ్ పీ వీఎస్ఎంలు ఆశ వర్కర్స్ అంగన్వాడీ కార్యకర్తలు గర్భవతులు గ్రామప్రజలు పాల్గొన్నారు

## మనస్థాపానికి గురై వ్యక్తి మృతి



**చెన్నూరు సూర్య వాస్తవం:** మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన గాజుల పల్లె శివ నాద రెడ్డి వయస్సు(41) సంవత్సరాలు అనే వ్యక్తి అవమానపారంతో మనస్థాపానికి గురై గురువారం రాత్రి తన ఇంటిలో ఆత్మహత్య చేసుకున్నట్లు సీఐ నారాయణ యాదవ్ తెలిపారు, పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి, గాజులపల్లి శివనాథరెడ్డి కడపలో ఒక ప్రైవేటు ట్రావెల్స్ లో పనిచేస్తుండేవాడని తెలిపారు, అయితే అతనికి ఆర్థిక ఇబ్బందులు ఉన్న కారణంగా అతను కడప నబికోట్ కు చెందిన కొప్పర్తి మోహన్ రెడ్డి అనే ఫైనాన్సర్ వద్ద ఒక లక్ష 72 వేల రూపాయలు అప్పుగా తీసుకోవడం జరిగిందన్నారు, ఈ క్రమంలో ఫైనాన్సర్ మోహన్ రెడ్డికి అతను దాదాపు ఆరు లక్షల 80 వేల రూపాయల వరకు డబ్బులు చెల్లించడం జరిగిందన్నారు, అయినప్పటి సదరు ఫైనాన్సర్ తనకు ఇంకా బాకీ ఉన్నాడని తన బాకీ చెల్లించాలంటూ వేధించడమే కాకుండా గత నెల 31వ తేదీ కడప 7 రోడ్లు కూడలి వద్ద రాత్రి 10 గంటల సమయంలో మోహన్ రెడ్డి శివనాథరెడ్డిని దుర్భాషలాడుతూ అవమానకరంగా మాట్లాడడమే కాకుండా అతని వద్ద ఉన్న 7వేల రూపాయలు లాకెల్లినట్లు తెలిపారు, అనంతరం మృతుడు శివనాథరెడ్డి ఇంటికి వెళ్లి జరిగిన విషయాన్ని తన భార్య గంగాదేవికి చెప్పుకొని తీవ్రంగా బాధపడ్డారని తెలిపారు, ఈ అవమానాన్ని జీర్ణించుకోలేక మనస్థాపానికి గురై గురువారం రాత్రి తన ఇంట్లో ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు, కాగా మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కడప రిమ్సుకు తరలించడం జరిగిందన్నారు, మృతునికి ఒక కుమార్తె కుమారుడు ఉన్నారని పోలీసులు తెలిపారు.

## హుండీ సొమ్మును దోచుకున్న వారిపై చర్యకు డిమాండ్



**తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి :** గత ఐదేళ్ల వైసిపి పాలనలో శ్రీవారి హుండీ సొమ్మును దొంగలించి, దొంగతో కొమ్ముకైన మాజీ ఈవో, మాజీ ఎస్పీ, సిఐలు పై చర్యలు తీసుకోవాలని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి సామంచి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం కార్మిక సంస్థలు జరిగిన అక్రమాలు, అధర్మాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయన్నారు. అక్రమార్కుల పాపం పండిపోవడంతో సాక్షాత్తు తిరుమల వెంకన్న ఈ అక్రమాలను ఇలా వెలుగులోకి తీసుకొస్తున్నారన్నారు. శ్రీవారి హుండీలో భక్తులు ఎంతో భక్తితో వేసిన కోట్లాది రూపాయల విదేశీ కరెన్సీ నోట్ల కానుకలు దొంగతనానికి గురై వాటిని ఆస్తుల రూపంలో కూడబెట్టుకున్న ఒక నేరస్తుడి నుండి చట్ట ప్రకారంగా చర్యలు తీసుకోవాలన్నారు. కానీ అధికారులు అందుకు విరుద్ధంగా ఆ దొంగతోనే కుమ్మక్కై సంస్థ పరువు పోతుందనే సాకుతో అతని ఆస్తులను టీటీడీకి విరాళంగా కొంత ఇప్పించారని, మరికొంత దొంగలు దొంగలు ఊళ్ళు పంచుకున్న విధంగా అప్పట్లో ఈవో గా పని చేసిన ఆధర్మాధికారి, ఎస్పీ స్థాయిలో పనిచేసిన పోలీస్ అధికారి, సీఐ స్థాయి పోలీస్ అధికారులు కొన్ని ఆస్తులను నేరస్తుడి నుండి తమకు మళ్ళించుకోవడం చూస్తుంటే ఇలాంటి క్రిమినల్స్ ను ఏమనాలో.? అర్థం కావడం లేదన్నారు. తిరుమలేశుడు ఇంతకాలం ఎందుకు కళ్ళు మూసుకుని ఉన్నాడంటే పాపాలు పండేంత వరకు వేచి చూసి వెలుగులోకి తెచ్చారన్నారు. శాసనమండలిలో సాక్షాత్తు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి గురువారం ఈ అంశంపై సభలో వివరణ ఇచ్చారు. సంఘటనలోని పూర్వపరాలను విచారించి, తిరుమల శ్రీవారి హుండీలో భక్తులు వేసిన విదేశీ కరెన్సీ నోట్లు కానుకలు పరకామణిలో లెక్కింపు కార్యక్రమంలో దొంగతనానికి పాల్పడిన పెద్ద జీయర్ మఠానికి సంబంధించిన రవికుమార్ అనే వ్యక్తి పైన, ఈ సంఘటనను పక్కదారి పట్టించిన అప్పటి ఈవో అధర్మారెడ్డి పైన, అప్పటి ఎస్పీ, సిఐలపైన, అవినీతికి అక్రమాలకు పాల్పడిన అధికారులపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. దీంతో ఈ అంశం ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ఇంతకాలం ఈ సంఘటనను బయట ప్రపంచానికి తెలియకుండా ఎందుకు తొక్కి పెట్టారో కూడా అప్పటి పాలకమండలి సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉందని కూడా మంత్రి వ్యాఖ్యానించడం గమనార్హం. తిరుమల కొండపై సంచలనం కలిగించిన ఈ కుంభకోణం అధర్మ పాపపు కార్యక్రమాల వెనుక వివరాలను ఒకసారి పరిశీలిస్తే తిరుమల శ్రీవారి హుండీలో భక్తులు వేసే కానుకల ద్వారా ప్రతినిత్యం నాలుగు కోట్లకు పైగా ఆదాయం వస్తుంది. శ్రీవారి ఆలయ వ్యవహారాల సాంప్రదాయాలను పర్యవేక్షించే ఆలయ పెద్దగా పెద్ద జీయర్ స్వామి వ్యవహరిస్తుంటారు. ఆయన వద్ద శిష్యరికం చేస్తున్న రవికుమార్ అనే వ్యక్తి గత 20 ఏళ్లుగా తిరుమల శ్రీవారి ఆలయంలో పరకామణిలో హుండి కానుకలను లెక్కిస్తుంటారు. ఆలయ సాంప్రదాయాల ప్రకారం పెద్ద జీయర్ స్వామీజీ కి చెందిన వారిని ఆలయం లోపలికి వెలుపలికి వచ్చే సమయంలో పెద్దగా తనిఖీ చేయడం జరగదు. కానీ ఓ రోజు అనుకోకుండా టీటీడీ విజిలెన్స్ సిబ్బంది పరకామణికి వెళ్లి వస్తున్న రవికుమార్ ను ఆకస్మికంగా వెలుపలికి వెళుతుండగా తనిఖీ చేశారు. దీంతో ఆయన వద్ద అనూహ్యంగా మలమూత్ర విసర్జన ప్రదేశంలో దాచి ఉంచుకొని దొంగతనంగా తీసుకెళ్తున్న విదేశీ యూఎస్ డాలర్లు భారీ ఎత్తున బయటపడ్డాయి. ఆశ్చర్యపోయిన టిటిడి విజిలెన్స్ అధికారులు మొత్తం కూపీ లాగారు. ఇంతకాలం రవికుమార్ ను తనిఖీ చేయకపోవడం ఎంత పెద్ద తప్పిదమో తెలుసుకుని ఆలోచనలో పడ్డారు. గత 20 ఏళ్లుగా పరకామణిలో కానుకలను లెక్కింపు చేస్తున్న రవికుమార్ ప్రతిరోజు ఇలా మలమూత్ర విసర్జన ప్రాంతంలో సీసీ కెమెరాలకు ఒక సైతం దొరకకుండా యూఎస్ డాలర్లు, విదేశీ కరెన్సీ మాత్రమే దొంగతనంగా తీసుకెళ్తుండేవాడు. మలమూత్ర విసర్జన ప్రాంతంలో ఇలా విదేశీ కరెన్సీని దొంగతనం చేసేందుకు కోసమే చెన్నైలో ఒక ఆసుపత్రిలో మలమూత్ర విసర్జన ప్రాంతంలో విదేశీ కరెన్సీని దాచి ఉంచేందుకు ప్రత్యేకంగా సర్జరీ చేసి ఏర్పాట్లు కూడా చేసుకున్నారని తెలిస్తే మరింత ఆశ్చర్యం కలిగించక మానదు. కానీ ఇది వాస్తవం అని తేలింది. ఇలా విదేశీ కరెన్సీ ని యదేచ్చగా అందరి కళ్ళు కప్పి దొంగతనం చేస్తూ రవికుమార్ దాదాపు 150 కోట్లకు పైగా విలువచేసే ఆస్తులు అపార్ట్మెంట్లు, ప్లాట్లు, స్థలాలు, ఆభరణాలు, తదితర ఆస్తులు, కూడబెట్టుకున్నట్లు విచారణలో వెల్లడైంది. జూలై 2022లో బయటపడిన ఈ అక్రమ వ్యవహారం గుట్టుచప్పుడు కాకుండా నొక్కి పెట్టేందుకు అప్పటి ఈవో, ఎస్పీ, తిరుమలలో పనిచేసే ఒక సీఐ రంగంలోకి దిగారు. వ్యవహారం బయటకు పడకుండా కొంతకాలం నొక్కి పెట్టారు. శ్రీవారి సొమ్మును నొక్కేసిన నిందితుడు రవికుమార్ వద్దనుండి ఆస్తులను జప్తు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకొని అతనికి శిక్షపడేలా చేసి దేవుడికి జరిగిన నష్టాన్ని భర్తీ చేయాల్సిన అధికారులు టీటీడీ సంస్థ పరువు బజారున పడుతుందని చిన్న సాకు చూపించి తెర వెనుక భారీ ఎత్తున అక్రమాలకు తెగబడ్డారు. అతని ఆస్తులు అన్ని లెక్క కట్టారు. వాటిలో కొన్ని తిరుమల తిరుపతి దేవస్థానానికి స్వయంగా నిందితుడు రవికుమార్ విరాళంగా ఇస్తున్నట్లుగా సృష్టించి కొన్ని ఆస్తులను టిటిడి సంస్థ పేరిట రాయించారు. నిందితుడు రవికుమార్ పేరిట ఉన్న మరికొన్ని ఆస్తులను పోలీస్ అధికారులు తమ బంధువుల పేరిట రాయించుకున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఇదే విషయాన్ని అప్పట్లో నిందితుడు రవికుమార్ కూడా పోలీసులు తమను విచారణ పేరిట వేధిస్తున్నారని ఆరోపణలు చేయడం గమనార్హం. కానీ ఈ విషయాన్ని నిందితుడి ఆరోపణలుగా ఎవరు పెద్దగా పట్టించుకోలేదు. కానీ తెర వెనుక సూత్రధారులు మాత్రం నిందితుడైన రవికుమార్ ను అన్ని విధాల పీల్చి పిప్పి చేశారు. ఇంత పెద్ద సంఘటనపై మళ్లీ భవిష్యత్తులో సమాధానం చెప్పుకోవాల్సి వస్తుందనే దూర ఆలోచనతో రవి కుమార్ పై తేలికపాటి చిన్న పెట్టీ కేసు పెట్టారు. ఆ కేసును కూడా లోక్ అదాలత్ ద్వారా రాజీమార్గంలో పరిష్కరించేశారు. రవికుమార్ కు చెందిన ఆస్తులను టిటిడి పేరిట రాయించుకున్న సందర్భంలో మాత్రం ఆయన ఆస్తులు టీటీడీకి విరాళం ఇస్తున్నట్లుగా పాలకమండలిలో ఒక తీర్మానం కూడా ఆమోదించారు. అయితే ఈ తీర్మానాన్ని మీడియాకు వెల్లడించకుండా రహస్యంగా అలాగే ఉంచేశారు. దొంగతనం చేసిన దొంగను కాపాడేందుకు తాము దొంగలుగా మారి దొంగకు చెందిన ఆస్తులు పంచుకుని తప్పుల మీద తప్పులు చేసిన అధికారులు రెడ్ హ్యాండెడ్ గా సాక్షాధారాలతో సహా ప్రభుత్వానికి అడ్డంగా దొరికిపోయారని వాక్యానించారు. ఎస్సీ వర్గీకరణ పై అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని తెలిపారు. బిజెపి వర్గీకరణ కోసం బిజెపి చాలా సంవత్సరాలుగా పోరాడుతున్న విషయం వివరించారు.

## వినాయక ఉత్సవాలు నిర్వహించేందుకు ఎమ్మెల్యే, డి.ఎస్.పి మద్దతు






**పత్తికొండ సూర్య వాస్తవం:** పత్తికొండ పట్టణంలో నిర్వహించే వినాయక ఉత్సవాలను ఐదు రోజులు నిర్వహించేలా చూడాలని విశ్వహిందూ పరిషత్ మరియు స్థానిక పత్తికొండ పట్టణ వివిధ వినాయక ఉత్సవ నిర్వహణ యూత్ వారందరూ కలిసి స్థానిక ఎమ్మెల్యే కేఈ శాంబాబు ని మరియు డిఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిసి కోరారు . అందుకు ఎమ్మెల్యే కె ఈ శ్యాంబాబు స్పందిస్తూ తమకు ఎలాంటి అభ్యంతరము లేదని ఈ విషయంని మిగతా అధికారులు దృష్టికి తీసుకెళ్ళమని అలాగే జిల్లా మంత్రి టీజీ భరత్ దృష్టికి తీసుకెళ్ళమని తెలిపారు.మీకు నా మద్దతు తప్పకుండా ఉంటుందని అన్నారు. డిఎస్పి మాట్లాడుతూ పై అధికారులతో చర్చించి పదవ తేది విషయం తెలియపరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వినాయక ఉత్సవ కమిటీ అధ్యక్షులు వీర రాజు , సలహాదారులు సుధా కృష్ణ ,గౌరవ అధ్యక్షులు బియ్యం రామలింగయ్య, కమిటీ మెంబర్స్ బి టి పవన్ ,ఉపేంద్ర నాయుడు ,ఆచారి ,మధు బాల పాల్గొన్నారు.

## చిన్నారులపై ఆగని అఘాయిత్యాలు

**- అనంతపురం లిటిల్ ఫ్లవర్ స్కూల్లో దారుణం**

**- మైనర్ బాలికపై కరస్పాండెంట్ ఆంజనేయులు గౌడ్ అత్యాచారయత్నం**


**-హాస్టల్ లో ఉండి చదువుతున్న విద్యార్థిని**

**-విద్యార్థిపై పలుమార్లు అత్యాచారయత్నానికి ప్రయత్నించిన కరస్పాండెంట్ ఆంజనేయులు గౌడ్**

**- పోలీసులకు ఫిర్యాదు చేసిన బాలిక పిన్ని**

**- ఆంజనేయులు గౌడ్ ను అదుపులోకి తీసుకున్న టూ టౌన్ పోలీసులు**



**అనంతపురం (సూర్య వాస్తవం):** చిన్నారుల పై అత్యాచారాలు రోజురోజుకు ఎక్కువవుతున్నాయి. చిన్నాపెద్దా తేడా లేకుండా కొందరు మృగాళ్లలా ప్రవర్తిస్తున్నారు. అభం శుభం తెలియని చిన్నారు లపై అత్యాచారాలకు తెగబడు తున్నారు. ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు చేసి కఠిన శిక్షలు విధించినా కీచకుల ఆగడాలకు అడ్డుకట్టపడటం లేదు. అనంతపురం నగరంలో ఇలాంటి అమానవీయ ఘటనే వెలుగులోకి వచ్చింది. వివరా ల్లోకి వెళితే నగరంలోని ఆదిమూర్తినగర్‌లో ఉన్న లిటిల్ ఫ్లవర్ పాఠశాల ప్రిన్సిపల్ ఆంజనేయులు గౌడ్ చిన్నారిపై అఘాయిత్యానికి పాల్పడ్డాడని వారి కుటుంబ సభ్యులు విద్యార్థి సంఘాల నాయకుడు శుక్రవారం ఉదయం పాఠశాల వద్దకు చేరుకొని పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. చిన్నారిని లోబరుచుకుని చిన్నారిపై ఇష్టాను సారంగా వ్యవహరించాడని తీవ్రస్థాయిలో ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో అతనిని చితకబాధారు. రెండవ పట్టణ పోలీసులు జోక్యంచేసుకొని పాఠశాల ప్రిన్సిపల్ ఆంజనేయులు గౌడ్ ను అదుపులోకితీసుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.



# ఉన్నత విద్యకు ప్రభుత్వాలు తోడ్పాటు అందించాలి

**-విట్ స్నాతకోత్సవంలో ఫౌండర్ జి.విశ్వనాథన్**

**తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి:** దేశంలో గొప్ప మానవ వనరులు ఉన్నాయని, ఉన్నత విద్యతో మానవ వనరులు అభివృద్ధి చెందితే దేశం ప్రపంచంలో మంచి స్థానాన్ని సంపాదించడానికి వీలు కలుగుతుందని వేలూరు ఇన్స్ టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (విట్) వ్యవస్థాపక ఛాన్సలర్ డాక్టర్ జి. విశ్వనాథన్ పేర్కొన్నారు. శుక్రవారం విట్ క్రీడా ప్రాంగణంలో 39వ స్నాతకోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ 2047కి భారత్ అడ్వాన్సుడ్ కంట్రీగా ప్రపంచంలో గుర్తింపు సాధిస్తుందన్నారని, దేశంలో ఉన్న విశ్వవిద్యాలయాల్లో ఉన్నత విద్యను అభ్యసించే వారికి తగిన సహకారం అందివ్వకుండా ఎలా అడ్వాన్సుడ్ కంట్రీగా మారుతుందన్నారు. 40 ఏళ్ల విట్ ప్రస్థానంలో వేలాదిమంది విద్యార్థులు ఉన్నత విద్యను చదివి ప్రపంచ దేశాల్లో రాణిస్తున్నారన్నారు. ఈ 39వ స్నాతకోత్సవం ద్వారా డిగ్రీలు పొందినవారు ఉద్యోగాలను సంపాదించి దేశం గర్వించదగ్గస్థాయికి వెళ్లడానికి తగిన ప్రక్షాళనలు చెయ్యాలని సూచించారు. దేశ జిడిపిలో ఉన్నత విద్య కోసం కేంద్ర ప్రభుత్వం తగినంత స్కాలర్షిప్ శాతాన్ని పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విట్ లో ప్రపంచంలోనే 71 దేశాలకు చెందినవారు, మనదేశంలోని 34 రాష్ట్రాలకు చెందిన 45వేల మంది విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారన్నారు. వీరందరికీ ప్రపంచ స్థాయి ప్రమాణాలతో విద్యాబోధన జరుగుతోందని, వారి వ్యక్తిగత లక్ష్యానికి తగిన సహకారం విట్ అందిస్తోందన్నారు. స్నాతకోత్సవానికి విశిష్ట అతిథిగా హాజరైన అసోచామ్ కర్ణాటక స్టేట్ డెవలప్మెంట్ కౌన్సిల్ చైర్మన్, టొయోటా ఇండస్ట్రీస్ ఇంజిన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ అడ్వైజర్ టి.ఆర్. పరశురామన్ మాట్లాడుతూ ప్రస్తుతం అభివృద్ధిలో ఉన్న 15 టెక్నాలజీలను విద్యార్థులు క్రమశిక్షణతో అందిపుచ్చుకుంటే బావి భారత ఎదుగుదలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. భారతదేశంలో మానవ వనరులు అధికంగా ఉన్నా స్కిల్ డెవలప్మెంట్ కొరత ఉందన్నారు. రాబోయే దశాబ్ద కాలంలో భారతదేశం మ్యానుఫ్యాక్చరింగ్ రంగంలో తప్పకుండా రానిస్తుందన్నారు. టీం వర్క్ ద్వారా విద్యార్థులు ఎంచుకున్న లక్ష్యాలను తప్పక చేరుకుంటారన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన నేషనల్ ఎడ్యుకేషనల్ టెక్నాలజీ ఫోరం చైర్మన్ ప్రొఫెసర్ అనిల్ డి. సహస్రబుదే భారత దేశ పూర్వీకులు అందించిన విధానాలను నేడు అభివృద్ధి చెందిన దేశాలు అవలంబిస్తున్నాయన్నారు. ఉన్నత విద్యకు తగిన ప్రాధాన్యత లభించినప్పుడు దేశం పురోగాభివృద్ధి సాధిస్తుందన్నారు. 39వ స్నాతకోత్సవంలో విట్ లో బ్యాచలర్ డిగ్రీలు, మాస్టర్ డిగ్రీలు, పీజీ, రీసెర్చ్ స్కాలర్స్ కు అతిధుల చేత డాక్టరేట్ పట్టాలను అందించారు. ఈ స్నాతకోత్సవంలో విట్ ఉపాధ్యక్షులు శంకర్ విశ్వనాథన్, డాక్టర్ శేఖర్ విశ్వనాథన్, డాక్టర్ జి.వి. సెల్వం, వైస్ ఛాన్సలర్ డాక్టర్ వి.ఎస్. కంచన భాస్కరన్, ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ పార్థసారథి మాలిక్, విట్ ప్రొఫెసర్లు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీలపై దాడులకు పాల్పడితే

# కఠిన చర్యలు



- -జిల్లాల్లో దళితులకు ఎక్కడా అన్యాయం జరగరాదు
- -అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు పాటించాలి
- - మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి
- -ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను సత్వరమే పరిష్కరించాలి
- -జిల్లా కలెక్టర్ శ్రీధర్ ఛామకూరి

**అన్నమయ్య జిల్లా సూర్య వాస్తవం:** జిల్లాలో ఎస్సీ ఎస్టీలపై అన్యాయంగా దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అధికారులకు సూచించారు.శుక్రవారం రాయచోటి కలెక్టరేట్లో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా నిఘా మరియు పర్యవేక్షణ కమిటి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ...ఎస్సీ ఎస్టీలపై జరుగుతున్న దాడులు, అఘాయిత్యాల సమాచారాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే అణగారిన వర్గాలలో జరుగుతున్న అన్యాయాలపై రాజ్యాంగ విలువలు, హక్కులను కాపాడేందుకు కమిటీ సభ్యులు కృషి చేయాలని కోరారు. సమాజంలో ఏమి జరుగుతోంది ఎటువంటి అంశాలపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలి అనే కేసుల పరిస్థితి తదితరాలపై కూడా కమిటీ సభ్యులు గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. జిల్లాలోని నియోజకవర్గాల వారీగా ఎస్సీ ఎస్టీ ల గ్రామాల వివరాలు సేకరించి అక్కడ జరుగుతున్న అన్యాయాలపై ప్రత్యేక చర్యలు తీసుకునే విధంగా సంబంధిత అధికారులు కృషి చేయాలన్నారు.అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు పాటించి దళితులకు ఎక్కడా అన్యాయం చోటు చేసుకోకుండా చూడాలన్నారు. జిల్లాలో సామాజిక రుగ్మతలను సమూలంగా తొలగించడమే లక్ష్యంగా అధికారులు పారదర్శకంగా, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీకి సంబందించిన కేసులలో బాధితులకు న్యాయంతో పాటు త్వరితగతిన పరిహారం అందించేందుకు చర్యలు తీసు కుంటామని మంత్రివర్యులు తెలిపారు. వారికి సంబంధించిన భూ సమస్యలు ఏమైనా ఉంటే వాటిపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పరిస్కరించాలని కమిటీ సభ్యులను ఆదేశించారు. దళితుల అభ్యున్నతికి ప్రభుత్వం అన్ని రకాల అవకాశాలను కల్పిస్తోందని ఎక్కడ వారు అన్యాయానికి గురి కాకుండా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలన్నారు.జిల్లాలోని అన్ని సాంఘిక సంక్షేమ హాస్టళ్లపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలని పోక్సో చట్టం, బాల్య వివాహాలు నిరోధక చట్టం పైన ప్రజల్లో అవగాహన సదస్సులు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని పోలీసు, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు బాల్య వివాహాలను అరికట్టే చర్యల్లో విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రెవెన్యూ డివిజన్ల వారీగా ఆర్డిఒలు, డిఎస్పిలు మండల స్థాయి అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజల్లో విస్తృతంగా అవగాహన పెంచాలన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ పోలీస్ రెవెన్యూ, ప్రాసిక్యూషన్ విభాగాలు సమన్వయంతో పనిచేసి ఎస్సీ, ఎస్టీ వర్గాలపై నమోదు అయిన కేసుల్లో జాప్యాన్ని నివారించి సత్వర న్యాయం అందించాలన్నారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారంలో భాగంగా ఎటువంటి సంఘటనలు జరిగిన వెంటనే పోలీసులు కేసు పెట్టి ఎఫ్ఐఆర్ నమోదు చేయాలన్నారు.ఎఫ్ఐఆర్ కాగానే బాధితులకు పరిహారం అందజేస్తున్నట్లు చూడాలన్నారు. జిల్లాలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులను సత్వరం పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు సత్వరం న్యాయం జరిగేలా పోలీసులతోపాటు సంబంధిత శాఖల అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. కేసులలో ఎప్పటి కప్పుడు ఛార్జిషీట్ దాఖలు చేయడంతో పాటు నిర్ణీత సమయంలోగా కేసులను పూర్తిచేయాలన్నారు. బాధితులకు ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం సకాలంలో అందేలా చూడాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ బాలికల ఆశలలో వేడి నీరు సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, మదనపల్లి, రాజంపేట సబ్ కలెక్టర్ లు మేఘ స్వరూప్, నదియా, డిఆర్ఓ సత్యనారాయణ, రాయచోటి ఆర్డీఓ రంగస్వామి, డిఎస్పీలు, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రామసుబ్బయ్య, జిల్లా ఎస్టీ సంక్షేమ అధికారులు, జిల్లా నిఘా కమిటీ సభ్యులు తదితరులు హాజరయ్యారు.




# వలెంటీర్లు లేకున్నా చిత్తశుద్ధితో వందశాతం పింఛన్లు పంపిణీ



**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** టిడిపి పాలనలో వలెంటీర్లు లేకున్నా చిత్తశుద్ధితో వందశాతం పింఛన్లు పంపిణీ చేశామని తెలుగుదేశంపార్టీ బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి సుంకర వేణుగోపాల్ అన్నారు. శుక్రవారం ఆయన ఈ విషయమై మాట్లాడుతూ గత నాలుగు నెలల కిందట 3000 పింఛను ఇవ్వడానికి వలెంటీర్లు లేరంటూ కుట్రపూరితంగా వృద్ధులను మండుటెండల్లో సచివాలయాలకు, బ్యాంకులకు తిప్పి వారు వడదెబ్బకు గరయ్యేలా చేసి, అకాల మృత్యుబారిన పడిన వారి మృతదేహాలతో శవరాజకీయం చేసిన వైఎస్.జగన్మోహనరెడ్డికి చెంప పెట్టులా తాను ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన వెంటనే పెంచిన పింఛన్లను 64.82 లక్షలమంది లబ్దిదారులైన వృద్ధులు, వితంతు, వికలాంగుల సంక్షేమంకోసం వారికి బాసటగా నిలిచి, ఒక ముఖ్యమంత్రి స్వయంగా లబ్దిదారుల ఇంటివద్దకే వెళ్ళి ?2737 కోట్ల రూపాయిలు పింఛన్లు ఇవ్వడం ద్వారా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేస్తున్న ఈ కృషి భారతదేశానికే ఆదర్శమని వివరించారు. వలెంటీర్ వ్యవస్థ లేకుంటే ఈ కార్యక్రమం జరగదన్న వైసిపి వారి నోళ్ళు మూయించేలా ముఖ్యమంత్రితో సహా తెలుగుదేశంపార్టీ శాసనసభ్యులు, మంత్రులు, నాయకులు, కార్యకర్తలు మరియు అధికారులు ఉరకలు వేసిన ఉత్సాహంతో ఉదయాన్నే ప్రతి గడప తొక్కి లబ్దిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు నేరుగా అందజేసి పేదల కళ్ళల్లో సంతోషం నింపుతూ అలాగే మన ప్రొద్దుటూరు నియోజకవర్గంలో శాసనసభ్యులు నంద్యాల వరదరాజులరెడ్డి కూడా తనదైన శైలిలో పింఛన్లు పంచుతూ అవ్వతాతలను ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగి వందశాతం పంపిణీ పూర్తిచేయడంలో పాల్గొన్న ప్రతి ఒక్కరి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కడప పార్లమెంటరీ తెలుగు వాణిజ్య విభాగం ఉపాధ్యక్షుడు గోమేధికమ్ సుదర్శన్, కడప పార్లమెంటరీ తెలుగుదేశంపార్టీ బిసి సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి పి.ఎస్.ఎస్.సుబ్బరాజు, తెలుగుయువత నాయకులు సిజె.సమర, ఆర్.మహేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# గృహ నిర్మాణశాఖ లక్ష్యాలు పురోగతి సాధించాలి

**- జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్**

**తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం పేదవారికి ఇళ్లు కల్పించే సమున్నత సంకల్పంతో ఉన్నదని, ఆ దిశగా గృహ నిర్మాణ శాఖ 100 రోజుల లక్ష్యాల నిర్దేశించుకుని ప్రణాళికా బద్ధంగా రోజువారీ స్టేజి కన్వర్షన్ పురోగతిపై సమీక్షించుకుని సకాలంలో లక్ష్యాలను సాధించాలని, అలసత్వం



ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు గృహ నిర్మాణ శాఖపై జిల్లా కలెక్టర్, జెసి శుభం బన్సల్ తో కలిసి సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గృహ నిర్మాణ శాఖ వంద రోజులకు లక్ష్యాలు నిర్దేశించుకున్న మేరకు రోజువారీగా 36618 స్టేజి కన్వర్షన్ల పురోగతి సాధించేలా పనితీరు ఉండాలని సూచించారు. ఇక నుండి ప్రతి వారం జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షిస్తానని సూచించారు. ప్రారంభం కానివి, పునాది నుండి గోడల స్థాయికి, గోడల స్థాయికి వచ్చిన వాటిని పై కప్పు స్థాయికి ఇలా 28931 ఇల్లు, పూర్తి స్థాయి రూఫ్ క్యాస్ట్ స్థాయికి 7687 స్టేజి కన్వర్షన్ పురోగతి ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పునాది స్థాయి నుండి గోడల స్థాయి ఆ పైన రోజు వారీగా ఏఈ ల వారీగా పురోగతి ఉండేలా చూడాలని సూచించారు. వచ్చే శుక్రవారం నాటికి పురోగతి వైపు చర్యలు ఉండాలని తెలిపారు. ఈఈ లు, డిఈ, ఎఈ, వర్క్ ఇన్స్పెక్టర్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ లు క్షేత్ర స్థాయిలో పర్యటించి వారికి నిర్దేశించిన లక్ష్యాలను సాధించడానికి సమన్వయంతో పని చేయాలని సూచించారు. లక్ష్యాల సాధనలో గృహ నిర్మాణ శాఖ అధికారులు పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు. రానున్న నెలల్లో మరింత వర్షాలు ఉండే అవకాశమున్న నేపథ్యంలో ఇప్పటి నుండే అధికారులు స్టేజి కన్వర్షన్ పై దృష్టి పెట్టి పురోగతి చూపాలని, అలసత్వం ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదన్నారు. ఈ సమీక్ష సమావేశంలో గృహ నిర్మాణ శాఖ పథక సంచాలకులు వెంకటేశ్వర్ రావు, ఈఈ లు మోహన్ రావు, శేషగిరి, డిఈ లు శ్రీనివాస రావు, జహీర్, దాశయ్య, సత్యనారాయణ, షబ్బీర్, ఎఈ లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అన్నమయ్య జిల్లా ఎస్పీని కలసిన ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు

**రాయచోటి సూర్య వాస్తవం :** అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటిలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం నాడు అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ను నూతనంగా ఎన్నికైన అన్నమయ్య జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చెన్నూరి శ్రీనివాసులు, కొండూరు రవిప్రకాష్ రాజు, కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి, కార్యవర్గ సభ్యులను జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్పీని కలిసిన వారిలో అన్నమయ్య జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ గౌరవ సలహాదారులు రెడ్డెయ్య యాదవ్, గౌరవాధ్యక్షుడు రమేష్ బాబు, ఉపాధ్యక్షులు శ్రీను, అహ్మద్ భాష, అస్లాం, సునీల్ కుమార్, బ్రహ్మానంద రెడ్డి, సంయుక్త కార్యదర్శులు ఆదినారాయణ, మణికంఠ, ఆర్గనైజింగ్ సెక్రటరీ బీటెక్ శివ, కోశాధికారి రెడ్డిప్రసాద్, కార్యనిర్వాహక సభ్యులు సర్ఫరాజ్ లు ఉన్నారు.



# మస్తానయ్య దర్గాను దర్శించుకున్న ఎమ్మెల్యే గుమ్మనూరు



**గుంతకల్లు (సూర్య వాస్తవం):** గుంతకల్లు నియోజకవర్గంలో కులమతాలకు అతీతంగా గుంతకల్లు లో కొలువైన మస్తానయ్య ఉరుసు సందర్భంగా శుక్రవారం నాడు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం స్వామివారిని దర్శించుకున్నారు. ఎమ్మెల్యేకు కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యేగా స్వామివారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గుమ్మనురు శ్రీనివాసులు ,నారాయణస్వామి, ఈశ్వర్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# పాఠశాలకు రూ.1,20,000 విరాళం



**గోరంట్ల, సూర్య వాస్తవం:** శ్రీ సత్య సాయి జిల్లా పెనుగొండ నియోజకవర్గం గోరంట్ల మండలం మల్లాపల్లి గ్రామపంచాయతీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రవేశద్వారం గేటు ఒక లక్ష 20000 రూపాయలతో తయారు చేయించి పాఠశాలకు అందజేసిన గోరంట్ల మండలం గారి పల్లికి చెందిన సమాజ సేవకుడు, మాజీ అగ్రి అడ్వైజరీ కమిటీ చైర్మన్ పోతుల రామకృష్ణారెడ్డి అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు అధ్యాపక బృందం మాజీ అగ్రి అడ్వైజర్ కమిటీ చైర్మన్ పోతుల రామకృష్ణారెడ్డికి శాలువా పూలమాలతో సత్కరించారు అనంతరం అధ్యాపక బృందం మాట్లాడుతూ సమాజ సేవకుడు పోతుల రామకృష్ణారెడ్డి గతంలో కూడా మా పాఠశాలకు తన వంతుగా ఎన్నో సహాయ సహకారాలు అందించాలని దానగుణంలో గోరంట్ల మండలం కర్ణుడు అని అభివర్ణించారు మా పాఠశాల ప్రవేశద్వారం గేటుకు నిధులు మంజూరు చేసి గేటు ఏర్పాటు చేసినందుకు పాఠశాల తరఫున ప్రధానోపాధ్యాయులు అధ్యాపక బృందం తరపున ధన్యవాదాలు తెలుపుతున్నామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు

# రాయలసీమకు వన్నెతెచ్చిన బళ్లారి రాఘవ

**- ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి**



**మైదుకూరు సూర్య వాస్తవం:** తెలుగు నాటకాన్ని మహోన్నత శిఖరాలకు తీసుకెళ్లిన మహా నటుడు , దేశ విదేశాల్లో తన నటనా వైభవాన్ని చాటి చెప్పి రాయల సీమకు వన్నెతెచ్చిన నటనా చక్రవర్తి బళ్ళారి రాఘవని వైయస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి తెలియజేశారు. కడప రాజీవ్ కల్చరల్ క్లబ్బులో శుక్రవారం ఉదయం వైయస్సార్ జిల్లా రచయితల సంఘం వారు బళ్లారి రాఘవ 145 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. రాఘవ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులుఅర్పించారు.మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ నాటక రంగ చరిత్రలో 20వ శతాబ్దం పూర్వార్ధం రాఘవ యుగంగా చెప్పవచ్చునని, ఆయన యూరప్ దేశమంతటా పర్యటించి నాటకరంగ మెలకువలు తెలుసుకొని తెలుగు నాటక రంగానికి నూతన సొబగులు చేకూర్చారని అన్నారు. డాక్టర్ పాలెం వేణుగోపాల్ మాట్లాడుతూ రాఘవకు పఠాన్ రుస్తుం, హిరణ్యకశిపుడు, చాణిక్యుడు,దుర్యోధనుడు, కీచకుడు, హరిశ్చంద్రుడు, దశరథుడు, రావణుడు, ప్రతాపరుద్రుడు, రామదాసు మొదలైన పాత్రలు గొప్ప కీర్తి తెచ్చాయని అన్నారు.జీవకళ సత్యనారాయణ మాట్లాడుతూ రాఘవ నటులుగా ఎంత గొప్పవారో దర్శకునిగా, నాటక రచయితగా అంత ప్రతిభావంతుడని అన్నారు. దేవరశెట్టి గంగయ్య మాట్లాడుతూ ఆయన విదేశీ పర్యటన ముగించుకుని భారతదేశం వచ్చి నాటకాల్లో స్త్రీ పాత్రలు స్త్రీలే ధరించాలనే విప్లవాత్మకమైన మార్పు తెచ్చారన్నారు.ఈ సందర్భంగా రచయితల సంఘం వారు నటులుగా గొప్ప పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్న గువ్వల సుబ్బరాయుడు, ఎర్ర మాసుపల్లె నాదెండ్ల చిన్న సుబ్బరాయుడు, తుడుముల దిన్నె ఎర్రమల్లు రామయ్య,ప్రొద్దుటూరు నాగరాజు లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమములో పట్నం సుబ్బరాయుడు రామసుబ్బయ్య, తిప్పలూరు ఓబులేసు,బాల ఓబయ్య,రామ ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రసన్న బాధ్యత నాదే

**-నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**



**నంద్యాల సూర్య వాస్తవం** :నంద్యాల జిల్లా చాగల్లమర్రి మండలం చినవంగలిలో తీవ్ర విషాదం చోటు చేసుకుందని ఈ విషాద సంఘటన అందరిని కలిచివేస్తోందని, ప్రసన్న చదువు బాధ్యత పూర్తిగా తాను తీసుకొని ఆ బాధిత కుటుంబానికి అండగా ఉంటానని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు.శుక్రవారం నంద్యాల ఎంపీ శబరి మాట్లాడుతూ చాగలమర్రి మండలం చినవంగలి గ్రామంలో మట్టిమిద్దె కూలి ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృత్యువాత పడడం చాలా బాధేస్తోందని అన్నారు.చినవంగలి గ్రామానికి చెందిన గురుశేఖర్‌రెడ్డి (45), దస్తగిరమ్మ (38) దంపతులు ఉండగా, వారి ఇద్దరు కుమార్తెలైన పవిత్ర (16), గురులక్ష్మి(10)లు ఉన్నట్లు సమాచారం అందిందన్నారు. కుటుంబంలో మొత్తం ఐదుగురు సభ్యులు ఉండగా, రెండో కుమార్తె ప్రసన్న కడప జిల్లా ప్రొద్దుటూరు ఉషోదయ పాఠశాలలో చదువుతున్నట్లు సమాచారం ఉందని ఈ తీవ్ర విషాద ఘటన నిన్న (గురువారం) అర్ధరాత్రి సమయంలో జరిగినట్లు తెలుస్తోందని, శుక్రవారం తెల్లవారుజామున ఈ విషయాన్ని గమనించిన స్థానికులు శిథిలాలను తొలగించి చూడగా అప్పటికే నలుగురు మృతిచెందడం, ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి చెందడం కలిచివేస్తోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం నుంచి రావాల్సిన పరిహారం అందించేందుకు కృషి చేస్తూ 10వ తరగతి చదువుతున్న ప్రసన్న ఉన్నత చదువుల పూర్తి బాధ్యత తాను తీసుకుంటానని ఎంపీ శబరి తెలిపారు.

